



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



భోగాపురానికి
## తొలి విమానం
కొత్త అధ్యాయానికి శ్రీకారం
ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్ట్

- వివరాలు 2 లో..

# ధైర్యముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

మెగా డీఎస్సీపై గొడ్డలిపార్టీకి
అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు సవాల్



- వైసీపీ ఒక హిట్ అండ్ రన్ పార్టీ
- ఇక్కడకు వస్తే అడ్డంగా దొరికిపోతారని భయం
- అభ్యర్థుల ప్రతిభతోనే డీఎస్సీలో ఉద్యోగాలు
- విశ్వసనీయతను దెబ్బతీయడం మీ తరం కాదు
- 148 రోజుల్లోనే పారదర్శకంగా నియామకాలు
- తుది ప్రక్రియ వరకు ఆన్‌లైన్‌లోనే వివరాలు
- ఒడిశా కూలీలు, 90 ఏళ్ల జెన్జీలతో జగన్‌రెడ్డి ఫేక్ ప్రదర్శనలు, కుట్రలు
- వారి ఆరోపణలు సహించలేకే టీచర్లే రోడ్డెక్కారు
- మా ప్రభుత్వం ప్రజలకే జవాబుదారీ.. కుట్రలు చేసే పార్టీలకు, వ్యక్తులకు కాదు

- వివరాలు 2 లో..

*మెగా డీఎస్సీ నియామకాల్లో ఎక్కడా ఎటువంటి తప్పులు దొర్లలేదు.. అత్యంత పారదర్శకంగా నియామక ప్రక్రియ జరిగిం దని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైసీపీ నేతలు హిట్ అండ్ రన్ చర్యలతో దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. మెగా డీఎస్సీ నియామకాల అంశంపై సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఇప్పటివరకూ 14 డీఎస్సీలు జరిగితే..టీడీపీ-ఎన్డీయే హయాంలో 11 డీఎస్సీల ద్వారా నియామకాలు చేపట్టాం. ఇంతవరకూ అవినీ తి జరిగిందని ఒక్కరు కూడా ఫిర్యాదు రాలేదని తెలిపారు. మెగా డీఎస్సీ నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే ఉంచామని వివరించారు. ఉద్యోగాలు వచ్చిన వారంతా ప్రతిభ కలిగిన వ్యక్తులు. గొడ్డలిపార్టీ ఆరోపణలు ఇక సహించలేక ఇప్పుడు వారు రోడ్డుపైకి వచ్చారు. డీఎస్సీపై గొడ్డలి పార్టీ ఒడిశా కూలీలతో, 90 ఏళ్ల జగన్ జెన్‌జీ వ్యక్తులతో ధర్నాలు చేయిస్తోందని వ్యాఖ్యానించారు. మా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ..కుట్రలు చేసే పార్టీలకు, వ్యక్తులకు కాదు. ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ విసిరారు. రెండున్నర ఏళ్ల నుంచి అసెంబ్లీకి రాని పార్టీని చూడటం నా జీవితంలో ఇదే తొలిసారి. అనే నేనుగా నాకు ప్రజలపై పూర్తి బాధ్యత ఉంది. వారికి ఏముందో ప్రజలే చెప్పాలని స్పష్టం చేశారు.*

## సభకు రాకుండా
# పారిపోతారెందుకు?
### డేట్, టైమ్ ఫిక్స్ చెయ్...
### ఎక్కడైనా..ఎప్పుడైనా చర్చకు సిద్ధం

- గొడ్డలి పార్టీ అధినేతకు లోకేష్ సవాల్
- డీఎస్సీ అంటే తెలియని దౌర్భాగ్య ప్రతిపక్షం
- వైసీపీ హయాంలో ఒక్క డీఎస్సీ వేయలేదు.. ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు
- 2019-24లో 12 లక్షల మంది ప్రభుత్వ విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లారు
- చంద్రబాబు మొదటి సంతకం అమలును అడ్డుకోవాలన్నదే వారి కుట్ర
- మరో మూడు డీఎస్సీలు నిర్వహిస్తాం... విద్యావ్యవస్థను బలోపేతం చేస్తాం
- ఆరోపణలపై జవాబు చెప్పడం నా బాధ్యత
- మెగా డీఎస్సీపై ఆరోపణలపై రాష్ట్ర ప్రజలకు నిజాలు చెప్పాలన్నదే నా ఉద్దేశం
- శాసనసభలో విద్యాశాఖ మంత్రి ప్రకటన

4



*అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభ మయ్యాయి. మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. టైమ్, డేట్ ఫిక్స్ చేయండి..సభ లోపలైనా బయటైనా తాను చర్చకు సిద్ధ మని సిద్ధమని సవాల్ విసిరారు. సభకు రండి చర్చిద్దాం అంటూ చాలెంజ్ విసిరారు. మెగా డీఎస్సీ 2025పై వస్తున్న ఆరోపణలకు ఆయన అసెంబ్లీలో సుదీర్ఘంగా సమాధానమిచ్చారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం పారదర్శకంగా వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేస్తున్నాం. దీనిని తప్పు అని తప్పుడు ఆరోపణలు చేస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రశ్నిస్తే ఊరుకోం.. మరో మూడు డీఎస్సీలు పారదర్శకంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారు.*

ఎల్‌నినోను ఎదుర్కొనేలా
## మూడేళ్ల కార్యాచరణ

- వర్షాభావ పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలి
- పంటల రక్షణకు బీమా నమోదు తప్పనిసరి
- నమోదులో ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలి
- పోలవరం, పట్టిసీమతో నీటి భద్రత కల్పిస్తాం
- 36 ప్రాజెక్టులకు రూ.35,555 కోట్లు కేటాయింపు
- శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎల్‌నినో ప్రభావంపై పంచ సూత్రాల ప్రకటన

3



*ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికతో పాటు నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. పంటలకు ఆర్థిక రక్షణ ఉండాలంటే బీమా నమోదు చేయిం చుకోవాలని, అన్ని పంటలకూ బీమా చేయించే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. క్షేత్రస్థాయిలో పొదుపుగా నీటిని వాడుకోకుంటే కష్టాలు వస్తాయని హెచ్చరించారు. అవసరమైతే పంటలను కాపాడేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తామని, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు మూడేళ్ల ప్రణాళిక సిద్ధం చేశామని వివరించారు.*

## నేడు సభలో బీసీ రిజర్వేషన్ నివేదిక



- బిల్లుల రూపంలో తొమ్మిది ఆర్డినెన్స్‌లు
- రేపు గ్రూప్ 1లో అక్రమాలపై చర్చ
- నాలుగురోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు
- స్పీకర్ అధ్యక్షతన బీఏసీలో నిర్ణయం

3

*నాలుగు రోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. ఇందులో భాగంగా మంగళవారం బీసీ రిజర్వేషన్ నివేదిక ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. 19వ తేదీన బుధవారం గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్ 1పై అసెంబ్లీలో చర్చ పెట్టాలని నిశ్చయించారు.*

## రూ.500 కోట్లతో ఎంజేపీలకు శాశ్వత భవనాలు

- రూ.80 కోట్లతో అసంపూర్తి ఎంజేపీల నిర్మాణం
- శిథిలమైన హాస్టళ్లను వేరే భవనాల్లో షిఫ్ట్ చేస్తున్నాం
- శాసనసభలో మంత్రి సవిత సమాధానం

8



## వైసీపీకి నైతిక హక్కు లేదు

- విద్యామంత్రిగా నిరుద్యోగులను మోసం చేసింది బొత్స కాదా?
- వైకాపా ఐదేళ్ల నిర్వాకంపై బుక్‌లెట్ పంపిస్తాం.. చదువుకుని సభకు రండి
- మెగా డిఎస్సీపై వైసీపీకి సేద్యం మంత్రి అచ్చెన్నాయుడు కౌంటర్

8



## 36 ప్రాజెక్టులతో ఇరిగేషన్ క్యాలెండర్

- రానున్న మూడేళ్లలో గోదావరి డెల్టా ఆధునీకరణ పూర్తి
- మే 2027 నాటికి శంకరగుప్తం డ్రైన్ పనులు పూర్తి
- అసెంబ్లీలో జలవనరుల మంత్రి రామానాయుడు సమాధానం


9



# ధైర్యముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

## మెగా డీఎస్సీపై గొడ్డలిపార్టీకి అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు సవాల్

- వైసీపీ ఒక హిట్ అండ్ రన్ పార్టీ
- ఇక్కడకు వస్తే అడ్డంగా దొరికిపోతారని భయం
- అభ్యర్థుల ప్రతిభతోనే డీఎస్సీలో ఉద్యోగాలు
- విశ్వసనీయతను దెబ్బతీయడం మీ తరం కాదు
- 148 రోజుల్లోనే పారదర్శకంగా నియామకాలు
- తుది ప్రక్రియ వరకు ఆన్‌లైన్‌లోనే వివరాలు
- ఒడిశా కూలీలు, 90 ఏళ్ల జెన్జీలతో జగన్‌రెడ్డి ఫేక్ ప్రదర్శనలు, కుట్రలు
- వారి ఆరోపణలు సహించలేక టీచర్లే రోడ్డెక్కారు
- మా ప్రభుత్వం ప్రజలకే జవాబుదారీ.. కుట్రలు చేసే పార్టీలకు, వ్యక్తులకు కాదు



అమరావతి(చైతన్యరథం): మెగా డీఎస్సీ నియామకాల్లో ఎక్కడా ఎటువంటి తప్పులు దొర్లలేదు..అత్యంత పారదర్శకంగా నియామక ప్రక్రియ జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే ఉంచామని వివరించారు. వైసీపీ నేతలు హిట్ అండ్ రన్ చర్యలతో దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. మెగా డీఎస్సీ నియామకాల అంశంపై సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో సీఎం ప్రసంగించారు. మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవవనరులుగా విద్యార్థులు తయారవుతారని మేం విశ్వసించాం.. దానికి అనుగు ణంగానే చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఐటీని ప్రోత్సహించ టం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవ వనరులు తయారు చేశాం. విద్యరంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించింది. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసింది మొదట ఎన్టీఆరే. నేను సీఎం అయిన తొలినాళ్లలోనే ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాల లేకపోవటంపై తక్షణ చర్యలు తీసుకున్నాం. ప్రతీ కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతీ మండలానికి ఓ జూనియర్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజీ ని ఏర్పాటు చేశాం. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని భావించి ఈ పనులు చేసినట్లు చెప్పారు.

### 11 డీఎస్సీలు నిర్వహిస్తే ఒక్క ఫిర్యాదు లేదు

ఉపాధ్యాయుల నియామకాలు చేయని 2019-24 మధ్య ఉన్న పాలకులు విద్యారంగంపై డబ్బాలు కొట్టుకున్నారు. ఇప్పటివరకూ 14 డీఎస్సీలు జరిగితే..టీడీపీ, ఎన్డీయే హయాంలో 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. ఇంతవరకూ అవినీతి జరిగిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదు. పాఠశాల లకు విద్యార్థుల హాజరు పెంచాలనే లక్ష్యంతో గతంలో డ్రై రేషన్ కూడా అందించాం. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా రాష్ట్రంలో నాడు టీడీపీనే ప్రవేశపెట్టింది. ఇంటర్ విద్య వరకూ ఈ పథకాన్ని విస్తరించాం. మహిళలకు విద్యలో కూడా రిజర్వేషన్ కల్పించేలా నిర్ణయం తీసుకున్నాం. ఉపాధ్యాయుల బదిలీని పారదర్శకంగా చేసేందుకు ప్రత్యేకంగా ఓ చట్టమే తీసుకువచ్చాం. గడచిన 30 ఏళ్లుగా విద్యారంగంలో వినూత్న సంస్కరణల ద్వారా మార్పులు తెచ్చాం. ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఐఐటీ, ఐఐఎం లాంటి విద్యాసంస్థలు సహా పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. 2019-24 మధ్య 10-12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు రావటం మానేశారు. అందుకే తల్లికి వందనం పేరిట పిల్లలందరికీ ఆర్థికసాయం అందించేలా మేం నిర్ణయం తీసుకుని అమలు చేశాం. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచటంతో లక్ష మందికి పైగా విద్యార్థులు ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్ల కు వచ్చారని వివరించారు.

### డీఎస్సీ నియామక ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే

గత పాలకులు ఐదేళ్ల పాటు ఒక్క టీచర్ నియామకాన్ని కూడా చేపట్టలేదు. మేం అధికారంలోకి వస్తూనే తొలి సంతకం చేసి మెగా డీఎస్సీతో 15,941 ఉద్యోగాలను భర్తీ చేశాం. కేవలం 148 రోజుల్లోనే ప్రక్రియ అంతా పారదర్శకంగా పూర్తి చేసి నియా మకాలు పూర్తి చేశాం. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు సహా హారి జాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియను కట్టుదిట్టంగా చేపట్టాం. 13 సబ్జెక్టుల్లో 42 వేల ప్రశ్నలు ఎంపిక చేసి అత్యుత్తమ విధా నంలో పరీక్ష నిర్వహించాం. 154 సెంటర్లలో పరీక్షలు సీబీటీ విధానంలో చేపట్టి ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశాం. పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేసి నియామకాలు చేశాం. జోనల్, రాష్ట్రస్థాయి కమిటీతో పాటు అప్పీలేట్ అథారిటినీ కూడా పెట్టి ఫిర్యాదులను పరిష్కరించాం. స్పోర్ట్స్ కోటా కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నిబంధనల్నే అమలు చేశాం. ఉద్యోగాలు వచ్చిన వారంతా అత్యుత్తమ ప్రతిభ కలిగిన వ్యక్తులు, ఎంతో కష్టపడి ఉద్యోగం సంపాదించుకున్నారు. మెగా డీఎస్సీ ద్వారా తమ కష్టానికి ఫలితం దక్కిందని టీచర్లు చెప్పారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానంలోనే రిజల్ట్స్ ఇచ్చాం. ఎంపిక ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే ఉంది. ఇంతకంటే పారదర్శకత ఎక్కడ ఉంటుంది? ప్రభుత్వంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఓ ఐఎఎస్ అధికారి, ఓ మాజీ మంత్రి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. నోటిఫికేషన్‌లో నియామక ప్రక్రియలో ఒక్క డీవియేషన్ కూడా లేదు. లిటిగెంట్ పార్టీకి చెందిన వ్యక్తులు వందల కేసులు వేసి అడ్డంకులు సృష్టించారు. అధికారికంగా వివరణ ఇచ్చినా రోజుకో కుట్రచేస్తూనే ఉన్నారు. డీఎస్సీపై గొడ్డలి పార్టీ ఒడిశా కూలీలతో, 90ఏళ్ల జగన్ జెన్‌జీ వ్యక్తులతో ధర్నాలు చేయించింది. ఈ ఆరోపణలు ఇక సహించలేక ఇప్పుడు టీచర్లే రోడ్డుపైకి వచ్చారు. మొన్న కర్నూలులో, నిన్న విజయవాడలో పెద్ద ఎత్తున టీచర్లు ఆందోళన చేశారు. పిల్లలకు పాఠాలుచెబుతాం,ప్రతిభను కించ పరిస్తే గుణపాఠం కూడా చెబుతామని వారు నినదించారు”అని ముఖ్యమంత్రి అన్నారు.

### అసెంబ్లీకి రాకుండా పబ్జీలు

మా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ, కుట్రలు చేసే పార్టీలకు, వ్యక్తులకు కాదు. ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ విసురుతున్నాను. అసెంబ్లీకి వస్తే అడ్డంగా దొరికిపోతారనే వాళ్లు రావటం లేదు. రోడ్డుపై హిట్ అండ్ రన్ తరహాలో వ్యవహ రిస్తున్నారు. రాష్ట్రంలో ఏ కుట్రలూ పనిచేయవని డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన వారికి భరోసా ఇచ్చారు. పూర్తి పారదర్శకతతో, జవాబుదారీతనంతో నియామకాలు జరిగాయి. విద్యా విధానంలో సంస్కరణలతో పాటు పరీక్షల్లోనూ మరింత పారదర్శ కత తీసుకువస్తాం. సిగ్గులేని ఆ పార్టీ అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారు. బాధ్యత కలిగిన వ్యక్తులు శాసనసభకు వచ్చి డిమాండ్ చేయాలి. రెండున్నర ఏళ్ల నుంచి అసెంబ్లీకి రాని పార్టీని చూడటం నా జీవితంలో ఇదే తొలిసారి. అసెంబ్లీకి రాకుం డానే జీతాలు, ప్రివిలేజెస్ తీసుకుంటున్నారు. అనే నేనుగా నాకు ప్రజలపై పూర్తి బాధ్యత ఉంది. వారికి ఏముందో ప్రజలే చెప్పాలని స్పష్టం చేశారు.

---

### భోగాపురానికి తొలి విమానం

## కొత్త అధ్యాయానికి శ్రీకారం

#### ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్ట్

అమరావతి(చైతన్యరథం): భోగాపురం ఎయిర్‌పోర్టులో విమానసర్వీసులు ప్రారంభంకావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ‘ఎక్స్’వేదికగా స్పందించారు. చరిత్రాత్మక ఘట్టానికి భోగాపురం వేదికైంది.. అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి తొలి ఇండిగో విమానం భోగాపురం విమానాశ్రయానికి చేరుకుందన్నారు. తొలి విమానం రాకతో ఏపీ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఉత్తరాంధ్రకు మెరుగైన విమాన కనెక్టివిటీ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం.. రాష్ట్రంలో కొత్త అవకా శాలకు బాటలు వేస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. యువత ఆశలు, ఆకాంక్షలకు ఈ విమానాశ్రయం రెక్కలు తొడుగుతుందని.. విద్య, ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలకు మరింత ఊతమిస్తుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్టు కీలకంగా మారనుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చరిత్రాత్మక కొత్త ఆరంభమని.. ఉత్తరాంధ్రకు కొత్త గేట్‌వేగా అవత రించనుందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఏపీ కొత్త శకానికి నాంది పలికిందని వెల్లడించారు.

---

## సీఎం చంద్రబాబును కలిసిన క్వాంటం కంప్యూటింగ్ విద్యార్థులు

అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును క్వాంటం కంప్యూటింగ్ కోర్సులో ప్రతిభ కనబరిచిన 18 మంది విద్యార్థులు కలిశారు. ఎన్‌పీటీఈఎల్ ద్వారా అందించే @iitmadras, @IBMResearch ద్వారా అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సులో 4 బంగారు, 14 రజత పతకాలను వారు సాధించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వారిని అభినందిస్తూ 18 మంది యువ సాధకులు మన రాష్ట్రానికి చెందిన వారేనని తెలిసి గర్వపడుతున్నాను. ఆంధ్రప్రదేశ్ నుంచి లక్ష మందికి పైగా అభ్యాసకులు ఇప్పటికే ఎన్‌పీటీఈఎల్‌లో నమోదు చేసుకున్నారు, మేము ప్రపంచవ్యాప్తంగా 40 లక్షల మంది నైపుణ్యం కలిగిన క్వాంటం నిపుణులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉన్నాం. ఏఐ, క్వాంటమ్ స్కిల్లింగ్ కోసం అమరావతిని ప్రధాన కేంద్రంగా, గ్లోబల్ టెక్ హబ్‌గా ఉంచడం లక్ష్యంగా పెట్టుకుందని ఎక్స్ వేదికగా వివరించారు.







# నాలుగురోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

- స్పీకర్ అధ్యక్షతన బీఏసీలో నిర్ణయం
- నేడు సభలో బీసీ రిజర్వేషన్ నివేదిక
- బిల్లుల రూపంలో తొమ్మిది ఆర్డినెన్స్‌లు
- రేపు గ్రూప్1లో అక్రమాలపై చర్చ

అమరావతి(చైతన్యరథం): నాలుగు రోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన సోమవారం బిజినెస్ అడ్వైజరీ కమిటీ(బీఏసీ) సమావేశం శాసనసభ ఆవరణలో జరిగింది. ఇందులో భాగంగా సమావేశాల షెడ్యూల్‌ను ఖరారు చేశారు. మంగళవారం బీసీ రిజర్వేషన్ నివేదిక ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. మొత్తం తొమ్మిది ఆర్డినెన్స్‌లను బిల్లుల రూపంలో ప్రవేశపెట్టాలని తీర్మానించారు. ఆగస్టు 19 గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్ 1పై అసెంబ్లీలో చర్చ పెట్టాలని నిశ్చయించారు. సమయంతో సంబంధం లేకుండా అన్ని అంశాలపై పూర్తిస్థాయిలో చర్చ జరపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి సీఎం చంద్రబాబు, మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, చీఫ్ విప్ ఆంజనేయులు హాజరయ్యారు.

# ఎల్‌నినోను ఎదుర్కొనేలా మూడేళ్ల కార్యాచరణ

- వర్షాభావ పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలి
- పంటల రక్షణకు బీమా నమోదు తప్పనిసరి
- నమోదులో ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలి
- పోలవరం, పట్టిసీమతో నీటి భద్రత కల్పిస్తాం
- 36 ప్రాజెక్టులకు రూ.35,555 కోట్లు కేటాయింపు
- శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎల్‌నినో ప్రభావంపై పంచ సూత్రాల ప్రకటన

అమరావతి(చైతన్యరథం): ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని, రైతులు పంటల ఎంపిక తో పాటు నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. పంటలకు ఆర్థిక రక్షణ ఉండాలంటే బీమా నమోదు చేయించుకోవాలని, అన్ని పంటల కూ బీమా చేయించే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచిం చారు. పంటల బీమా నమోదుకు ఈ నెలాఖరు వరకూ గడువు ఉందని గుర్తు చేశారు. కృష్ణా బేసిన్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున వరి సాగు చేయవద్దని, ఉద్యాన, వర్షాభావ పంటలను రక్షించు కునేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులను ముఖ్యమంత్రి కోరా రు. ఎల్‌నినో ప్రభావంపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఎల్‌నినోపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పంచసూత్రాలు రూపొందించామని తెలిపారు. రైతన్న మీకోసం యాక్షన్ కమిటీలు, పంటల బీమా నమోదు, హైరిస్క్ ప్రాంతాల్లో పశు గ్రాసం విత్తనాలు వేయడం, జలధార-2, రైతుల ఇబ్బందులను కనిష్ట స్థాయికి తగ్గించి జీఎస్‌డీపీ లక్ష్యాన్ని చేరడం ఇందులో భాగమన్నారు. ఎల్‌నినో కోసం షార్ట్‌టర్మ్ ప్లానింగ్ సిద్ధం చేసుకున్నామని, పంటల పరిరక్షణ, సమర్థ నీటి నిర్వహణ, సేంద్రీయ సాగుపై అవగాహన కల్పిస్తామని చెప్పారు.

### ఎల్‌నినో ఎఫెక్ట్.. భారీ వర్షాభావం

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందన్నా రు. సాధారణ వర్షపాతం కంటే తీవ్రమైన లోటు కని పిస్తోందని, అసెంబ్లీ వేదికగా ఎల్‌నినోపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. 2026 జూన్-డిసెంబర్ మధ్య 867మి.మీ. వర్ష పాతం పడాల్సి ఉండగా 557మి.మీ. మాత్రమే నమో దయ్యే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది అన్ని జిల్లా ల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవు తుందని చెప్పారు. జులైలో కొన్ని జిల్లాల్లో 68శాతం లోటు వర్షపాతం నమోదైందని, ఆగస్టు, సెప్టెంబర్‌లో 35శాతం చొప్పున, అక్టోబర్‌లో 25శాతం, నవంబర్ లో 20శాతం లోటు ఉండవచ్చన్నారు. డిసెంబర్‌లో మాత్రం ఒక శాతం అదనపు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.

### శ్రీశైలానికి నీటి కొరత.. 214 టీఎంసీలే రాక

వివిధ బేసిన్లలో జలాల లభ్యతతగ్గిపోతోందని తెలి పారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీరు అడుగంటు తోందన్నారు. శ్రీశైలానికి 753టీఎంసీల నీరు రావాల్సి ఉండగా ఈసారి 214 టీఎంసీలు మాత్రమే వచ్చిందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర రిజర్వాయర్లు నిండిన తర్వాతే మన రాష్ట్రానికి నీరు వస్తుందని, దీం తో శ్రీశైలం, నాగార్జునసాగర్‌కు నీటి రాక తగ్గుతోం దన్నారు.కావేరి జలాలపై తమిళనాడు-కర్ణాటక మధ్య వివాదంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకుందని గుర్తు చేశారు. గ్రామాల మధ్య, రాష్ట్రాల మధ్య, దేశాల మధ్య కూడా నీటి సమస్యలు వస్తున్నాయని చెప్పారు.

### గోదావరిలోనూ తగ్గిన నీటి లభ్యత


గోదావరి బేసిన్‌లోనూ నీటి లభ్యత తక్కువగా ఉందన్నారు. కాటన్ బ్యారేజీకి 2,557 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా 1,071 టీఎంసీలు మాత్రమే వస్తున్నాయని చెప్పారు. కృష్ణాతో పోలిస్తే గోదావరిలో కొంత మేర నీటి లభ్యత ఎక్కువగా ఉంటుందని, అందుకే పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించామని వివరించారు. గత రెండేళ్లలో సమర్థ నీటి నిర్వహణతో సుమారు 552 టీఎంసీల నీటిని పొదుపు చేయగలి గామని, అదే ఇప్పుడు శ్రీ రామరక్షగా ఉందన్నారు. ప్రస్తుతం ప్రధాన రిజర్వా యర్లలో 586 టీఎంసీల నీరు ఉందని, భూగర్భ జల మట్టాలు కూడా తగ్గుతున్నాయని చెప్పారు. గోదావరి బేసిన్‌లో తప్ప ఎక్కడ పంటలు వేసినా ఇబ్బందులు తప్పవు. దీన్ని ప్రతిఒక్కరూ గమనించాలి.. సహక రించాలి. క్షేత్రస్థాయిలో పొదు పు నీటిని వాడుకో కుంటే కష్టాలు వస్తాయని హెచ్చరించారు.

### కృష్ణాలో వరి వద్దు.. వర్షాభావ పంటలకే ప్రాధాన్యం

కృష్ణా, పెన్నా బేసిన్లలో నీటి లభ్యత తక్కువగా ఉంటుందని సీఎం తెలిపారు. గోదావరిలో కొంతమేర పరిస్థితి బాగున్నా అక్కడ కూడా సమర్థ నీటి నిర్వ హణ అవసరమన్నారు. విడుదల చేసిన నీటిని సద్వి నియోగం చేసుకోవాలని, తాగునీటికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, పరిశ్రమలకు నీరు అందించాలని సూచిం చారు. ఉద్యాన, వర్షాభావ పంటలు మాత్రమే సాగు చేయాలని చెప్పారు. పులిచింతలలో నీళ్లు అడుగంటి పోయాయి. గోదావరి జలాలు నిలిచిపోతే ఇబ్బందులు వస్తాయి. కృష్ణాలో వరి వేయొద్దు" అని సీఎం స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని రైతులకు వివరించాలని సూచించారు.కృష్ణా డెల్టాసహా ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ, చెన్నై వరకు 121.4 టీఎంసీల నీరు అవసర మవుతుందని చెప్పారు.

### పంటల విస్తీర్ణంలో మార్పులు

ఎల్‌నినో ప్రభావం పంటలపైనే కాకుండా ద్రవ్యోల్బణంపైనా పడుతోందని తెలిపారు. దేశ సగటుతో పోలిస్తే ఏపీకి నాలుగు రెట్లు తక్కువ వర్షపాతం పడుతోందన్నారు. నీటి నిర్వహణతో కొంత మేర పంటలను కాపాడుతున్నప్పటికీ పరిస్థితి తీవ్రంగా ఉందన్నారు. వరి విస్తీర్ణం 1.14 లక్షల హెక్టార్ల మేర తగ్గిందని, పప్పుధాన్యాలు మినహా మొక్కజొన్న, వేరుశనగ, చిరుధాన్యాల విస్తీర్ణం కూడా తగ్గిందన్నారు. సీమలో స్వీట్ ఆరెంజ్, బత్తాయి, యాసిడ్ లైమ్, మామిడి పంటలపై ప్రభావం పడుతుందని చెప్పా రు. దక్షిణాంధ్రలో అరటి, మిరప



విస్తీర్ణం తగ్గుతోందని, ఉత్తరాం ధ్రలో జీడిమామిడి, కొబ్బరి తోటలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. అవసరమైతే పంటలను కాపాడేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తామని, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రాధా న్యం ఇస్తామని చెప్పారు. మిరప ఉత్పత్తిని తగ్గించమని కోరామని, ఆయిల్‌పామ్ సాగుకు ఇబ్బంది ఉండకపోవచ్చని చెప్పారు.

### పంటల బీమాకు రికార్డు దరఖాస్తులు

గత ప్రభుత్వం పంటల బీమాకు ప్రభుత్వ వాటా చెల్లించక పోవడంతో కూటమి ప్రభుత్వమే చెల్లించింది. గతేడాది 19.50 లక్షల మంది బీమా నమోదు చేసుకోగా.. ఈ ఏడాది 35.17 లక్షల దరఖాస్తులు వచ్చాయి. నాన్‌లోనీ నమోదు గత ఖరీఫ్‌లో 2 లక్షలు ఉండగా ఈసారి పది రెట్లు పెరిగి 20.35 లక్షలకు చేరింది. గతేడాది 7.83 లక్షల హెక్టార్లు పంట బీమా పరిధిలో ఉండగా.. ఈ ఏడాది 15.17 లక్షల హెక్టార్లు బీమా పరిధిలోకి వచ్చాయని చెప్పారు. మొత్తంగా రూ.13,983 కోట్ల బీమా చేయగలిగామని, ఇది దేశంలోనే ఐదో స్థానమని తెలిపారు. అన్ని పంటలకు బీమా చేయించే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలని, ఈ నెలాఖరు వరకు గడువు ఉన్నందున రైతులందరూ బీమా నమోదు చేసుకోవాలని సూచించారు.

### సమర్థ నీటి నిర్వహణకు ఈసీ

సమర్థ నీటి నిర్వహణ కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిటీలు ఏర్పాటుచేశామని తెలిపారు. ప్రజా ప్రతి నిధులు పరిస్థితిని అర్థం చేసుకుని ప్రజలను సిద్ధం చేయాలన్నారు. జలధార ద్వారా నీటి సంరక్షణ చర్య లు చేపట్టామని, ఎల్‌నినో లాంటి పరిస్థితులు ఎప్పు డొచ్చినా ఎదుర్కొనేలా మూడేళ్ల కార్యాచరణ చేపట్టా మని చెప్పారు. ఆర్‌ఎస్‌కేల స్థాయిలో నీటి నిర్వహణ, ఎల్‌నినోపై రైతుల అప్రమత్తతకు చర్యలు తీసుకుంటు న్నామని, మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహిస్తున్నామని తెలి పారు. ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ మోడల్ విధానం తారక మంత్రమని, వర్షాభావ పరిస్థితుల్లో ఈ విధా నం ద్వారా ఇబ్బందులను తగ్గించవచ్చని చెప్పారు. పట్టిసీమ ఎందుకని, నీళ్లను ఎక్కడ పెట్టుకుంటారని నాడు ప్రశ్నించారని గుర్తుచేశారు. పులిచింతల, సాగర్, శ్రీశైలం జలాలను సద్వినియోగం చేసుకునేం దుకు పట్టిసీమ అవసరమని అప్పుడే చెప్పామని అన్నారు.పట్టిసీమ ద్వారా ఇప్పటివరకు 500టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తీసుకొచ్చామని, 13 లక్షల ఎకరాలకు పైగా ఉన్న కృష్ణా డెల్టా ఆయ కట్టుకు పట్టిసీమ కీలకంగా మారిందన్నారు. మరో 40టీఎంసీల నీటిని పట్టిసీమ ద్వారా తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

### 36 ప్రాజెక్టులకు రూ.35,555 కోట్లు

36 ప్రాజెక్టులను రూ.35,555 కోట్లతో నిర్మించే దుకు ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశామని తెలి పారు. ఇవి పూర్తయితే 19.16 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు అందుతుందని, మరో 9లక్షల ఎక రాలకు పైగా స్థిరీకరణ చేయవచ్చన్నారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని, ఏ ఒక్క ప్రాంతానికో పరి మితమయ్యే ప్రాజెక్టు కాదన్నారు. పోలవరంతో గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకువస్తున్నామని, ఎడమ కాల్వ పనులు వేగంగా జరుగు తున్నాయని చెప్పారు. వేయి టీఎంసీలకు పైగా నీరు సముద్రంలో కలుస్తోందని, వృథాగా పోతున్న నీటిలో 30-40 టీఎంసీలను విశాఖకు తీసుకురావడం కష్టం కాదన్నారు. విశాఖ పారిశ్రామిక అవసరాలు, డేటా సెంటర్లకు నీరు అందిస్తామని చెప్పారు.

### వెలిగొండతో 30 ఏళ్ల కల సాకారం

వెలిగొండ ప్రాజెక్టును త్వరలో ప్రారంభించ బోతున్నామని తెలిపారు. 30 ఏళ్ల చిరకాల కోరికను తీర్చబోతున్నామని చెప్పారు. కరవు ప్రాంతమైన మార్కాపురం జిల్లాను కాపాడుతామన్నారు. పోలవరం పూర్తయితే కుడి, ఎడమ కాల్వల ద్వారా నీటిని డ్రా చేసుకోవచ్చన్నారు. హంద్రీ-నీవా కాల్వల విస్తరణ పనులను 100 రోజుల్లో పూర్తి చేశామని తెలిపారు. 2014-19 మధ్య ఇరిగేషన్ కోసం రూ.60 వేల కోట్లు ఖర్చు చేశామని, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం రూ.20 వేల కోట్ల కంటే తక్కువే ఖర్చు చేసిందని, దీంతో ఇరిగేషన్ దెబ్బతిందని సీఎం విమర్శించారు. 2028 డిసెంబర్ నాటికి ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకారం ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ఏడాది 20 వేల గోకులం షెడ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని సీఎం తెలిపారు. డెయిరీ రంగంలో ఉత్పత్తి పడిపోకుండా చూడాలని, పశు గ్రాసానికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డెయిరీ రంగంపై అనేక మంది ఆధారపడి ఉన్నందున దాన్ని కాపాడుకో వాల్సిన అవసరం ఉందన్నారు. 'రైతన్న మీ కోసం' పేరుతో స్థానిక కమిటీలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ఉన్న వారందరినీ భాగస్వాములను చేశామని చెప్పారు. ఈ ఏడాది ఎల్‌నినోను ఎదుర్కోవడంతోపాటు భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు వచ్చినా శాశ్వతంగా ఎదుర్కొనేలా చర్యలు తీసుకోవాలి. నీటిని పొదుపుగా వినియో గించడం, సరైన పంటలను ఎంచుకోవడం, ప్రతి పంటకు బీమా చేయించడం, సాగునీటి ప్రాజెక్టు లను పూర్తి చేయడం కోసం ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# డేట్, టైమ్ ఫిక్స్ చెయ్...

# ఎక్కడైనా.. ఎప్పుడైనా చర్చకు సిద్ధం

- గొడ్డలి పార్టీ అధినేతకు లోకేష్ సవాల్
- డీఎస్సీ అంటే తెలియని దౌర్భాగ్య ప్రతిపక్షం
- వైసీపీ హయాంలో ఒక్క డీఎస్సీ వేయలేదు.. ఒక్క టీచర్ పోస్టూ భర్తీ చేయలేదు
- 2019-24లో 12 లక్షల మంది ప్రభుత్వ విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లారు
- చంద్రబాబు మొదటి సంతకం అమలును అడ్డుకోవాలన్నదే వారి కుట్ర
- మరో మూడు డీఎస్సీలు నిర్వహిస్తాం... విద్యావ్యవస్థను బలోపేతం చేస్తాం
- ఆరోపణలపై జవాబు చెప్పడం నా బాధ్యత మెగా డీఎస్సీపై ఆరోపణలపై
- రాష్ట్ర ప్రజలకు నిజాలు చెప్పాలన్నదే నా ఉద్దేశం
- శాసనసభలో విద్యాశాఖ మంత్రి ప్రకటన

అమరావతి(చైతన్యరథం): అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సభా వేదికగా ప్రజలకు వాస్తవాలు వివరించి గొడ్డలి పార్టీ దుష్ప్రచారాన్ని ఎండగట్టారు. గొడ్డలి పార్టీ అధ్యక్షు డికి చాలెంజ్ చేస్తున్నా.. ప్రెస్‌మీట్ ఎందుకు హౌస్‌కు రమ్మనండి. టైమ్, డేట్ మీరు ఫిక్స్ చేయండి చర్చకు సిద్ధం. సభ లోపల లేదా బయట అయినా తాను సిద్ధమని సవాల్ విసిరారు. మీలాగా పారిపోవడం లేదు..మీలాగా నాపై సీబీఐ, ఈడీ కేసులు లేవు. నేను బెయిల్‌పై లేను..సభకు రండి చర్చిద్దాం అంటూ చాలెంజ్ విసిరారు. మెగా డీఎస్సీ 2025పై వస్తున్న ఆరోపణలకు ఆయన అసెంబ్లీలో సుదీర్ఘంగా సమాధానమిచ్చారు. అంబేద్కర్ రాజ్యాం గం ప్రకారం పారదర్శకంగా వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేస్తున్నాం. దీనిని తప్పు అని తప్పుడు ఆరోపణలు చేస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రశ్నిస్తే ఊరుకోం.. మరో మూడు డీఎస్సీలు పారదర్శకంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారు.

### ఈ స్టేట్‌మెంట్ ప్రజల కోసం మాత్రమే...

ఈ స్టేట్‌మెంట్ ప్రతిపక్ష పార్టీకి సమాధానం కాదు, ఒక మంత్రిగా ఆంధ్రరాష్ట్ర ప్రజలకు డీఎస్సీ ఎలా నిర్వహించామో తెలి యజేయాల్సిన బాధ్యత నాపై ఉన్నందున ఈ ప్రకటన చేస్తున్నా. డీఎస్సీని పారదర్శకంగా ఎలా నిర్వహించామో, రాబోయే రోజుల్లో ఎలా ముందుకు తీసుకెళ్లబోతున్నామో పుస్తక రూపంలో సభ్యుల ముందు ఉంచాం. దాంతోపాటు మెగా డీఎస్సీపై ఉన్న అపోహలు - వాస్తవాలను పొందుపరిచాం. అంతేకాకుండా స్పోర్ట్స్ కోటా గురించి డీటైల్డ్‌గా సమాధానం ఇవ్వడం జరిగింది. డీఎస్సీ నిర్వ హణను ఒక బాధ్యతగా ప్రజాప్రభుత్వం తీసుకుంది. 2024 ఎన్ని కలకు ముందు టీడీపీ, జనసేన, బీజేపీలు కలసికట్టుగా ప్రతిఏటా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. మొదటిది మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ఆనాడు హామీ ఇచ్చాం. అందులో భాగంగా డీఎస్సీ-2025 ద్వారా 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ప్రకటించాం. దీని కోసం 3,36,300 మంది అభ్యర్థులు దరఖా స్తు చేశారు. మొత్తం ప్రక్రియను 148 రోజుల్లో పూర్తి చేయడం జరిగింది.

### ఎన్టీఆర్ హయాం నుంచి చంద్రబాబు వరకు..

ఎన్టీఆర్ నాయకత్వంలో 1983లోనే మధ్యాహ్న భోజన పథకం తీసుకువచ్చారు. బీసీలు, ఎస్సీల కోసం వేర్వేరుగా ప్రత్యేక రెసిడెన్ని యల్ స్కూళ్లు ఏర్పాటు చేసింది అన్న ఎన్టీఆర్. మహిళల కోసం తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశా రు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ విద్యా వ్యవస్థ ను బలోపేతం చేయాలంటే టీచర్ రిక్రూట్‌మెంట్ చేయాలని



నిర్ణయించారు. టీచర్ నియమాకం, బదిలీ గతంలో జెడ్పీ చైర్మన్ చేతిలో ఉండేది. పంచాయితీరాజ్ వ్యవస్థలో ఉన్న వారందరినీ గవర్నమెంట్ సిస్టమ్‌లోకి తీసుకొచ్చి ఎప్పుడూ లేని విధంగా పకడ్బందీగా నియామకాల ప్రక్రియ చేపట్టడం జరిగింది. అంతేకాకుండా మహిళలకు డీఎస్సీలో 33 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిన ఘనత టీడీపీది. కౌన్సిలింగ్ విధానం ద్వారా టీచర్ ట్రాన్స్‌ఫర్స్‌ను పారదర్శకంగా ఆనాడు చేపట్టడం జరిగింది.

### టీడీపీ హయాంలోనే 1.80 లక్షల టీచర్ పోస్టులు

1994లో డీఎస్సీ విధానం తీసుకువచ్చాం. అప్పటినుంచి ఒక్క టీడీపీ హయాంలోనే 1.80 లక్షల మంది టీచర్లను నియమిం చాం. అదీ ప్రభుత్వ పాఠశాలలపై మాకున్న చిత్తశుద్ధి. 2019-24 వరకు ఒక్క టీచర్ రిక్రూట్‌మెంట్ జరగలేదు. 12 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోయారు. ఉపాధ్యాయులను మనందరం గౌరవించాలి. ఉపాధ్యాయులను ఈరోజు కూటమి ప్రభుత్వం సింగపూర్, ఫిన్లాం డ్‌కు శిక్షణ కోసం పంపితే, గత ప్రభుత్వం టీచర్లను ఏకంగా వైన్ షాపుల ముందు నిలబెట్టింది. గత ప్రభుత్వం తెచ్చిన జీవో 117 వల్ల ప్రభుత్వ పాఠశాలలు చాలా తీవ్రంగా నష్టపోయాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి వన్ క్లాస్-వన్ టీచర్ కేవలం 3 నుంచి 4 శాతం పాఠశాలల్లోనే ఉండేది.

### యువగళం పాదయాత్రలో వచ్చిన ఆలోచనే మెగా డీఎస్సీ

యువగళం పాదయాత్ర సమయంలో ఆలూరు, ఆదోని, మంత్రా లయం ప్రాంతాల్లో వందల మంది వ్యవసాయ కూలీలు తమ పిల్లలతో పాటు వాహనాల్లో పనుల కోసం గుంటూరు వలస వచ్చే వారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు లేరు, పిల్లలను స్కూలుకు పంపించినా చదువుకోలేని పరిస్థితి. మెగా డిఎస్సీ ఏర్పాటుచేసి, కర్నూలు జిల్లాకు అవసరమైనంత టీచర్లను నియమించాలని ఆనాడు నిర్ణయించుకున్నా. అందులో భాగంగానే మెగా డీఎస్సీలో ఎంపికైన టీచర్లలో 10 శాతం మందిని కర్నూలు జిల్లాకే కేటా యించాం. రాబోయే డీఎస్సీలో కూడా మరింతమంది టీచర్లను కర్నూలు జిల్లాలో నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

### మెగా డీఎస్సీ ఇలా నిర్వహించాం

మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు రిక్రూట్ చేశాం. ఇందుకోసం 3,36,300 మంది అభ్యర్థులు 5,77,675 దరఖా స్తులు చేశారు. 154 ఎగ్జామినేషన్ సెంటర్లు ఏర్పాటు చేశాం. ఇందులో 19 సెంటర్లను రాష్ట్రేతర ప్రాంతాల్లో ఏర్పాటుచేశాం. 13 సబ్జెక్టులపై 42 వేల ప్రశ్నలతో క్వశ్చన్ బ్యాంక్ తయారు చేశాం. 148 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసి 15,941 టీచర్లకు పెద్ద కార్యక్రమం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి నేతృత్వంలో ఆర్డర్లు ఇచ్చి న ఘనత కూటమి ప్రభుత్వానిది. 24 రోజుల్లో 89 టెస్ట్ సెషన్లు నిర్వహించాం. అభ్యర్థుల అనుమానాల నివృత్తికి రిడ్రెసెల్ మెకా నిజం ఏర్పాటు చేశాం. టెట్, డీఎస్సీపై అభ్యర్థుల అనుమానాల నివృత్తికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. ఇందులో తమ దృష్టికి తెచ్చిన 33,830 ప్రశ్నలకు సమాధానాలు చెప్పాం. అవిగాక 11,130 గ్రీవెన్స్‌ను పరిష్కరించాం.

### వందల కేసులు వేసినా.. 148 రోజుల్లో ప్రక్రియ పూర్తిచేశాం

మెగా డీఎస్సీపై భిన్నాభిప్రాయాలు ఉన్న వ్యక్తులు 336 కేసులు కోర్టులో ఫైల్ చేశారు. అన్నింటినీ న్యాయబద్ధంగా పరిష్కరించి 148 రోజుల్లో 12 దశల్లో రిక్రూట్‌మెంట్ ప్రక్రియను పూర్తిచేశాం. మొదటిది టెట్ నోటిఫికేషన్, నిర్వహణ. తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ డిస్ట్రిక్ట్ మేనేజ్‌మెంట్ వైజ్. తర్వాత వెబ్ బేస్డ్ ఆన్‌లైన్ అప్లికేషన్ స్వీకరణ, క్వశ్చన్ పేపర్ సెట్టింగ్, టీసీఎస్ అయాన్, ఇది ఒక సెక్యూర్డ్ టెస్టింగ్ ప్లాట్‌ఫాం. ఎగ్జామినేషన్ నిర్వహణ, ట్రాన్సఫరెంట్ మెకానిజం ద్వారా అభ్యర్థులకు స్కోర్ తెలియ జేయడం, జోన్ ఆఫ్ కన్సిడరేషన్ ఉన్న వారిని పిలిచి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పకడ్బందీగా నిర్వహణ, వర్టికల్ హారిజాంటల్ రిజర్వే షన్. ఈ విధానం అమలు చేయాలని ప్రత్యేకంగా జడ్జిమెంట్లు కూడా ఉన్నాయి. భారతదేశ చరిత్రలో వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేసింది ఎన్డీయే ప్రభుత్వం. గ్రీవెన్స్ రిడ్రసల్ మెకానిజం, ఫైనల్ సెలక్షన్, అపాయింట్‌మెంట్, కోర్టు కేసుల పరిష్కారం చేశాం. టెట్ నోటిఫికేషన్‌కు వచ్చేసరికి నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ గైడ్‌లైన్స్‌లో కంపల్సరీగా టెట్ క్వాలిఫై కావాలని ఉంది. ఇందుకోసం టెట్ మ్యాండేట్ చేసి 20 శాతం వెయిటేజ్ ఇచ్చాం. టెట్‌కు 3,68,661 మంది దరఖాస్తు చేస్తే 1,87,256 మంది క్వాలిఫై అయ్యారు. దీనిని కూడా పార దర్శకంగా నిర్వహించాం. ఈ సంవత్సరం కూడా టీసీఎస్ అయా న్ ద్వారా ఎక్కడా ఎలాంటి టెక్నికల్ సమస్య రాకుండా పకడ్బందీ గా టెట్ పారదర్శకంగా పూర్తిచేశాం. టెట్ అయిన తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. ఎస్సీ సోదరుల వర్గీకరణ వచ్చినపుడు ఆ ప్రక్రియ పూర్తిచేసి జీఏడీ ద్వారా ఆర్డర్ వచ్చిన తర్వాత ప్రక్రియ చేపట్టాం.

### క్రీడలను ప్రోత్సహించాలన్నది ప్రభుత్వ నిర్ణయం

స్పోర్ట్స్‌ను పెద్దఎత్తున ప్రోత్సహించాలన్నది ప్రజాప్రభుత్వ నిర్ణయం. గౌరవ ప్రధాని మోదీ ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ రావాలి, యువకులు స్పోర్ట్స్‌ను ప్రొఫెషన్‌గా తీసుకోవాలి, రిటైరైనపుడు వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని స్పష్టంగా చెప్పారు. ఈ మేరకు కేంద్రంలో అద్భుతమైన పాలసీ తెచ్చారు. ఆ పాలసీనే మనం అడాప్ట్ చేసుకున్నాం. గతంలో 29 కేటగిరిలు ఉంటే కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం 65 స్పోర్ట్స్ కేటగిరిలు మనం ఎడాప్ట్ చేసుకున్నాం. తర్వాత టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) కూడా పారదర్శకంగా నిర్వహించి స్కీమ్ ఆఫ్ సెలక్షన్ పారదర్శకంగా నిర్వహించాం. దాని తర్వాత మెగా డీఎస్సీ నోటిఫి కేషన్ విడుదల చేశాం. మెగా డీఎస్సీ ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదని వైసీపీ నాయకులు 148 రోజుల్లో 141 కేసులు వేశారు. సీఎం తొలి సంతకం ముందుకు వెళ్లకూడదన్న లక్ష్యంతో వైకాపా నాయకులు కేసులు వేశారు.

### లీగల్ స్క్రూట్నీలో ఫెయిలైతే సీరియస్‌గా తీసుకుంటానని చెప్పా

నోటిఫికేషన్ లీగల్ స్క్రూట్నీలో ఫెయిలైతే సీరియస్‌గా తీసుకుంటానని అధికారులకు చెప్పా. ఇప్పుడు సీఆర్‌డీఏ కమిష నర్‌గా ఉన్న విజయరామరాజు ఆనాటి పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్నారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్స్ ఏ కారణం గా ఫెయిలయ్యాయో ఏఐ ద్వారా విశ్లేషించి ఒక మోడల్ నోటిఫికే షన్ తెచ్చాం. అందుకే ప్రతి లీగల్ స్క్రూట్నీ మేం తట్టుకోగలిగాం. 141 కేసులు వేసినా డీఎస్సీ పూర్తి చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చి టీచర్లకు శిక్షణ ఇచ్చి స్కూళ్లలో పెట్టిన ఘనత ప్రజాప్రభుత్వానిది. వైకాపా 2019 నుంచి 2024 వరకు ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. డీఎస్సీ నిర్వహించాలంటే కంప్యూటర్ బేస్డ్ టెస్టిం గ్ జరగాలి. అది చేయాలంటే సరిపడా కంప్యూటర్ సెంటర్లు ఉండాలి. మనకు ప్రధానమైన సమస్య రాష్ట్రంలో సరిపడా సెంటర్లు లేవు. అభ్యర్థులందరికీ తమ జిల్లాలో పరీక్ష రాయాలనే కోరిక ఉంటుంది. శ్రీకాకుళం, ఇచ్ఛాపురం వాళ్లు కుప్పం వరకు వెళ్లలేరు. గోదావరి జిల్లాల వాళ్లు రాయలసీమ వెళ్లి రాయలేరు. ఇందుకోసం ఒక సాఫ్ట్‌వేర్ రూపొందించి 87.8 శాతం మందికి వారి ఫస్ట్ చాయిస్ మేరకు డీఎస్సీ సీబీటీ ఎగ్జామ్‌కు టీసీఎస్ అయాన్ సెంటర్ కేటాయించాం. టీసీఎస్ అయాన్ సెంటర్లను కూడా ఫిజికల్ గా వెళ్లి తనిఖీచేయాలని ఆదేశించాం. సీసీటీవీ పనిచేస్తుందా, ఫుటేజి రికార్డు అవుతుందా అని పరిశీలించాం. మన పిల్లలు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉన్నందున 19 సెంటర్లను ఇతర రాష్ట్రాల్లో కూడా ఏర్పాటుచేశాం.

### నార్మలైజేషన్ కోసం సైంటిఫిక్ మెకానిజం

నార్మలైజేషన్ కోసం ఒక సైంటిఫిక్ మెకానిజంను ఉపయో గించాం. దీనిపై కూడా వైసీపీ వాళ్లు చాలెంజ్ చేస్తే కోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. కోర్టు ఎగ్జామినేషన్‌కే నార్మలైజేషన్ ఉన్నపుడు డీఎస్సీకి ఎందుకు ఉండకూడదని ప్రశ్నించి ఆ కేసును డిస్మిస్ చేసింది. పారదర్శకంగా నార్మలైజేషన్ పాటించాం. గ్రీవెన్స్ రిడ్రస ల్ కూడా పకడ్బందీగా నిర్వహించాం. ఆన్‌లైన్ అప్లికేషన్ కూడా బెస్ట్ సాఫ్ట్‌వేర్ తీసుకొచ్చాం. ఆధార్ బేస్డ్ ఓటీపీ మెకానిజం ఏర్పాటు చేసి సెక్యూర్డ్ మెకానిజం పెట్టాం. క్వాలిఫికేషన్ బట్టి ఎగ్జామ్ రాయవచ్చు. కొంతమంది రెండు ఎగ్జామ్స్ రాశారు. ఫీజు కూడా ఆన్‌లైన్‌లో పారదర్శకంగా చెల్లించారు. అది నేరుగా డిపార్ట్ మెంట్‌కు చేరగా, టీసీఎస్ అయాన్‌కు పేమెంట్ చేశాం. డాక్యుమెంట్ వెరిఫికేషన్ టైమ్ టేకింగ్ ప్రాసెస్ నోటిఫికేషన్ సమయంలో డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేయాలని చెప్పాం. అభ్య ర్థుల విన్నపం మరకు ఫైనల్ సెలక్షన్ సమయంలో సర్టిఫికెట్లు చూపించే వెసలుబాటు కల్పించాం. ఏడెనిమిది సంవత్సరాలు డీఎస్సీ జరగనందున అభ్యర్థుల మనోభావాలకు అనుగుణంగా ప్రక్రియ నిర్వహించాం. క్వశ్చన్ పేపర్ ఎలా

- (మిగతా వివరాలు 5లో)

# డేట్, టైమ్ ఫిక్స్ చెయ్... ఎక్కడైనా.. ఎప్పుడైనా చర్చకు సిద్ధం

(4వ పేజీ తరువాయి)

తయారుచేశామో సభ్యులు తెలుసుకోవాలి. 42 వేల ప్రశ్నలను SCERT నుంచి సబ్జెక్టు నిపుణులను తెచ్చి తయారు చేయించాం. ఏ సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ ఏ క్వశ్చన్లు తయారుచేశారు చేశారో ఆ డేటా మా వద్ద ఉంది. ప్రోటోకాల్ మెయింటైన్ చేశాం..కాన్ఫిడెన్షియల్ రూం పెట్టాం. వాళ్లే టీసీఎస్ అయాన్‌కు అప్‌లోడ్ చేసే మెకానిజం ఏర్పాటు చేశాం. 89 టెస్ట్ సెషన్లు, 13 సబ్జెక్టులు, 67 రకాల పోస్టులు 24 రోజుల్లో పూర్తిచేశాం.

## టీసీఎస్ అయాన్ ద్వారా పారదర్శకంగా పరీక్షలు

టీసీఎస్ అయాన్ ఇప్పటికి 15 కోట్ల మంది పిల్లలకు టెస్ట్ సెషన్లు నిర్వహించింది. ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్, ఏపీపీఎస్సీ, ఏపీ హైకోర్టు పరీక్షలు దీని ద్వారానే నిర్వహిస్తున్నారు. మొత్తం ఆన్‌లైన్ మెకానిజంలో పారదర్శకంగా నిర్వహించాం. మొత్తం ఎండ్ టు ఎండ్ 256 ఎన్‌స్క్రిప్షన్‌లో దీనిని చేపట్టాం. దానిని బ్రేక్ చేయడం కొత్తగా ఏపీకి వచ్చే క్వాంటమ్ వల్ల అయితే సాధ్యమవుతుందేమో కానీ అంతటి టెక్నాలజీ కూడా ఇప్పుడు లేదు. స్కేలబుల్, సెక్యూర్డ్ ప్లాట్‌ఫాంను ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేసింది. సైబర్ సెక్యూరిటీ, ఫిజికల్ సెక్యూరిటీ ఏర్పాటు చేశాం. 154 సెంటర్లు ఏపీలో, 19 సెంటర్లు రాష్ట్రేతర ప్రాంతంలో ఏర్పాటు చేసి సీబీటీ టెస్ట్ 24 రోజుల్లో పారదర్శకంగా నిర్వహించాం. మొత్తం ప్రక్రియ పూర్తయిన సంవత్సరం తర్వాత వైసీపీ నాయకులు క్వశ్చన్ పేపర్ లీక్ అయిందని గొడవ చేస్తున్నారు. డీఎస్సీ అంటే అవగాహన లేని దౌర్భాగ్యపు ప్రతిపక్షం రాష్ట్రంలో ఉంది. వారి అధికార ప్రతినిధి ఒక డిబేట్‌లో డీఎస్సీ అంటే డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అంటున్నారు. డీఎస్సీ అంటే అర్థం తెలియనివాళ్లు దాని గురించి మాట్లాడుతున్నారు. పారదర్శకంగా టీసీఎస్ అయాన్ ద్వారా నిర్వహించిన సెలక్షన్ విధానాన్ని వారు తప్పుబడుతున్నారు. డిక్లరేషన్ ఆఫ్ రిజల్ట్‌లో భాగంగా ఎగ్జామ్ పూర్తయిన తర్వాత కీ రిలీజ్ చేశాం.. ఫీడ్ బ్యాక్ తీసుకున్నాం. తర్వాత సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌లతో విశ్లేషించి ఫైనల్ కీ పబ్లిక్ డొమైన్ లో పెట్టాం. నార్మలైజేషన్ ఆఫ్ స్కోర్ చేసి డిస్ట్రిక్ట్ మెరిట్ లిస్ట్ పెట్టాం, పరీక్ష రాసిన ప్రతి వాళ్లకు ఎస్ఎంఎస్ పంపించాం.

## వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ అమలుచేశాం

సర్టిఫికేషన్ వెరిఫికేషన్ తర్వాత 16,291 మందికి కాల్ లెటర్స్ పంపాం.వర్టికల్ హారిజాంటల్ రిజర్వేషన్ కారణంగా 722మంది ఇవ్వలేకపోయాం. ఎలిజిబిలిటీ కండిషన్స్‌లో కొంతమందికి అవకాశం రాలేదు. చాలా పకడ్బందీగా ప్రక్రియ నిర్వహించాం. వర్టికల్, హారి జాంటల్ వర్టికల్ బీసీ, ఎస్సీ వర్గాల వారీగాను, హారి జాంటల్ డిజెబిలిటీ, స్పోర్ట్స్ కోటా తదితరాలు ఉంటా యి. గతంలో రోస్టర్ పాయింట్ వారీగా రిజర్వేషన్ ఉండేది.దాని ఆధారంగా తీసుకుని నోటిఫికేషన్ ఇచ్చి ఉంటే నోటిఫికేషన్‌ను కోర్టు కొట్టి వేసేది. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ చేయాలని సుప్రీంకోర్టు జడ్జి మెంట్లు క్లియర్‌గా ఉన్నాయి. ఈవిధానంలో రిజర్వేషన్ అమలు చేసిన ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం. గ్రీవెన్స్ రిడ్రసల్ మెకానిజం ఏర్పాటుచేశాం. హైకోర్టు సూచన మేరకు కేవలం మూడు గంటల్లో రిడ్రసెల్ సెల్ ఏర్పాటు చేశాం. 33,840గ్రీవెన్స్ వచ్చాయి. త్రీ స్టెప్ ప్రాసెస్‌లో పరిష్కరించాం. కేవలం 36 మాత్రమే ఫైనల్ అప్పిలేట్ అథారిటీకి వచ్చాయి.ప్రతి గ్రీవెన్స్ రివ్యూ చేశాం. ఫైనల్ సెలక్షన్ లిస్టు అఫిషియల్ వెబ్‌సైట్‌లో పెట్టాం. దాని తర్వాత అపాయింట్ మెంట్ ఆర్డర్ ఇచ్చి ట్రెనింగ్‌కు తీసుకెళ్లాం.

## స్పోర్ట్స్ కోటా పోస్టులను పారదర్శకంగా భర్తీ చేశాం

ఎగ్జామినేషన్ నిర్వహణ దగ్గర నుంచి ఫైనల్ ట్రెనింగ్ వరకు పారదర్శకంగా ప్రజాప్రభుత్వం డీఎస్సీ నిర్వహించింది. ఎక్కడ కానీ షార్ట్ కట్‌లో చేయలేదు. 148 రోజుల్లో పకడ్బందీగా నిర్వహించాం. భారతదేశంలో ఏ ప్రభుత్వం చేయలేదు. మన ప్రభుత్వం చేయ గలిగాం. స్పోర్ట్స్ కోటా గురించి టీమ్ 11 అనేక ఆరోపణలు చేస్తోంది. ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ రావాలని ప్రధాన మంత్రి చెప్పారు. రాష్ట్రాలు సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఏపీలో స్పోర్ట్స్ పర్సన్లకు భూమి కేటాయించడం కొత్త కాదు. పీవీ సింధుకి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన ఘనత ప్రజాప్రభుత్వానిది. మరి కొన్నేళ్లలో ఆమె ఐఎఎస్ అధికారి కాబోతోంది. యర్రా జ్యోతి ఉత్తరాంధ్ర బిడ్డ.. ముఖ్యమంత్రికి చెబితే వెంటనే ఉద్యోగం ఇవ్వమని చెప్పారు. క్రికెటర్ శ్రీచరణికి గవర్నమెంట్ జాబ్ ఇవ్వాలని సీఎం డైరెక్షన్. డిగ్రీ పూర్తయిన వెంటనే గవర్నమెంట్ జాబ్ ఇవ్వాలని చెప్పారు. స్పోర్ట్స్ పర్సన్‌కు టెస్ట్ పెట్టాలని లేదు. అది క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా తీసుకున్న నిర్ణయం. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు 65 డిసిప్లిన్స్ తీసుకొచ్చాం. దాంట్లో కూడా ప్రయారిటీలు పెట్టి ప్రయారిటీ వన్ పూర్తిచేశాకే ప్రయారిటీ -2కి వెళ్లాం. స్పోర్ట్స్ కోటా కూడా పారదర్శకంగా నిర్వహించాం. సర్టిఫికేషన్ వెరిఫికేషన్‌లో కూడా శాప్ ఆధ్వర్యంలో వివిధ దశల్లో నెలరోజుల పాటు పరిశీలన పూర్తిచేశాకే స్పోర్ట్స్ డీఎస్సీ కోటా అభ్యర్థులను పకడ్బందీగా ఎంపిక చేశాం.

## ఆషామాషీగా కాదు..అంతా పారదర్శకంగానే...

ఇది ఆషామాషీగా చేసింది కాదు.. అంతా పారదర్శకంగానే మెగా డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేశాం. కావాలని ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. కూన రవి, ఎంపీ భరత్, మరో ఎంపి అసోసియేషన్ల బాధ్యతల్లో ఉన్నందున వారికి అనుకూలమైన వారికి ఉద్యోగాలు ఇచ్చారనడం తప్పు. ఆధారాలు ఉంటే తీసుకురండి..నిరూపించండి. చాలా పారదర్శకంగా వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తిచేశాం. ఆధారాలు లేకుండా మొత్తం ప్రక్రియ పూర్తయి సంవత్సరం తర్వాత ఇప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరం.

## ఆరోపణలపై సమాధానం చెప్పడం నా బాధ్యత

*మొదటి ఆరోపణ-సమాధానం:* SCERT డైరక్టర్‌కు డీఎస్సీ నిర్వహణ బాధ్యత అప్పగించారనడం. ఇది ఇతర రాష్ట్రాల్లో కూడా జరిగింది. 148 రోజుల్లో త్వరగా నిర్వహించాలని ఒక వ్యక్తిని నియమించాం. అది చట్ట ఉల్లంఘన కాదు. ఈ ప్రక్రియలో ఆయన కింద 50 మంది పనిచేశారు. వారు అహర్నిశలు కష్టపడి ప్రక్రియ పూర్తిచేశారు.

*2వ ఆరోపణ-సమాధానం:* అవుట్ సోర్సింగ్ ఎంప్లాయ్ క్వశ్చన్ పేపర్ ప్రిపరేషన్‌లో ఉన్నాడు..అతనికి మొదటి ర్యాంకు వచ్చింది అని. అతని లాగిన్ బ్లాక్ చేశారని చెప్పారు. క్వశ్చన్ పేపర్ సెట్టింగ్‌లో ఆ వ్యక్తికి ఎలాంటి ప్రమేయం లేదు. డైరెక్టర్ ఎస్‌సీఈఆర్‌టీ ఎంప్లాయిస్ క్వశ్చన్ పేపర్ సెట్ చేశారు. ఆరోపణలు చేస్తున్న వ్యక్తికి కాల్ లెటర్ వెళ్లింది.. సర్టిఫికేషన్ వెరిఫికేషన్‌కు రాలేదు. దీంతో ఆటోమేటిక్‌గా డిస్ క్వాలిఫై అయ్యారు. అతను డిపార్ట్‌మెంట్ నుంచి ఎన్‌ఓసీ తీసుకోలేదు. అందువల్ల అతని లాగిన్స్ తొలగించాం. 42 వేల ప్రశ్నలు ర్యాండమైజ్ విధానంలో పిల్లలకు వెళతాయి. ఏదో జరిగిపోయింది అనడం సబబు కాదు. ఒక్కొక్కరికి డిఫరెంట్ పేపర్..డిఫరెంట్ ఆర్డర్‌లో



వెళుతుంది. పేపర్ లీకైంది అనడం అవాస్తవం.

*3వ ఆరోపణ-సమాధానం:* ట్రాన్స్‌పరెన్సీ లేదు..కలెక్టర్ ఆఫీసులో లిస్టు పెట్టలేదు అంటున్నారు. అభ్యర్థులందరికీ ఎస్ఎంఎస్ పంపించాం. ఆన్ లైన్ లాగిన్ మెకానిజం ఇచ్చాం. డీఈవో వద్ద మెరిట్ లిస్టు పారదర్శకంగా పెట్టాం. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు ఫోన్ వాడకపోతే ఎవరూ వాడరు అనుకోవడం పొరపాటు. ప్రజాప్రభుత్వం ఫోన్‌కే డైరెక్ట్‌గా సమాచారం ఇస్తుంటే ట్రాన్స్ పరెన్సీ లేదని ఆరోపణలు చేయడం ఎంతవరకు కరెక్ట్. చాలా స్పష్టంగా పారదర్శకంగా రిజల్ట్స్ ప్రకటించాం.

*4వ ఆరోపణ-సమాధానం:* స్పోర్ట్స్ కోటాలో డబ్బు వసూలు చేస్తున్నారని ఆడియో లీక్ వచ్చింది. సర్టిఫికెట్ డబ్బులకు అమ్ముతున్నారు అని. అటువంటి వారిని శాప్ ప్రొటెక్ట్ చేస్తుందని ఆరోపిస్తున్నారు. ఆడియో లీక్ వచ్చిన వెంటనే ఆ వ్యక్తిపై శాప్ విజయవాడ కమిషనర్ కు కంప్లయింట్ ఇచ్చి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించాం. తప్పు చేస్తే ఎవరినీ వదిలేది లేదు. సీఎం గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇది లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం. ఈ కేసును లాజికల్ కంక్లూజన్‌కు తీసుకెళతాం. గొడ్డలి పార్టీ ప్రెస్‌మీట్ లో వ్యక్తుల వారీగా మార్కులు చెబుతున్నారు. అవి ఆన్‌లైన్‌లో మన వెబ్‌సైట్‌లోవే. మనం అంత ట్రాన్స్‌పరెంట్‌గా ఉన్నాం.

## కులం, మతం, ప్రాంతం పేరుతో చిచ్చు

ఇప్పుడున్న ప్రతిపక్ష పార్టీ రాష్ట్రంలో కులం, మతం, ప్రాంతం పేరుతో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోంది. గొడ్డలి పార్టీ అండతో ఒక రిటైర్డ్ ఐఎఎస్ అధికారి స్పోర్ట్స్ కోటాలో వచ్చిన 372 మంది ఒకే సామాజికవర్గం నుంచి ఎంపికయ్యారని ఆరోపణ చేశారు. ఆ మహానుభావుడికి ఐఎఎస్ ఎలా వచ్చిందో దేవుడికి తెలియాలి. 372 మందిలో 46 మంది ఓసీ, 185 మంది బీసీ, 112 మంది ఎస్సీ, 29 మంది ఎస్టీ సోదరులు కూడా ఉన్నారు. ఉపకులాల వారీగా కూడా మా వద్ద డేటా ఉంది. చాలా పారదర్శకంగా స్పోర్ట్స్ కోటా అభ్యర్థులను ఎంపిక చేశాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గుర్తించిన 65 స్పోర్ట్స్ కేటగిరిలను మేం పరిగణనలోకి తీసుకున్నాం. గతంలో ఉన్న 29 తీసుకుని ఉంటే ఎవరైనా కోర్టుకు వెళితే స్టే వచ్చేది. వారి ఆలోచన స్టే వస్తే డీఎస్సీ జరగకుండా చూడటమే. కేంద్రప్రభుత్వం ఇచ్చిన ప్రతి గైడ్‌లైన్ మేం ఫాలో అవుతున్నాం. యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్‌లో కూడా యూజీసీ గైడ్‌లైన్స్ మేం ఫాలో అవుతున్నాం.

## యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

యువత అవకాశాలను అందిపుచ్చుకోవాల్సిన బాధ్యత ఉంది. ఒక నిర్ణయం తీసుకునే ముందు మన బిడ్డలే ఆ పరిస్థితుల్లో ఉంటే ఎలా వ్యవహరిస్తాం అని నేను ఆలోచిస్తాను. అదే డిపార్ట్‌మెంట్ ప్రతి మీటింగ్‌లో చెప్పాను. కోట్లాదిమంది మనవైపు చూస్తున్నారు. ఒక మోడ ల్‌గా చేయాలి. భారతదేశంలో నెం.1 మోడల్ మన విద్యావ్యవస్థను చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మొన్న జరిగిన ఎగ్జామ్స్‌లో కొంతమందికి అవకాశాలు రాలేదు. మళ్లీ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నాం. ప్రిపేర్ అవ్వండి.. మెరుగైన అవకాశం మీకు వస్తుంది. మీకు ఎలాం టి సందేహం అవసరం లేదు. చాలా పారదర్శకంగా చేస్తున్నాం. మంత్రిగా ఓపెన్ మైండ్‌తో ఉన్నాను. పర్‌ఫెక్ట్ మెకానిజంపై సలహాలు, సూచనలు అందించండి. ఉపాధ్యాయులు మనతో ఉన్నారు. స్వచ్ఛందంగా కర్నూలు, విజయవాడలో ర్యాలీ చేశారు. సభ తరపున, ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. మీ సంఘీభావం మాకు కొండంత బలం. దీంతో ఇంకా చేయాలనే తపన నాలో పెరిగింది.

## బెస్ట్ టీచర్లను విదేశాలకు పంపుతున్నాం

సంవత్సరం తర్వాత మాట్లాడటం కాదు. హౌస్‌కు రండి.. ఇంకా గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బెంగుళూరులోనే ఉన్నారు. 2019-24 వరకు 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటుకు వెళ్లారు. ఉపాధ్యాయుల సూచనలకు పెద్దపీట వేస్తున్నాం. వారి సలహాలు, సూచనలు తీసుకుంటున్నాం. వారితో పాటు క్లస్టర్ మీటింగ్‌లో పాల్గొంటున్నాం. బెస్ట్ టీచర్లను సింగపూర్, ఫిన్లాండ్ పంపించాం. కుంభకోణాలు జగన్ అనే వ్యక్తికి, ఆ కుటుంబానికి పేటెంట్. రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు డీఎస్సీ పేపర్ లీక్ అయింది. రవీంద్రనాథ్‌రెడ్డి ఓఎంఆర్ షీట్లు హైదరాబాద్ తీసుకెళ్లారు.

## డీఎస్సీని అడ్డుకునేందుకు గొడ్డలి పార్టీ కేసులు

*డీఎస్సీపై 336 కేసులు ఫైల్ అయ్యాయి. గొడ్డలి పార్టీ నాయకులు ఒక పిల్ వేశారు. ఎట్టి పరిస్థితుల్లో డీఎస్సీ రద్దుచేయాలన్నారు. 16 వేలమంది టీచర్లను ఉద్యోగాలనుంచి తీసేయాలన్నారు. కోర్టును ఆశ్రయించడానికి అభ్యర్థులు భయపడుతున్నారని అందులో చెప్పారు. భయపడితే 336 కేసులు ఎలా వేశారని కోర్టు ప్రశ్నించింది. 148 రోజుల్లో 141 కేసులు వేశారు. ఎట్టి పరిస్థితుల్లో డీఎస్సీని అడ్డుకోవాలని విశ్వప్రయత్నాలు చేశారు. అవన్నీ తట్టుకొని 16 వేల మందిని టీచరు పోస్టులను ప్రజాప్రభుత్వం భర్తీ చేసింది. ఎలాంటి పేపర్ లీక్ జరగలేదు. అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ పేపర్ సెట్టింగ్ బాధ్యత ఇవ్వలేదు. మెరిట్ లిస్టు, సెలక్షన్ లిస్టు ఆన్ లైన్ మెకానిజంలో ఉంది. పారదర్శకంగా ప్రజలముందు పెట్టాం. గ్రీవెన్స్ రిడ్రసెల్‌కు మెకానిజం ఏర్పాటుచేశాం. హైకోర్టు తరహాలో నార్మ లైజేషన్ నిర్వహించాం. హారిజాంటల్ రిజర్వేషన్ అమలుచేశాం. ఆంధ్రరాష్ట్ర యువతకు నేను హామీ ఇస్తున్నా. చాలా పారదర్శకంగా డిఎస్సీ నిర్వహించాం. ముఖ్యమంత్రిగారి తొలి సంతకం కనుక ఎంతో బాధ్యతగా చేశాం. ఎక్కడా తప్పు జరగకుండా నిర్వహించి 16వేల టీచర్లను నియమించాం. కొంతమంది ఎమ్మెల్యేలు ఎంపికైన టీచర్ల కుటుంబాలకు వెళ్లి మాట్లాడారు. వారి కుటుంబ నేపథ్యాన్ని తెలుసుకున్నారు. కష్టపడి చదువుకొని వారు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. టీచర్ కావాలన్నది వారి ఆశ.*

## ఐదేళ్లలో ఎందుకు డీఎస్సీ నిర్వహించలేదు

ఐదేళ్లు ఒక్క నోటిఫికేషన్ లేదు. ఎందుకు డీఎస్సీ నిర్వహించలేదో టీమ్ -11కెప్టెన్ వస్తే అడు గుదామని అనుకున్నాను. వన్‌క్లాస్-వన్ టీచర్ మా తపన. టీచర్ రిక్రూట్‌మెంట్ వల్లే 33శాతం అంటే సుమారు 10 వేల పాఠశాలల్లో మన ప్రభుత్వం వన్‌క్లాస్-వన్ టీచర్‌విధానం తేగలిగింది. ప్రతిభ, సామాజిక న్యాయానికి పెద్దపీట వేశాం. అందుకే అన్నిఅంశాలు ప్రజల ముందు ఉంచుతున్నాం. యువతకు నేను భరోసాఇస్తున్నా. ప్రతి సంవత్సరం ప్రజాప్రభుత్వం డీఎస్సీ నిర్వహిస్తుంది. ఇందులో రెండో ఆలోచన లేదు. ఈ ఏడాది కూడా 3వేల టీచర్ పోస్టులతో డీఎస్సీ ప్రకటించబోతున్నాం. మెగా జాబ్ క్యాలండర్ ద్వారా 10,060 పోస్టుల



భర్తీకి చర్యలు చేపడుతున్నాం. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, డీఎస్సీ కలిసి ఉన్నాయి. టెట్ ఎగ్జామ్ 2,3 రోజుల క్రితమే పూర్తయింది. ఉగాది లోపల వచ్చే అకడమిక్ ఇయర్‌కు కొత్త టీచర్లను స్కూళ్లకు పంపించే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుంది.



# వివాహ వేడుకల్లో సీఎం చంద్రబాబు

ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. విజయవాడలోని ఏ కన్వెన్షన్‌లో సోమవారం రాత్రి రిసెప్షన్ జరిగింది. నూతన వధూవరులు చార్వాక, సింధురాణి లను సీఎం ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.







## వెంకటపాలెంలో ఎన్టీఆర్‌కు నివాళి

అమరావతి(చైతన్యరథం): అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు వెళుతున్న మంత్రి నారా లోకేష్ వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పెద్దఎత్తున రాజ ధాని రైతులు పాల్గొన్నారు. వారిని లోకేష్ ఆప్యాయంగా పలకరిం చారు. అనంతరం అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు.





# విశాఖ నుంచి భోగాపురానికి ఎలక్ట్రిక్ బస్సులు

- ప్రతి అరగంటకు విమానాశ్రయానికి రాకపోకలు
- రెండు మార్గాల్లో సేవలందించనున్న సర్వీసులు
- తొలిరోజు ప్రయాణికులతో సందడి వాతావరణం

విశాఖపట్నం(చైతన్యరథం): భోగాపురం అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయ కార్య కలాపాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలి విమానం ఇండిగో (6ఈ 6408) ఉదయం 6:45 గంటలకు హైదరాబాద్ నుంచి భోగాపురానికి చేరుకుంది. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయా ణికుల సౌకర్యార్థం విశాఖపట్నం నుంచి ఏరో ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఏఎస్ఆర్-1, ఏఎస్ఆర్-2 పేర్లతో రెండుమార్గాల్లో ఈ సర్వీసులను నడపనున్నారు. రెండు రూట్లలోనూ ప్రతి అరగంటకు ఒక బస్సు చొప్పున ఉదయం నుంచి రాత్రి వరకు రాకపోకలు సాగనున్నాయి.




### ఏఎస్ఆర్-1 రూట్ ఇలా..

గాజువాక, ఎన్ఏడీ, గురుద్వార్,జూ పార్క్, మారిక వలస, ఆనందపురం, తగరపువలస, ఎయిర్ పోర్టు జంక్షన్ మీదుగా భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ సర్వీసు చేరు కుంటుంది. ఈ మార్గంలో పాత గాజువాక నుంచి విమానాశ్రయానికి రూ.400, ఎన్ఏడీ నుంచి రూ.350, గురుద్వార్ నుంచి రూ.300, జూ పార్క్ నుంచి రూ.250, మారికవలస నుంచి రూ.200, ఆనందపురం నుంచి రూ.150, తగరపువలస నుంచి రూ.100, ఎయిర్‌పోర్టు జంక్షన్ నుంచి రూ.50గా ఛార్జీ నిర్ణయించారు.

### ఏఎస్ఆర్-2 మార్గం..

రెండో మార్గంలో గాజువాక, సింధియా, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, సిరిపురం, ఇస్కాన్ టెంపుల్, ఐటీ హిల్స్, మారికవలస, ఆనందపురం, తగరపువలస, ఎయిర్‌పోర్టు జంక్షన్ మీదుగా విమానాశ్రయానికి బస్సులు నడుస్తాయి. ఈ రూట్‌లో పాత గాజువాక నుంచి విమానాశ్రయానికి రూ.400, సింధియా నుంచి రూ.400, కంచరపాలెం నుంచి రూ.400, సిరిపురం నుంచి రూ.350, ఇస్కాన్ టెంపుల్ నుంచి రూ.300, ఐటీ హిల్స్ నుంచి రూ.250, మారికవలస నుంచి రూ.200, ఆనందపురం నుంచి రూ.150, తగరపువలస నుంచి రూ.100, ఎయిర్‌పోర్టు జంక్షన్ నుంచి రూ.50గా ఛార్జీలు ఉంటాయి.

### అరగంటకో బస్సు

విమాన ప్రయాణికులు ముందస్తుగా తమ ప్రయా ణాన్ని ప్రణాళిక చేసుకునేలా ఈ రెండు మార్గాల్లో ప్రతి 30నిమిషాలకు ఒక ఏరో ఎక్స్‌ప్రెస్‌బస్సు అందు బాటులో ఉండేలా సర్వీసులను నిర్వహించనున్నారు. ఉదయం 4:30 నుంచి రాత్రి 10:30 గంటల వరకు బస్సులు రాకపోకలు సాగించనున్నాయి. దీంతో విశాఖ నగరం, పరిసర ప్రాంతాల నుంచి భోగాపురం విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ప్రజా రవాణా మరింత సౌకర్యవంతంగా మారనుంది.

### సేవలను ప్రారంభించిన రామ్మోహన్‌నాయుడు

విజయనగరం జిల్లా భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో కార్యకలాపాలు తొలిరోజు కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయి. హైదరాబాద్ నుంచి తొలి విమానం ల్యాండయింది. ప్రయాణికుల కోసం వచ్చిన వారితో ఎయిర్‌పోర్టు ప్రాంగణం కోలాహలంగా మారింది. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు జెండా ఊపి సేవలు ప్రారంభించారు. అనంతరం ప్రయాణికులకు బోర్డింగ్ పాసులు అందజేశారు. విశాఖ నుంచి భోగాపురానికి 20విద్యుత్ బస్సులు ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు ఏటికొప్పాక బొమ్మలను జ్ఞాపికగా అధికారులు అందజేశారు.



శాసనసభ ఆవరణలో శాసన సభాపతి అయ్యన్నపాత్రుడి అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశం. హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు.

# నిబంధనలు అనుమతించవు!

- ప్రైవేట్ అసోసియేషన్లకు అమరావతిలో భూ కేటాయింపు సాధ్యం కాదు
- అసెంబ్లీలో స్పష్టతనిచ్చిన మంత్రి నారాయణ
- ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ప్రశ్నకు సమాధానం



అమరావతి (చైతన్య రథం): అమరావతిలో అమలులో ఉన్న భూకేటాయింపు నిబంధనల ప్రకారం ప్రైవేట్ అసోసియేషన్లకు భూములు కేటాయించే అవకాశం లేదని పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు అమరావతిలో భూమి కేటాయింపు అంశంపై ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో మంత్రి సమాధానం ఇచ్చారు. బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తమ స్టేట్ ఆఫీస్, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి అమరావతిలో ఐదు ఎకరాల భూమిని కోరుతూ సీఆర్డీఏకు దరఖాస్తు చేసిందని మంత్రి తెలిపారు. అయితే అమరావతిలో భూముల కేటాయింపునకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఆ భూమిని కేటాయించే అవకాశం లేకపోవడంతో అసోసియేషన్‌కు భూమి కేటాయించలేదని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు 2024 నవంబర్ 25న ఇచ్చిన ఆదేశాల ఆధారంగా అమరావతిలో భూముల కేటాయింపునకు సంబంధించిన రూల్స్, రెగ్యులేషన్స్ రూపొందించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. భూముల కేటాయింపునకు సంబంధించి ఆరు రకాల మోడల్స్‌తో రూల్స్, ఐదు రకాల మోడల్స్‌తో రెగ్యులేషన్స్ రూపొందించామని వివరించారు. ఈ రూల్స్, రెగ్యులేషన్స్ ఆధారంగానే అమరావతిలో భూముల కేటాయింపు జరుగుతోందన్నారు. 2017 జూన్ 15న జారీ చేసిన జీవో నంబర్ 228లోని అమరావతి భూకేటాయింపు నియమావళి రూల్ 5 ప్రకారం బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు భూమి కేటాయించే అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా 2017 జూన్ 15న జారీ చేసిన జీవో నంబర్ 229లోని అమరావతి భూకేటాయింపు నిబంధనావళి క్లాజ్ 6.5 ప్రకారం కూడా భూ కేటాయింపు సాధ్యంకాదన్నారు. ఆయా నిబంధనల ప్రకారం నామినేషన్ లేదా దరఖాస్తు ప్రాతిపదికన ప్రైవేట్ అసోసియేషన్లకు అమరావతిలో భూమి కేటాయించేందుకు అనుమతి లేదని మంత్రి పేర్కొన్నారు. అందువల్ల నిబంధనలకు అనుగుణంగానే బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు భూమి కేటాయించలేదని స్పష్టం చేశారు.

**కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులపై మంత్రి**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల కారణంగా కాంట్రాక్టర్లకు దాదాపు రూ.3 వేల కోట్లమేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి నారాయణ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి ఈ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిని పరిశీలించిన అనంతరం ఫైనాన్స్ శాఖ ఇప్పటికే మెజారిటీ పెండింగ్ బిల్లులను చెల్లించిందని మంత్రి తెలిపారు. మిగిలిన పెండింగ్ బిల్లులను కూడా వీలైనంత త్వరగా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. మిగిలిన బిల్లుల విషయంలో ఫైనాన్షియల్ ఫీజిబిలిటీని పరిశీలించిన అనంతరం వాటిని కూడా చెల్లించే చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ అసెంబ్లీలో సమాధానమిచ్చారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి గమ్యానికి కొత్త రెక్కలు: డిప్యూటీ సీఎం పవన్



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గమ్యానికి కొత్త రెక్కలు తొడుగుతూ భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో నేటినుంచి సేవలు ప్రారంభం కావడం ఎంతో ఆనందదాయకమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఇండిగో విమానం విజయవంతంగా ల్యాండ్ కావడంతో రాష్ట్ర ప్రగతి చరిత్రలో ఒక అద్భుత ఘట్టంగా ఆవిష్కృతమైందన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరుతో నిర్మితమైన అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం రవాణా సౌకర్యాల విస్తరణ మాత్రమే కాదు, ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల ఆకాంక్షలకు నిలువెత్తు రూపంగా అభివర్ణించారు. ఈ విమానాశ్రయం మూలంగా కొత్త పెట్టుబడులు, పారిశ్రామిక అవకాశాలు మెరుగుపడి, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మరింత విస్తరించాలని కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది శాశ్వత మైలురాయిగా నిలిచిపోతుందని, భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలోనే అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా ఎదిగి, ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## నాగబాబుకు అభినందనలు: మంత్రి కొలుసు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్ రిచ్మెంట్ (ఏపీ గ్రీన్) ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా నియమితులై, రాష్ట్ర క్యాబినెట్ హోదా పొందిన శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబుకు గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం, పర్యావరణ పరిరక్షణ, హరితాంధ్ర నిర్మాణంలాంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, అత్యంత కీలకమైన పదవిలో విజయవంతంగా ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు.

# 22వ రోజూ విజయవంతంగా 'ఇంటింటికీ తెలుగుదేశం-2026'

- 22 రోజుల్లో 64.21 లక్షల ఇళ్లకు చేరుకున్న టీడీపీ శ్రేణులు
- నేడు 2.6 లక్షల కుటుంబాలతో నేరుగా మమేకం
- 60 లక్షల మైలురాయినిదాటి నిరంతర వేగంతో కొనసాగుతున్న ఇంటింటి పర్యటనలు
- కూటమి రెండేళ్ల అభివృద్ధి-సంక్షేమ ఫలాలను వివరిస్తున్న పార్టీ శ్రేణులు

అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను ప్రతి కుటుంబానికి వివరించడంతోపాటు ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకునే లక్ష్యంతో తెలుగుదేశం నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం- 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 22వ రోజూ విజయవంతంగా కొనసాగింది. ఇప్పటికే 60 లక్షల ఇళ్ల సందర్శనల మైలురాయిని అధిగమించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం.. అదే ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. 22వ రోజు రాష్ట్రవ్యాప్తంగా 2.60 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. దీంతో కార్యక్రమం ప్రారంభమైన నాటినుంచి 22 రోజుల్లో మొత్తం 64.21 లక్షల ఇళ్లకు పార్టీ శ్రేణులు చేరుకున్నారు. ఇంటింటి పర్యటనల్లో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వివిధ వర్గాలకు అందుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తున్నారు. రైతు సంక్షేమం, మహిళలు-యువతకు అందుతున్న ప్రయోజనాలు, పేదల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన తదితర అంశాలను ప్రతి కుటుంబం దృష్టికి తీసుకెళ్తున్నారు. అదే సమయంలో ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు, స్థానిక సమస్యలు, అవసరాలను తెలుసుకుంటున్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. 60 లక్షల మైలురాయి స్ఫూర్తితో మరింత వేగంగా, విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి గడపకు చేరవేయాలని టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారు.



# ఉత్తరాంధ్రకు 'భోగాపురం' సువర్ణాధ్యాయమే: మంత్రి జనార్ధన్ రెడ్డి



అమరావతి (చైతన్య రథం): మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని సచివాలయంలో జీఎంఆర్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసన్న సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం, కమర్షియల్ ఆపరేషన్స్ విజయవంతం కావడంపై మంత్రికి అభినందనలు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సహకరించిన ప్రభుత్వానికి, అన్ని విధాలుగా అండగా నిలిచిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి జీఎంఆర్ ప్రతినిధి ధన్యవాదాలు తెలిపారు. అందరూ సమన్వయంతో కలిసి పనిచేయడంవల్ల భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతమైందని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్టులో నేడు కమర్షియల్ ఆపరేషన్స్ విజయవంతంగా ప్రారంభం కావడంపై మంత్రి జనార్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ.. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్ పోర్టు ఒక సువర్ణ అధ్యాయమేనని, ఈ ప్రాంత రూపురేఖలను మార్చేయబోతోందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రజలకు భోగాపురం ఎయిర్‌పోర్టు గొప్ప ప్రపంచస్థాయి ప్రయాణ సౌకర్యాలు, సరికొత్త అనుభూతిని అందించాలని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# వైసీపీకి నైతిక హక్కు లేదు



- విద్యామంత్రిగా నిరుద్యోగులను మోసం చేసింది బొత్స కాదా?
- ఐదేళ్లు యువత జీవితాలతో చెలగాటమాడి.. నీతులు చెబుతారా?
- డీఎస్సీని అడ్డుకునేందుకు 300 కోర్టు కేసులు వేసిన చరిత్ర వైసీపీదే
- దమ్ముంటే చర్చకు రండి.. ప్రతి అంశానికి ఆధారాలతో సమాధానమిస్తాం
- వైకాపా ఐదేళ్ల నిర్వాకంపై బుక్‌లెట్ పంపిస్తాం.. చదువుకుని సభకు రండి
- మెగా డీఎస్సీపై వైసీపీకి సేద్యం మంత్రి అచ్చెన్నాయుడు కౌంటర్

అమరావతి (చైతన్య రథం): ఐదేళ్లపాటు అధికారంలో ఉండి నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ పేరిట ఆశలు చూపి, చివరకు నట్టేట ముంచిన వైకాపాకు, నాటి విద్యా మంత్రి బొత్స సత్యనారాయణకు ఇప్పుడు మెగా డీఎస్సీ నియామకాలపై మాట్లాడే కనీస నైతిక హక్కు లేదని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శాసనమండలిలో డీఎస్సీపై చర్చ సందర్భంగా బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలకు మంత్రి అచ్చెన్నాయుడు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. "విద్యాశాఖ మంత్రిగా ఉండి నిరుద్యోగ యువతకు ఒక్క మెగా డీఎస్సీ కూడా ఇవ్వలేకపోయిన బొత్స.. ఈరోజు డీఎస్సీలో అక్రమాలంటూ నీతులు మాట్లాడటం సిగ్గుచేటు. ఐదేళ్లు యువత జీవితాలతో ఆడుకున్న మీరా ఇప్పుడు నిరుద్యోగుల గురించి మాట్లాడేది?" అని నిలదీశారు. 2019 నుంచి 2024 వరకు వైకాపా అధికారంలో ఉండి మెగా డీఎస్సీ ఇస్తామని నిరుద్యోగ యువతకు ఆశలు కల్పించిందని, ఆ ప్రకటనలను నమ్మి వేలాది యువత అప్పులు చేసి మరీ శిక్షణ తీసుకుని, ఏళ్ల తరబడి రాత్రింబవళ్లు చదివారని మంత్రి గుర్తు చేశారు. చివరకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆశలను అడియాసలు చేసి, యువత భవిష్యత్తుతో చెలగాటమాడారని మండిపడ్డారు. నాటి ప్రభుత్వంలో విద్యామంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన బొత్స సత్యనారాయణ ఈ వైఫల్యానికి సమాధానం చెప్పాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేయాల్సింది చేయకుండా, ఇప్పుడు పెద్దల సభలో నిలబడి డీఎస్సీపై ప్రశ్నలు సంధించడం రాజకీయ ద్వంద్వ వైఖరి కాదా? అని నిలదీశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీకి కట్టుబడి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, నిరుద్యోగ యువతకు సకాలంలో ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు చేపడితే దానిని కూడా అడ్డుకునేందుకు వైకాపా ప్రయత్నించిందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు ఏకంగా 300 కోర్టు కేసులు వేసిన దుర్మార్గపు వైఖరి వైకాపాదేనని మండిపడ్డారు. కోర్టుల చేత చీవాట్లు తిన్నా వైకాపా నేతలకు బుద్ధి రాలేదని, అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసి, తాము ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకొస్తే కోర్టు కేసులతో అడ్డుకునేందుకు ప్రయత్నించడం నిరుద్యోగ యువతపట్ల వైకాపాకు ఉన్న చిత్తశుద్ధిని బయటపెడుతోందన్నారు. "బొత్స సత్యనారాయణ .. డీఎస్సీపై చర్చకు మేము వెనక్కి తగ్గేది లేదు. శాసనమండలిలో ఏ సమయానికైనా, ఎన్ని రోజులైనా చర్చించేందుకు సిద్ధం. మీరు, మీ పార్టీ సభ్యులు లేవనెత్తే ప్రతి అంశానికీ ఆధారాలతో సమాధానమిస్తాం. అంతేకాదు, మీ ఐదేళ్ల పాలనలో డీఎస్సీ విషయంలో ఏం చేశారు? నిరుద్యోగులకు ఇచ్చిన హామీలేమిటి? వాటిని ఎలా విస్మరించారు? అనే సమగ్ర వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను కూడా పంపిస్తాం. ముందు దాన్ని చదువుకుని సభకు రండి. ఆ తర్వాత ఎవరు నిరుద్యోగులను మోసం చేశారో, ఎవరు వారికి ఉద్యోగాలు కల్పించారో మండలి వేదికగానే తేల్చుకుందాం" అని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. ఐదేళ్ల పాటు రాత్రింబవళ్లు కష్టపడి చదివి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని, తమ ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల శ్రమను కించపరిచేలా వైకాపా నాయకులు మాట్లాడటం బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యోగాలు సాధించిన యువతను, వారి భవిష్యత్తును వివాదాల్లోకి లాగొద్దని హెచ్చరించారు. "మీ ఐదేళ్ల వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి అసత్య ప్రచారాలతో యువతను మరోసారి మోసం చేయాలని చూడొద్దు. నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకోండి. డీఎస్సీ విషయంలో ఎవరి చిత్తశుద్ధి ఏమిటో, ఎవరి పాలనలో యువతకు ద్రోహం జరిగిందో ఆధారాలతో సహా సభలోనే తేల్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దమ్ముంటే చర్చకు రండి" అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సవాల్ చేశారు.

# రూ.500 కోట్లతో ఎంజేపీలకు శాశ్వత భవనాలు

- రూ.80 కోట్లతో అసంపూర్తి ఎంజేపీల నిర్మాణం
- 6 బాలికల బీసీ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్
- బీసీ బాలికల డ్రాపౌట్ల నివారణే లక్ష్యంగా అప్‌గ్రేడ్
- కొత్తగా 10 బీసీ గురుకులాల ఏర్పాటు
- సీఎస్ఆర్, డీఎంఎఫ్ ఫండ్స్‌తో బీసీ హాస్టళ్ల అభివృద్ధి
- శిథిలమైన హాస్టళ్లను వేరే భవనాల్లో షిఫ్ట్ చేస్తున్నాం
- శాసనసభలో మంత్రి సవిత సమాధానం

అమరావతి (చైతన్య రథం): రూ.500 కోట్ల సాస్కి నిధులతో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని నిర్ణయించామని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి మంత్రి ఎస్ సవిత వెల్లడించారు. బీసీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, మరమ్మతులకు నిధులు కేటాయించామని తెలిపారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మొదటిరోజు సోమవారం శాసనసభలో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానాలిచ్చారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న బీసీ గురుకులాలకు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ బీసీ గురుకులాల భవనాలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఈ ఏడాది కొత్తగా 10 బీసీ గురుకులాలు స్థాపించామని, వాటిలో 5 రాయలసీమలో, మరో 5 ఉత్తరాంధ్రలో నెలకొల్పామన్నారు. ఆరు బీసీ బాలికల గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేశామన్నారు. బీసీ బాలికల డ్రాపౌట్ల నివారణకే ఈ చర్య తీసుకున్నామన్నారు. 50మంది విద్యార్థుల కంటే తక్కువగా ఉన్న బీసీ హాస్టళ్లను గురుకులాల్లో విలీనం చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత ఏపీలో 32 బీసీ గురుకులాలు మాత్రం ఉన్నాయని, 2014-19 మధ్య 75 బీసీ గురుకులాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారని మంత్రి సవిత గుర్తు చేశారు. వాటిలో 25 ఎంజేపీలకు శాశ్వత భవనాల కోసం రూ.40 కోట్లను ఆనాడు మంజూరుచేయగా, 70నుంచి 80 శాతంమేర పనులు సైతం పూర్తయ్యాయన్నారు. తరవాత వచ్చిన ప్రభుత్వం బీసీ గురుకులాలను పట్టించుకోకుండా గాలికొదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసంపూర్తి గా నిలిచిపోయిన భవనాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. గోనబావి, మడకశిర, రొద్దం, పులివెందుల సహా పలు ప్రాంతాల్లో ఉన్న గురుకులాల పనులు పున:ప్రారంభించామని, త్వరలోనే వాటిని పూర్తి చేసి బీసీ బిడ్డలకు అంకితం చేస్తామని తెలిపారు.



**బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి**

బీసీ హాస్టళ్లలో 90,676 మంది విద్యార్థులు చదువుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హాస్టళ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సవిత తెలిపారు. సీఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ ద్వారా హాస్టళ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న హాస్టళ్లను వేరే భవనాల్లోకి షిఫ్ట్ చేశామన్నారు. మరికొన్నింటిని గుర్తించామని, వాటిని కూడా త్వరలో షిఫ్ట్ చేస్తామని తెలిపారు. హాస్టళ్లలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు, దోమ తెరలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ విధానం ప్రవేశపెట్టి వార్డెన్లు, విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగు పరిచామన్నారు. హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణకు 1,291 మంది పారిశుధ్య సిబ్బందిని, 142 మంది కుక్, కమాటీలను నియమించామని తెలిపారు. 2026-27 బడ్జెట్ లో హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు కేటాయించామన్నారు. 2019-24 మధ్య ఆనాటి ప్రభుత్వం హాస్టళ్ల కనీస మరమ్మతులకు, వసతులకు నిధులు కూడా కల్పించలేదని మంత్రి సవిత తెలిపారు.

**ఎంజేపీలకు రూ.80 కోట్లు కేటాయింపు**

రూ.9.75 కోట్లతో భీమిలి బీసీ గురుకుల పాఠశాలకు అదనపు భవనం నిర్మిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ భవనానికి సంబంధించి అంచనాలు కూడా ఇప్పటికే రూపొందించామని, అనుమతులు రాగానే నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో భీమిలి ఎంజేపీ సహా 70నుంచి 80 శాతంమేర అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజేపీ భవనాల నిర్మాణాల పూర్తికి కూటమి ప్రభుత్వం రూ.80 కోట్లు కేటాయించిందన్నారు. ఆరు నెలల్లో ఈ ఎంజేపీ భవనాలను బీసీ బిడ్డలకు అంకితం చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

## బాధ్యులపై కఠిన చర్యలు

**- ఏతా కుటుంబం ఆత్మహత్యాయత్నం ఘటనపై డిప్యూటీ సీఎం పవన్**

**- గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశం**



అమరావతి, పిఠాపురం (చైతన్య రథం): రాజమహేంద్రవరం సమీపంలో పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ నూకరాజు కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. గల్లంతైన వారిని గుర్తించి, రక్షించేందుకు యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్ బృందాల సేవలను వినియోగించాలని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి తూర్పు గోదావరి, కాకినాడ జిల్లాల ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. ఏతా కుటుంబంతో సహా ఆత్మహత్యాయత్నానికి దారి తీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, ఇందులో ఎవరైనా బాధ్యులుగా తేలితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంనుంచి బయటపడిన నూకరాజు మనుమడి ఆరోగ్య పరిస్థితి వివరాలను కూడా పవన్ అడిగి తెలుసుకున్నారు. బాలుడికి అవసరమైన వైద్య సాయం అందించి పూర్తిస్థాయిలో కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందని, క్షణికావేశం, మానసిక ఒత్తిడికిలోనై ఎవరూ ప్రాణాలు తీసుకునే నిర్ణయాలు తీసుకోవద్దని పవన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెదిరింపులు, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు తక్షణమే పోలీసులు, సంబంధిత అధికారులను సంప్రదించి చట్టపరమైన సహాయం పొందాలన్నారు. ప్రాణం అమూల్యమైందని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.


**ఏతా కుటుంబం ఆత్మహత్యాయత్నం**

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. నగరంలోని రోడ్డు కమ్ రైలు వంతెన పైనుంచి ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పిఠాపురానికి చెందిన ఏతా కుటుంబం గోదావరిలోకి దూకింది. ఏతా నూకరాజు, ఆయన భార్య, కుమార్తె, మనవడు నీటిలోకి దూకారు. ఈత రావడంతో ఏతా మనవడు ప్రాణాలతో బయటపడగా.. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మిగతా వారి కోసం పోలీసులు, అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. పిఠాపురంలో పంచాయతీరాజ్ ఏఈగా నూకరాజు పనిచేస్తున్నారు. ఈ ఘటనకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

చైతన్యరథం

# వేగంగా అమరావతి నిర్మాణం

- ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టులు 119
- 97 పనులు ప్రారంభం.. 4 ప్రాజెక్టులు పూర్తి
- అమరావతికి రూ.41,187.70 కోట్ల రుణ సమీకరణ
- ఇప్పటివరకు రూ.12,731.13 కోట్లు ఖర్చు
- 30,173మంది రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు
- శాసన సభలో మున్సిపల్ మంత్రి నారాయణ సమాధానం



అమరావతి (చైతన్య రథం): అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభం అనంతరం వివిధ ప్రాజెక్టుల పురోగతి, నిధుల సమీకరణ, వ్యయం, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు, రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ అసెంబ్లీలో కీలక వివరాలను వెల్లడించారు. శాసనసభ్యులు శ్రావణ్‌కుమార్, బుచ్చయ్య చౌదరి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. అమరావతి క్యాపిటల్ సిటీలో ఇప్పటివరకు 119 ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టులు ప్రతిపాదించామని మంత్రి తెలిపారు. వీటిలో 113 ప్రాజెక్టులకు లెటర్ ఆఫ్ అప్రూవల్ జారీ చేశామన్నారు. మొత్తం 97 ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని, వాటిలో 4 ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తయ్యాయని, మరో 93 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని వివరించారు.

అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధుల సమీకరణపై మంత్రి మాట్లాడుతూ.. వరల్డ్ బ్యాంక్, హడ్కో, నాబార్డ్, ఎన్ఏబీఎఫ్ఐడీ, ఏపీపీఎఫ్‌సీ తదితర సంస్థల ద్వారా మొత్తం రూ.41,187.70 కోట్ల రుణం సమకూర్చుకున్నామని తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు రూ.12,731.13 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అమరావతిలో చేపడుతున్న మొత్తం 119 పనులకు సుమారు రూ.66,802 కోట్ల వ్యయమవుతుందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న 103 పనులకు రూ.58,093 కోట్ల వ్యయం అవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అమరావతి నిర్మాణ పనులను నిలిపివేయడం వల్ల నిర్మాణ వ్యయం దాదాపు 25 శాతం పెరిగిందని మంత్రి వివరించారు.

### రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు

ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతుల నుంచి సమీకరించిన భూమికి సంబంధించి 98 శాతంమేర రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని మంత్రి నారాయణ తెలిపారు. మొత్తం 30,173 మంది రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించడం పూర్తయిందని, ప్రస్తుతం వాటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే 2014 సంవత్సరం నుంచి ఇప్పటివరకు రైతులకు రూ.2,248.02 కోట్ల మేర కౌలు చెల్లించామని మంత్రి వెల్లడించారు.

### 29 రాజధాని గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతులు

అమరావతిలోని 29 రాజధాని గ్రామాలను క్యాపిటల్ సిటీలోని ఇతర ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు. ఈ మేరకు రూ.904 కోట్లతో 29 గ్రామాల్లో రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా తదితర మౌలిక వసతులు కల్పించనున్నట్లు వివరించారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులను రాజధాని నగర ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ పనులకు సంబంధించిన టెండర్లను ఆగస్టు 27న ఖరారు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులను వేగంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు.

### ఆర్‌అండ్‌బీ రోడ్ల పనులు వేగవంతం

రాజధాని గ్రామాల్లో ఆర్‌అండ్‌బీ పరిధిలోని కొన్ని రోడ్ల పనులు కొంత ఆలస్యమైన మాట వాస్తవమేనని మంత్రి నారాయణ అన్నారు. ఈ అంశంపై ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి, సంబంధిత అధికారులతో చర్చించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఆర్‌అండ్‌బీ రోడ్ల పనులను వేగవంతం చేశామని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, రాజధాని గ్రామాల్లో సమగ్ర మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# రానున్న మూడేళ్లలో గోదావరి డెల్టా ఆధునీకరణ పూర్తి

- మే 2027 నాటికి శంకరగుప్తం డ్రైన్ పనులు పూర్తి
- అసెంబ్లీలో జలవనరుల మంత్రి రామానాయుడు సమాధానం

అమరావతి (చైతన్య రథం): రానున్న మూడేళ్లలో అంటే 2029 నాటికల్లా గోదావరి డెల్టా ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామని జలవనరుల మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. సోమవారం శాసనసభలో యనమదురు డ్రెయిన్ ఆధునీకరణ, కేశనపల్లి కెనాల్ ప్రాజెక్టు స్థితిపై సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు. గోదావరి డెల్టాలోని కాల్వలు, డ్రెయిన్ల ఆధునీకరణకు రూ.14 కోట్లు కేటాయించి లైడార్ సర్వే పూర్తి చేశామన్నారు.

డీపీఆర్ కూడా తయారు చేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులతో చంద్రబాబు ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేసినట్టు చెప్పారు. 36 ప్రాధాన్యత ప్రాజెక్టుల్లో గోదావరి డెల్టా ఆధునీకరణ ఉందన్నారు. 2019-24 మధ్యకాలంలో అప్పటి ప్రభుత్వం ఓ అండ్ ఎం కు నిధులు కేటాయించనందువల్లే గోదావరి డెల్టా విధ్వంసానికి గురైందని దుయ్యబట్టారు. డీసిల్టింగ్, లాకులు, షట్టర్లు, రోప్స్ తదితర మరమ్మత్తులవైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ రెండేళ్లలో ఓఅండ్ఎం కింద రూ.1100 కోట్లు పైగా నిధులు కేటాయించామన్నారు.

### గోదావరి పశ్చిమ డెల్టాలో యనమదురు డ్రెయిన్ ముఖ్యం

23వేల క్యూసెక్కుల సామర్ధ్యమున్న యనమదురు డ్రెయిన్‌కు, సామర్ధ్యానికి మించి వరద వస్తోంది. యనమదురు డ్రెయిన్ సామర్ధ్యాన్ని 30వేల క్యూసెక్కులకు పెంచడం, శిధిలావస్థకు చేరిన ఇన్లెట్‌లను పునర్నిర్మించేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి వివరించారు. యనమదురు డ్రెయిన్‌లో 86 ఇన్‌లెట్లకుగానూ 70 ఇన్‌లెట్లు శిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు విడతల్లో రూ.3.2 కోట్లు కేటాయించి, 10 ఇన్లెట్ల పునర్నిర్మిస్తున్నామన్నారు. యనమదురు డ్రెయిన్ ఉప్పుటేరు ద్వారా సముద్రంలో కలుస్తున్నందున, ఉప్పుటేరును కూడా అభివృద్ధి చేయనున్నామన్నారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో 2686 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరందించేందుకు, కేసనపల్లి కెనాల్ ప్రాజెక్ట్‌కు అంచనాలు తయారు చేస్తున్నట్టు రామానాయుడు చెప్పారు. కొబ్బరి పంట ఆధారిత గ్రామాల్లోకి సముద్రపునీరు చొచ్చుకు వస్తోందన్నారు. ప్రత్యామ్నాయంగా ఆయా గ్రామాలకు మంచినీరందించాలనే ఉద్దేశ్యంతో రూ.50 కోట్లతో కేసనపల్లి కెనాల్ ప్రాజెక్టును ప్రతిపాదించినట్లు వివరించారు.

2017-18 గత టీడీపీ పాలనలో జరిగిన డ్రెడ్జింగ్ పనులువినా, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రూపాయి పని కూడా



జరుగలేదని విమర్శించారు. డ్రెయిన్ ద్వారా సముద్రపు నీరు రావడంతో వేలాది ఎకరాల్లో రైతులు కొబ్బరి పంట నష్టపోయారని ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను రైతులు, నాయకులు నా దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇరిగేషన్ నిపుణులతో ప్రత్యక్షంగా పరిశీలించి, మరో రెండుసార్లు సమీక్షలు జరిపి రూ.21 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల కృషితో ఆర్థిక శాఖ నుండి నిధులు సాధించి, పనులు చేపట్టామన్నారు. శంఖరగుప్తం డ్రెయిన్ పనులు 25 శాతం పూర్తవ్వగా, వచ్చే మే నాటికి పనులు పూర్తి చేస్తామని రామానాయుడు స్పష్టం చేశారు.





అసెంబ్లీ భవనంలోని బీఏసీ హాల్లో సోమవారం కౌన్సిల్ బీఏసీ సమావేశం చైర్మన్ కె.మోషేన్ రాజు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర తదితరులు..

# భవన నిర్మాణ కార్మికులకు భరోసా

- గత ప్రభుత్వంలో నిలిచిపోయిన సంక్షేమ పథకాలకు పునరుజ్జీవం
- 'మన మిత్ర' యాప్ ద్వారా కార్మికుల నమోదుకు అవకాశం
- అసెంబ్లీలో మంత్రి వాసంశెట్టి సుభాష్ వివరణ



అమరావతి (చైతన్య రథం): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తోందని రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంఖ్య ఎందుకు పెరగడం లేదన్న అంశంపై శాసనసభలో మంత్రి వివరణ ఇచ్చారు. 2018-19 నాటికి రాష్ట్రంలో సుమారు 15 లక్షలమంది భవన నిర్మాణ కార్మికులున్నారని మంత్రి తెలిపారు. అయితే గత ప్రభుత్వ హయాంలో 1214 మెమో ద్వారా భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాలను రద్దు చేయడంతో నమోదు ప్రక్రియ ఒక్కసారిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. 2024లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరించి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో గత రెండు నెలల్లోనే 6,777 మంది కార్మికులు కొత్తగా నమోదు చేసుకున్నారని వెల్లడించారు.

భవన నిర్మాణ కార్మికులు అంటే కేవలం నిర్మాణ రంగంలో పనిచేసేవారే కాదని మంత్రి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణ పనుల్లో 90 రోజులకు పైగా పనిచేసే కార్మికులు కూడా నమోదు చేసుకునేందుకు అర్హులని, అలాగే మైనింగ్ రంగంలో పనిచేసే కార్మికులు కూడా భవన నిర్మాణ కార్మికుల పరిధిలోకి వస్తారని వివరించారు. అర్హులైన కార్మికులు సులభంగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం 'మన మిత్ర' యాప్ ద్వారా కూడా అవకాశం కల్పించిందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల నుంచి వసూలు చేసే సెస్ మొత్తంలో 10 శాతం నిధులను స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు ఖర్చు చేయాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు. అయితే 2019-24 మధ్య వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సెస్‌లో 10 శాతం నిధులను స్కిల్ డెవలప్‌మెంట్‌కు ఖర్చు చేయకపోగా, ఆ నిధులను ఇతర అవసరాలకు మళ్లించిందని అసెంబ్లీ వేదికగా మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. కార్మికుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే.. కూటమి ప్రభుత్వం తిరిగి సంక్షేమ పథకాలను పట్టాలెక్కించి, అర్హులైన ప్రతి కార్మికుడికి ప్రయోజనం అందేలా చర్యలు చేపడుతోందని మంత్రి వాసంశెట్టి స్పష్టం చేశారు.

# సభ దృష్టికి ప్రజా సమస్యలు

- అసెంబ్లీ సమయాన్ని సద్వినియోగం చేద్దాం
- చర్చల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి
- డిప్యూటీ సీఎం పవన్ సూచనలు అనుసరించాలి
- జనసేన లెజిస్లేచర్ భేటీలో మంత్రి నాదెండ్ల దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): 'అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల తరపున జనసేన బలమైన గొంతు వినిపించాలి. అసెంబ్లీ జరిగే ప్రతి నిమిషం విలువైనదే. ప్రజలకు సంబంధించిన సమస్యలను, ఇబ్బందులను ప్రజాప్రతినిధులుగా బాధ్యతగా సభ ముందుకు తీసుకురావాలి. వివిధ అంశాలపై జరిగే చర్చల్లో జనసేన ప్రజాప్రతినిధులంతా పాల్గొనాల'ని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మంత్రి, జనసేన లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ లీడర్ నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర జ్వరం ఉండటం మూలంగా సభకు హాజరు కాలేకపోతున్నారని తెలిపారు. డిప్యూటీ సీఎం అందించే సూచనలు అనుసరిస్తూ సభా కార్యక్రమాలలో పాలుపంచుకుందామన్నారు. శాసనసభ వర్షకాల సమావేశాలు సోమవారం మొదలైన సందర్భంగా సభలో జనసేన పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, సభ్యులు వ్యవహరించాల్సిన తీరుపై జనసేన లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ నాగబాబుతో కలిసి మనోహర్ సోమవారం అసెంబ్లీలోని జేఎల్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ "ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కారం దొరుకుతుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకంలో సభలో జనసేన సభ్యులందరం హుందాగా, క్రమశిక్షణగా నడుచుకోవాలి. చర్చ సందర్భంగా ప్రతి విషయంమీద లోతుగా అధ్యయనం చేసి సభలో మాట్లాడాలి. అలాగే నియోజకవర్గాల్లోని ప్రధాన సమస్యలను పరిష్కరించేలా ప్రజల గళం కావాలి. రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంపై ఉండే అవకాశం కనిపిస్తోంది. నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య, సాగునీటి సమస్యలను సభలో చర్చించేందుకు సమాయత్తం కావాలి. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా పనిచేయాలి. వివిధ కీలక అంశాలమీద సభలో జరిగే చర్చలో జనసేన పార్టీకి కేటాయించే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మండలి సమావేశాలకు వైసీపీ వచ్చినా, సభను సజావుగా జరగకుండా అడ్డుపడటమే వారి ఉద్దేశంగా కనిపిస్తోంది. అక్కడ కూడా ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. అన్ని చర్చల్లో పాల్గొవాలి. శాసనసభ, మండలి జరిగే అన్ని రోజుల్లో జీరో అవర్‌నుంచి ప్రశ్నోత్తరాలకు, చర్చలకు జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందుబాటులో ఉండాలి" అని సూచించారు. సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## గిరిజనులను భయపెట్టేందుకు

# ప్రతిపక్షం అబద్ధపు ప్రచారం

- 1/70 చట్టం రద్దు చేస్తామనడం పూర్తిగా అవాస్తవం
- గిరిజనుల భూములను కాపాడటం ప్రభుత్వ బాధ్యత
- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టీకరణ




అమరావతి (చైతన్య రథం): గిరిజనుల భూముల రక్షణకు కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. 1/70 చట్టాన్ని రద్దు చేస్తామంటూ ప్రతిపక్షం చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తెలిపారు. గిరిజనులను మభ్యపెట్టి, భయపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి మాట్లాడుతూ.. గిరిజనుల భూ సంరక్షణ కోసం అమల్లో ఉన్న 1/70 చట్టాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. గిరిజనులు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, వారి భూములకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అసెంబ్లీలో గిరిజనుల సమస్యలపై ప్రశ్నలు వేసి, సమాధానాలు వినేందుకు సభకు రాకుండా బయట గిరిజనులను రెచ్చగొట్టడం ఎంతవరకు సమంజసమని మంత్రి ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సూచించారు. మెగా డిఎస్సీపై ర్యాలీలు చేస్తున్న గొడ్డలి పార్టీ నాయకులు ముందుగా తమ గత పాలనను గుర్తు చేసుకోవాలని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పడం చిన్నపిల్లలకు చాక్లెట్ ఇవ్వకపోతే మారాం చేసినట్టుగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వైసీపీ అధినేత జగన్‌కు హితవు పలికారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని మంత్రి ఆరోపించారు. ఐటీడీఏలను నిర్వీర్యం చేయడంతోపాటు గిరిజనుల కోసం అమలవుతున్న 18 పథకాలను నిలిపివేశారని విమర్శించారు. "గురివింద గింజ తన కింద నలుపు ఎరుగదన్నట్టు వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారు" అని మంత్రి వ్యాఖ్యానించారు. గిరిజనుల సంక్షేమం గురించి మాట్లాడే ముందు గత ప్రభుత్వ హయాంలో గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు.

జీవో నెం.3 విషయంలో కూడా వైసీపీ వైఖరిపై మంత్రి ప్రశ్నలు సంధించారు. జీవో నెం.3 రద్దయిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఏంచేశారని ప్రశ్నించారు. గిరిజన ఉద్యోగ, విద్యా హక్కులపై అప్పటి ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజలు మరచిపోలేదన్నారు. జీవో నెం.3 అయినా, డీఎస్సీ అయినా, గిరిజనుల సమస్య ఏదైనా గొడ్డలి పార్టీ ఆలస్యంగానే స్పందిస్తుందని మంత్రి విమర్శించారు.

సమస్యలు వచ్చినప్పుడు ముందుండి పరిష్కారం కోసం పనిచేయాల్సిన ప్రతిపక్షం.. రాజకీయ ప్రయోజనాల కోసం గిరిజనులను రెచ్చగొట్టడం సరికాదన్నారు. ప్రతిపక్ష నేత ఎక్కడ ఉన్నారో కూడా ఎవరికీ తెలియని పరిస్థితి ఉందని, "ఆయన తాడేపల్లిలో ఉంటాడో.. బెంగళూరులో ఉంటాడో ఎవరికీ తెలియదు" అని మంత్రి ఎద్దేవా చేశారు. గిరిజనుల భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు. గిరిజనులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని నమ్మకుండా ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని కోరారు.

# అభివృద్ధిని ఓర్వలేక జగన్ బురద రాజకీయాలు

- వైసీపీ ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు
- 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసిన కూటమిపై విమర్శలా?
- రాష్ట్రాన్ని విధ్వంసం వైపు తీసుకెళ్లాలని జగన్ చూస్తున్నారు
- ఏడోసారి కూడా అసెంబ్లీకి గైర్హాజరు...
- ప్రజా సమస్యలపై చర్చకు దూరం
- పులివెందుల ఎమ్మెల్యేగా కూడా జగన్ విఫలం
- ఆగస్టు 15న జాతీయ జెండా ఎందుకు ఎగురవేయలేదో సమాధానం చెప్పాలి
- అసెంబ్లీ మీడియా పాయింట్‌లో జనసేన ఎమ్మెల్యేలు పంతం, పత్సమట్ల




అమరావతి (చైతన్య రథం): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్రం పట్ల బాధ్యత లేదు కాబట్టే వరుసగా ఏడోసారి అసెంబ్లీకి గైర్హాజరయ్యా రని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష హోదా కల్పిస్తేనే అసెంబ్లీకి వస్తానని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కేటాయించే సమయంతో సమానంగా తనకూ సమయం కేటాయిస్తేనే సభకు హాజరవుతానని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతిపక్ష హోదా అనేది ప్రభుత్వం ఇచ్చేది కాదని, ప్రజలు ఇచ్చిన తీర్పు, శాసనసభలో పార్టీల బలాబలాల ఆధారంగా నిర్ణయించే అంశమన్నారు. ముఖ్యమంత్రిగా ఐదేళ్లు పనిచేసిన వ్యక్తికి ఈ విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నాయకుడు.. అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లాంటి బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలిసి సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో పంతం మాట్లాడారు. "గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల విషయంలో తగిన ప్రాధాన్యం ఇవ్వలేదు. ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో ఒక్కసారీ డీఎస్సీ నిర్వహించ లేదు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించి 16 వేలమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే విమర్శలు చేయడం సరికాదు" అని వైసీపీపై ధ్వజమెత్తారు.

**శవం ఉందంటే ఎగురుకుంటూ వెళ్తాడు**

"జగన్‌కు దేశమంటే భక్తి, గౌరవం లేవు. అందుకే ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేసి వందనం చేయలేదు. శవాలు కనిపించినా, నేరాలు చేసే వారు జైల్లో కూర్చొన్న బెంగళూరునుంచి ఎగురుకుంటూ వెళ్లే జగన్‌కు దేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా వందనం చేయాలని ఎందుకు అనిపించ లేదు. జగన్‌లాంటోళ్లకు దేశంలో ఉండే హక్కు లేదు. దళితులపై దాడి చేసిన వారన్నా... బైక్ యాక్సిడెంట్ చేసి ప్రజల ప్రాణాలు తీసిన వారన్నా, యాక్సిడెంట్ కేసుల్ని తప్పుదోవ పట్టించిన వారన్నా ఎక్కడిలేని ప్రేమ చూపించే జగన్‌కి అసెంబ్లీకి రావడానికి కుదరడం లేదా? కనీసం ప్రజా ప్రతినిధిగా కూడా కొనసాగే అర్హత లేదు. ఇలాంటి వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశాడా? అనే అనుమానం ప్రజలకు వస్తోందన్నారు.

**అభివృద్ధిని చూసి ఓర్వలేని నైజం జగన్ రెడ్డిది: పత్సమట్ల ధర్మరాజు**

ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ... "ఏడోసారి అసెంబ్లీ సమావేశాలకు పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ డుమ్మా కొట్టారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ఆయన సమావేశాలకు దూరంగా ఉన్నారు. విధ్వంసంనుంచి వికాసంవైపు రాష్ట్రం పయనిస్తున్న సమయంలో, ఆ అభివృద్ధిని ఓర్వలేక మళ్లీ రాష్ట్రాన్ని విధ్వంసం వైపు మళ్లించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు.

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై నిర్మాణాత్మక సూచనలు చేయాల్సింది పోయి బురదజల్లే రాజకీయాలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తే దానిపై అవాకులు చవాకులు పేలడం, భావితరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులను చులకనగా మాట్లాడం సరికాదు" అని హితవు పలికారు.

# మత్స్యకారుల గల్లంతుపై డిప్యూటీ సీఎం ఆరా

- ముమ్మర గాలింపునకు ఆదేశాలు
- మత్స్యకారుల ప్రాణాల భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని సూచన

అమరావతి (చైతన్య రథం): డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలంలోని ఓడలరేవుకు చెందిన మత్స్యకారుల బోటు సముద్రంలో గల్లంతైన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. బోటులోవున్న ఏడుగురు మత్స్యకారుల క్షేమంపై ఆరా తీసిన డిప్యూటీ సీఎం.. వారి ఆచూకీకి చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 3న ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌నుంచి బయలుదేరిన బోటు ఆగస్టు 13నాటికి చేరుకోవాల్సి ఉండగా, ఇప్పటివరకు బోటు ఆచూకీ లభించలేదు. ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలనుంచి డిప్యూటీ సీఎం పవన్ వివరాలు తెలుసుకున్నారు. గల్లంతైన బోటు కోసం ఇప్పటికే మెరైన్ పోలీసు, ఇండియన్ కోస్ట్ గార్డ్ సహకారంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలీసు, రెవెన్యూ, మత్స్యశాఖలతోపాటు జిల్లా యంత్రాంగాన్ని పూర్తిగా అప్రమత్తం చేసినట్టు తెలిపారు. మత్స్యకారుల ప్రాణల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సూచించారు. గల్లంతైన మత్స్యకారుల కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు.



### కోస్ట్ గార్డ్‌ను సమన్వయం చేసుకోండి: మంత్రి అచ్చెన్న

మత్స్యకారులు సముద్రంలో గల్లంతైన ఘటనపై వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించారు. మత్స్యకారుల ఆచూకీని వీలైనంత త్వరగా గుర్తించేందుకు భారత తీర రక్షక దళంతో సమన్వయం చేసుకుని గాలింపు, రక్షణ చర్యలను ముమ్మరం చేయాలని మత్స్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. పడవలో 15 రోజులకు సరిపడా ఆహార సామగ్రి, 1,000 లీటర్ల డీజిల్ ఉన్నట్టు తెలిపారు. మత్స్యకారులు విశాఖపట్నం -పారాదీప్ తీరప్రాంతం వైపు చేపల వేటకు వెళ్లినట్టు భావిస్తున్న నేపథ్యంలో ఆ మార్గంలో గాలింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. పడవలో యజమాని కమ్ డ్రైవర్ కోపనాతి రామకృష్ణ వర్మ, సంగాని తాతారావు, కటాడి సతీష్, సంతారావు, కొల్లాటి శ్రీనుతోపాటు మరో ఇద్దరు మత్స్యకారులు కలిపి మొత్తం ఏడుగురు ఉన్నారని అధికారులు తెలిపారు.

ఈ ఘటనపై భారత తీర రక్షక దళానికి ఇప్పటికే సమాచారం అందించిన నేపథ్యంలో గాలింపు, రెస్క్యూ ఆపరేషన్‌ను మరింత వేగవంతం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. విశాఖపట్నం నుంచి పారాదీప్ వరకు తీరప్రాంతంలో సంబంధిత యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ పడవ ఆచూకీ కోసం అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను వినియోగించాలని ఆదేశించారు. ఏడుగురు మత్స్యకారులను క్షేమంగా తిరిగి తీసుకురావడమే మన ప్రథమ ప్రాధాన్యం. గాలింపు చర్యల్లో ఎలాంటి జాప్యానికి తావివ్వొద్దు. కోస్ట్ గార్డ్‌తో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పడవ ఆచూకీని వీలైనంత త్వరగా గుర్తించాలి. అవసరమైన అన్ని వనరులను వినియోగించి గాలింపు, రక్షణ చర్యలను ముమ్మరం చేయాలి అని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. గాలింపు చర్యల పురోగతిని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని, మత్స్యకారుల కుటుంబ సభ్యులకు కూడా తాజా సమాచారాన్ని అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. గల్లంతైన మత్స్యకారులు క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించిన మంత్రి, వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# విద్యార్థి మృతిపై మంత్రి అచ్చెన్న సీరియస్

### సమగ్ర విచారణకు కలెక్టర్‌కు ఆదేశాలు



కోటబొమ్మాళి (చైతన్య రథం): కోటబొమ్మాళి మండలం కురుడు బీసీ వసతి గృహంలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి ముద్దాడ దుర్గాప్రసాద్ చెరువులో పడి మృతి చెందిన ఘటనపై వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, పూర్తి వివరాలతో నివేదిక అందజేయాలని బీసీ సంక్షేమ శాఖ అధికారికి ఆదేశించారు. విద్యార్థి మృతి విషయం తెలుసుకున్న మంత్రి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఎలా చోటుచేసుకుంది? విద్యార్థి చెరువు వద్దకు వెళ్లిన పరిస్థితులు తదితర అంశాలపై క్షుణ్ణంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. చిన్నారి మృతి తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల భద్రత విషయంలో అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థుల సంరక్షణలో ఏవైనా లోపాలు, నిర్లక్ష్యం ఉన్నట్టు విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థుల రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, భద్రతా ప్రమాణాల అమలును అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

# రెండు దశాబ్దాల నిరీక్షణకు తెర

### మంత్రి నారా లోకేష్ చొరవతో త్వరలో యర్రబాలెం అసైన్డ్ భూములకు మోక్షం




మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి– తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి యర్రబాలెం అసైన్డ్ భూ యజమానులు రెండు దశాబ్దాల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడనుంది. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో అసైన్డ్ భూమి లబ్ధిదారులకు ఊర ట కలగనుంది. ఈ మేరకు డిప్యూటీ కలెక్టర్ ఈ నెల 12వ తేదీన సీఆర్‌డీఏ కమిషనర్‌కు లేఖ కూడా రాశారు. మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం గ్రామంలోని సర్వే నంబరు 774లోని 30.72 ఎకరాల భూములు ఆర్‌ఎస్‌ఆర్ ప్రకారం చెరువు పోరంబోకు భూమిగా నమోదయి ఉంది. అయితే 1924 – 1926 మధ్య అసైన్డ్ మెంట్ చేశారు. పది సంవత్సరాలు పాటు భూములను యజమానులు విక్రయించరా దని కండీషన్ పట్టాలు ఇచ్చారు. 1936 నుంచి వ్యవసాయ భూములుగా రిజిస్ట్రేషన్‌లు జరిగాయి. ఈ నేపథ్యంలో గత 2007లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రిగా కొనసాగిన వైఎస్ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అసైన్డ్ భూములలో భాగంగా ఎర్రబాలెంలోని సర్వే నంబర్ 774కు కూడా ఆ జాబితాలో చేర్చుతూ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటి నుంచి ఆ భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. అయితే అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా సర్వే నెంబర్ 774లోని భూములను కూడా సీఆర్‌డీఏకు అప్పగించారు. ఎంతోమంది పేదలు అప్పటికే ఆ భూములను కొనుగోలు చేసి ఇళ్ల నిర్మాణాలను చేపట్టగా, మరి కొందరు భవిష్యత్తులో ఇళ్లు నిర్మించేందుకు స్థలాలను ఖాళీగానే ఉంచారు. అయితే ఆ భూముల రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయినా కొనుగోలు, అమ్మకాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమ లో ప్రభుత్వం తాగునీటి పైపు లైన్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు , విద్యుత్ సదుపాయం కూడా కల్పించారు. ఇంటి పన్నులు కూడా చెల్లిస్తున్నారు. నిషేధిత 22ఏ భూముల జాబితా నుంచి తొలగించి పూర్తి హక్కులు కల్పించాలని ఇటీవల కొందరు అసైన్డ్ భూముల యజమానులు మంత్రి నారా లోకేష్ ను కలసి విన్నవించారు. స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే అప్పటికే కొన్ని భూముల్లో పలు నివాసగృహాలు ఉండ డంతో ఆర్ వన్ జోన్‌గా ప్రకటించారు. ఈ భూముల్లో 50 మీట ర్ల వెడల్పుతో ఎన్3బీ రహదారి నిర్మాణం చేపట్టారు. సుమారు 40 మంది ప్లాట్ల యజమానులు భూములు కోల్పోతున్నారు. అయితే సీఆర్డీఏ వారు ప్లాటుకు ప్లాటు కేటాయించడంతో పాటు మిగిలిన భూములను కూడా 22ఏ జాబితా నుంచి తొలగించే విధంగా రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు డిప్యూటీ కలెక్టర్ ఈ నెల 12వ తేదీన సీఆర్‌డీఏ కమిషనర్‌కు లేఖ కూడా రాశారు. వీలైనంత త్వరలోనే యర్రబాలెం అసైన్డ్ భూ యజమానుల రెండు దశాబ్దాల సమస్య పరిష్కారం కానుంది.

# క్రోచెట్ లేస్ కళకు కొత్త వెలుగు

### డిప్యూటీ సీఎం చొరవతో మరో 552మంది కళాకారులకు కళ్లజోళ్లు

అమరావతి (చైతన్య రథం): ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో హస్తకళాకారుల జీవితాల్లో ఆరోగ్య వెలుగులు నింపే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పది రోజుల క్రితం నరసాపురం ఇంటర్నేషనల్ లేస్ సెంటర్‌లో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో దృష్టి లోపాలు గుర్తించిన 552మంది క్రోచెట్ లేస్ కళాకారులకు సోమవారం ఉచిత కళ్లద్దాలు అందజేశారు. ఈనెల 9న నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో 700మంది కళాకారులకు కంప్యూటరైజ్డ్ పవర్ టెస్టులు, కంటి ఒత్తిడి పరీక్షలు, రెటీనా స్కానింగ్, స్లిట్ ల్యాంప్ పరీక్షలు నిర్వహించి కంటి ఆరోగ్యాన్ని అంచనా వేశారు. నాటి పరీక్షల్లో 552 మందికి కళ్లద్దాలు అవసరమని నిర్ధారణ కావడంతో, అక్కడే ఫ్రేములు తయారు చేసి ఉచితంగా అందించే ఏర్పాటును డిప్యూటీ సీఎం చేశారు. శిబిరంలోనే కళాకారులు తమకు నచ్చిన ఫ్రేమ్‌లను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించారు. పది రోజుల్లో అవసరం ఉన్న ప్రతి కళాకారుడికీ ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. ఇదే శిబిరంలో 45మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు చేయాలని వైద్యులు సూచించగా, మరుసటి రోజే 12మందికి కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు పూర్తి చేయించిన విషయం విధితమే. తదుపరి ఆచంట, అత్తిలి తదితర గ్రామాల్లో నేత్ర వైద్య శిబిరాలు పూర్తవగా, డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి వారికి తదుపరి చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.






## ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా

# ఎమ్మెల్సీ నాగబాబు నియామకం



- **క్యాబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**
- **త్వరలో నియామక బాధ్యతలు చేపట్టనున్న నాగబాబు**

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో పచ్చదనం, అటవీ విస్తీర్ణం, పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రిచ్‌మెంట్ (ఏపీ గ్రీన్)' ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు)ని నామినేట్ చేస్తూ రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ జీవో జారీ చేసింది. ఈ నియామకంతోపాటు, ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా నాగేంద్రరావుకి క్యాబినెట్ హోదా కల్పిస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

2047నాటికి 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం

ఆంధ్రప్రదేశ్‌లో అటవీ పరిరక్షణ, పచ్చదనం పెంపు కలిపి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 50 శాతానికి పెంచడం ఏపీ గ్రీన్ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని 2047నాటికి సాధించే దిశగా ఏపీ గ్రీన్ పనిచేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేయడానికి ఏపీ గ్రీన్ గవర్నింగ్ బోర్డు, ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు జిల్లాస్థాయిలో పాలక మండళ్లను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. ఏపీ గ్రీన్ లక్ష్యాలు, కార్యక్రమాల అమలులో వివిధ శాఖలు, జిల్లాస్థాయి సంస్థల మధ్య సమన్వయం సాధించడం, కార్యక్రమాల అమలును వేగవంతం చేయడం, వాటి పురోగతిని పర్యవేక్షించడంవంటి కీలక బాధ్యతలను ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా నాగబాబు నిర్వహించనున్నారు. ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే పచ్చదనం పెంపు, పునర్వనీకరణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు జిల్లాస్థాయి వ్యవస్థలను అనుసంధానిస్తూ సమర్థవంతమైన అమలు వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ నియామకం కీలకంగా నిలవనుంది. రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ సమతుల్యతను కాపాడటం, అడవులు, చెట్ల విస్తీర్ణాన్ని పెంచడం, పునర్వనీకరణ కార్యక్రమాలను విస్తృతస్థాయిలో చేపట్టడం వంటి అంశాలకు ఏపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదనడానికి ఏపీ గ్రీన్ ఏర్పాటు, దాని ఎగ్జిక్యూటివ్ కమిటీకి చైర్‌పర్సన్ నియామకం నిదర్శనంగా నిలుస్తుంది. నాగబాబు నాయకత్వంలో ఏపీ గ్రీన్ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతాయని, "పచ్చని ఆంధ్రప్రదేశ్ –ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్" లక్ష్య సాధనకు ఈ వ్యవస్థ దోహదపడుతుందని కూటమి భాగస్వామ్య పార్టీల నుండి ఆశాభావం వ్యక్తమవుతోంది.

# పెద్దిరెడ్డి అనుచరుల భూకబ్జాపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- **గ్రామకంఠం, ప్రభుత్వ స్థలాల దందా..**
- **వీఆర్వో సహకారంతో అక్రమ రిజిస్ట్రేషన్లు**
- **వైన్ షాప్ లైసెన్స్ పేరుతో రూ.3 కోట్ల మోసం**
- **వీఆర్వో అండతో నకిలీ పట్టాలు..**
- **41 ఏళ్లుగా సాగులోవున్న భూమిపై కబ్జాదారుల కన్ను**
- **బతుకుదెరువు కోసం కువైట్ వెళ్తే భూమి కాజేసిన కబ్జాదారులు**
- **అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**
- **ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన, ఏపీఎస్ఎస్‌డీసీ ఛైర్మన్ మన్నె సుబ్బారెడ్డి**



మంగళగిరి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాలకు చెందిన బాధితులు తమ సమస్యలపై అర్జీలు అందజేసి, న్యాయం చేయాలంటూ నేతలను కోరారు. అన్నమయ్య జిల్లా సదుంకుకు చెందిన చోలేశ్వరనాయుడు అర్జీ ఇస్తూ.. తమ గ్రామ పరిధిలో సర్వే నంబర్లు 495/2, 495/3లలో 1994లో తమ కుటుంబానికి ప్రభుత్వం 1.85 సెంట్లు, 1.69 సెంట్ల డి–పట్టా భూమిని కేటాయించిందని, అప్పటి నుంచి ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో, 2020 జూన్ 6న, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వర్గానికి చెందిన గంగన్న, వేణుగోపాల్ రెడ్డి తదితరులు తమ భూమిలోకి అక్రమంగా చొరబడి కంచెను, సుమారు రూ. 5.50 లక్షల విలువైన దానిమ్మ తోటను ధ్వంసం చేసి నష్టం కలిగించారని ఆరోపించారు. ఈ విషయమై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా వెబ్‌ల్యాండ్‌లో పేర్ల మార్పుపై చర్యలు తీసుకోలేదని, రెవెన్యూ రికార్డులను కూడా తారుమారు చేశారని పేర్కొన్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, బాధ్యులపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం గార్లదిన్నె గ్రామానికి చెందిన కుమ్మరి చంద్రుడు అర్జీ ఇస్తూ.. తమ గ్రామ పరిధిలోని గ్రామకంఠం, ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించి ఇతరులకు విక్రయించడమే కాకుండా, సబ్–రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు కూడా చేయించారని ఆరోపించారు. స్థానిక వీఆర్వో మల్లారెడ్డి ప్రభుత్వ భూముల రికార్డులను పక్కదారి పట్టించి ఈ అక్రమ కబ్జాలు, రిజిస్ట్రేషన్లకు సహకరించారని పేర్కొన్నారు. గ్రామ ప్రజల తరఫున తహశీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్‌లకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా విచారణ గానీ, చర్యలు గానీ తీసుకోలేదని, ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.

గుంటూరుకు చెందిన నల్లూరి వెంకటేశ్వర్లు అర్జీ ఇస్తూ.. గతంలో పల్లపాడు గ్రామంలో రైస్ మిల్లు వ్యాపారం చేసుకునేవారు తాను పిల్లల చదువుల కోసం గత 12 ఏళ్లుగా గుంటూరు ఎస్వీఎన్ కాలనీ 5వ లైన్‌లో నివాసముంటున్నానని తెలిపారు. వంకాయలపాటి రాంబాబు ద్వారా పరిచయమైన శ్రీకంద సాయికిరణ్ వైన్ షాప్, లిక్కర్ షాప్ లైసెన్సులు ఇప్పిస్తానని నమ్మించి, ఉన్నత స్థాయి నేతలకు డబ్బులు ఇవ్వాలని, లైసెన్స్ ఖర్చులు ఉంటాయని చెప్పి తన నుంచి విడతల వారీగా ఆన్‌లైన్‌లో రూ. 3 కోట్లు తీసుకున్నాడని ఆరోపించారు. చాలాకాలం గడిచినా లైసెన్స్ ఇప్పించకపోవడంతో నిలదీయగా, రూ. 1.40 కోట్లు మాత్రమే తిరిగి ఇచ్చి, మిగిలిన రూ. 1.60 కోట్లు ఇవ్వకుండా తప్పించుకుంటున్నాడని పేర్కొన్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం చొప్పారామన్నగూడెం గ్రామానికి చెందిన బొబ్బిలి రాంప్రసాద్ అర్జీ ఇస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 125/1లోని 64 సెంట్ల వ్యవసాయ భూమిని 1985లో తన తండ్రి బొబ్బిలి సమాధానం, నాయనమ్మ బొబ్బిలి నాగమ్మ పేరిట కొనుగోలు చేశారని, 2016లో తండ్రి మరణించాక తానే ఆ భూమిని సాగు చేసుకుంటున్నానని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకం నాయనమ్మ పేరిట ఉండటాన్ని ఆసరాగా చేసుకుని, మేనత్త దత్తత కుమారుడు తానంకి రాజు, అతని ఇద్దరు కుమారులు తమకు తెలియకుండా, కుటుంబ సభ్యుల సంతకాలు లేకుండా దొంగ రిజిస్ట్రేషన్లు సృష్టించారని ఆరోపించారు. స్థానిక వీఆర్‌ఏ సహకారంతో బొబ్బిలి జాన్ పేరిట 20 సెంట్లు, తానంకి రాజు పేరిట 20 సెంట్లు అక్రమంగా పట్టాలు పొందారని పేర్కొన్నారు. 2023 జూన్ 29న తన తల్లి బొబ్బిలి మేరమ్మపై నిందితులు భౌతిక దాడికి పాల్పడగా కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, అప్పటి ఎస్సై హెచ్చరించినా నిందితుల ప్రవర్తనలో మార్పు రాలేదని తెలిపారు. ప్రస్తుతం పంటను నాశనం చేస్తూ, భూమి వద్దకు వస్తే చంపేస్తామని బహిరంగంగా ప్రాణ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. వైఎస్సార్ కడప జిల్లా టి. సుండుపల్లి మండలం బుర్రలదిన్నెపల్లెకు చెందిన కామిని అంజనమ్మ అర్జీ ఇస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 413లోని 2 ఎకరాల 3 సెంట్ల భూమిని 1976లో తన మామగారు కామిని నారాయణకు డీకే పట్టా రూపంలో ప్రభుత్వం మంజూరు చేసిందని, అప్పటి నుంచి మామిడి, కొబ్బరి తోటలు సాగు చేసుకుంటున్నామని తెలిపారు. కుటుంబ పెద్దలు, భర్త మరణించడంతో పిల్లల పోషణ కోసం కువైట్ వెళ్లగా, ఆ సమయాన్ని ఆసరాగా చేసుకుని గ్రామానికి చెందిన కె. శ్రీను సర్వే నంబర్ 413/2లో 1.66 సెంట్లకు నకిలీ డి–ఫారం, నకిలీ పాస్‌పుస్తకాలు సృష్టించి కోర్టు నుంచి ఇంజంక్షన్ ఆర్డర్లు పొందాడని ఆరోపించారు. విషయం తెలిసి స్వదేశానికి వచ్చిన తనను నిందితుడు స్థలంలోకి అడుగుపెట్టవద్దని అడ్డుకున్నాడని, ప్రశ్నించినందుకు మూడుసార్లు దారుణంగా భౌతిక దాడి చేసి, భూమి వద్దకు వస్తే చంపేస్తానని బెదిరించాడని తెలిపారు. దీనిపై హైకోర్టును ఆశ్రయించి తన 2.03 సెంట్ల భూమికి అనుకూల ఆర్డర్లు పొందానని, తహశీల్దార్ విచారణ జరిపి శ్రీను తెచ్చుకున్న కోర్టు ఆర్డర్లకు తన భూమికి సంబంధం లేదని నివేదికలో స్పష్టం చేసి స్థానిక ఎస్సైకి పంపారని పేర్కొన్నారు. ఈ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా, విచారించాల్సిన స్థానిక ఎస్సై మహేష్, సీఐ సురేష్ రెడ్డి కబ్జాదారుడికి వత్తాసు పలుకుతూ తననే బెదిరిస్తున్నారని, పొలం వద్దకు వెళ్తే రిమాండ్‌కు పంపుతామంటూ స్టేషన్ నుంచి గెంటివేశారని ఆరోపించారు. చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

పల్నాడు జిల్లా అమరావతి మండలం మండెపూడి గ్రామానికి చెందిన బండ్లమూడి సురేష్ అర్జీ ఇస్తూ.. 2024లో నిర్వహించిన రీ–సర్వే సమయంలో తమకు సమాచారం ఇవ్వకుండానే సర్వే పూర్తి చేశారని, అనంతరం భూమి ఈసీ పరిశీలించగా రికార్డుల్లో 5 సెంట్ల భూమి తక్కువగా ఉన్నట్లు, పక్క పొలంలో కలిసిపోయినట్లు గుర్తించామని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం 2025 జనవరి 20న మండల సర్వేయర్‌ను సంప్రదించి, పక్క పొలం యజమానిని పిలిపించి సరిచేస్తామని చెప్పినా చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వగా, సర్వేయర్ 2026 ఫిబ్రవరి 13న నిబంధనల ప్రకారం సరిచేస్తానని హామీ ఇచ్చినా అమలు కాలేదని, 2026 జూన్ 24, జులై 25 తేదీల్లో పొలం కొలతలు వేసినా రికార్డు సరిదిద్దడం, అధికారిక సంతకాలు తీసుకోవడం వంటివి పూర్తి చేయకుండానే వదిలేశారని ఆరోపించారు. చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. అన్నమయ్య జిల్లా కలకడకు చెందిన నచ్చుకూరి సుబ్బమ్మ, షేక్ బాదుల్లా, ఎస్. హైదరాసాబ్, ఖాదర్ భాష అర్జీ ఇస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 465/3లో నచ్చుకూరి సుబ్బమ్మకు 1.73 సెంట్లు, మిగిలిన 1.91 సెంట్ల భూమిని తమ ముగ్గురి కుటుంబాలు గత 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నామని తెలిపారు. అదే గ్రామానికి చెందిన నాగరాజు బలవంతంగా ఈ భూమిలోకి చొరబడి కంచె నిర్మించి ఆక్రమించాడని, తాము పొలంలోకి వెళ్లకుండా దౌర్జన్యాలకు, బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. కలకడ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయగా, విలేజ్ సర్వేయర్, వీఆర్వో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి భూమి బాధితులదేనని నిర్ధారిస్తూ రాతపూర్వక లేఖ ఇచ్చినా కబ్జాదారుడు కంచెను తొలగించకుండా రెచ్చిపోతున్నాడని పేర్కొన్నారు. చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం ముంటిమడుగు కొత్తపల్లి గ్రామానికి చెందిన కోటపాటి రామాంజనేయులు అర్జీ ఇస్తూ.. తమ గ్రామంలో తనకున్న 5 ఎకరాల 6 సెంట్ల సొంత పట్టా భూమి గుండా ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా కేశవరెడ్డి దౌర్జన్యంగా రోడ్డు వేశారని ఆరోపించారు. ఈ విషయమై అధికారులకు అర్జీ అందజేసినా ఇంతవరకు చర్యలు గానీ, కనీస స్పందన గానీ లేదని, చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. అన్నమయ్య జిల్లా కలకడ మండలం మురియంపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాజవలీ అర్జీ ఇస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 465/4లోని సుమారు 0.88 సెంట్ల భూమి ప్రస్తుతం నిషేధిత జాబితా 22ఏలో నమోదై ఉందని, తల్లిదండ్రులు మరణించినందున ఆ సర్వే నంబర్‌ను నిషేధిత జాబితా నుంచి తొలగించి, రెవెన్యూ రికార్డుల్లో ఆన్‌లైన్ చేసి తన పేరిట పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరారు. నంద్యాల జిల్లా బనగానపల్లెకు చెందిన తలారి సుజాత అర్జీ ఇస్తూ.. డోర్ నంబర్ 14–236 గల ఇంటిని తన మామగారు కడపప్పుల గిబ్బయ్య గతంలో రఫీ, అబ్దుల్ గని తదితరుల వద్ద నుంచి ఒరిజినల్ పత్రాలు, అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేశారని, ఆ ఇంటిని మామగారు తనకు దానవిక్రయం కింద ఇచ్చారని తెలిపారు. ఆస్తిని విక్రయించిన అబ్దుల్ గని, ఆయన కుమారుడు రిజిస్ట్రేషన్ చేయకుండానే మరణించారని, ప్రస్తుతం వారి కుటుంబ సభ్యులు మాట మార్చి ఇల్లు అమ్మలేదంటూ తగాదాకు దిగి, తమ ఇంటిపై దాడి చేసి ఇంటి ముందు భాగాన్ని ధ్వంసం చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా, మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు అందజేశారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థించారు.

# కొత్త భవిష్యత్ నిర్మాణంలో ఏపీ!

## సీబీఎన్ విజన్‌తో కారిడార్ల పరుగులు

*ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, దానికి ఒకే మూసలో అన్ని ప్రాంతాలనూ తీర్చిదిద్దాలన్న ఆలోచన సరిపోదు. ప్రతి నేలకూ దాని సొంత శక్తి ఉంటుంది, దాన్ని గుర్తించి పెంపొందించగలిగినప్పుడే నిజమైన పరివర్తన సాధ్యమవుతుంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు సరిగ్గా ఈ సూత్రాన్నే ఆచరణలో పెడుతోంది. విశాఖపట్నం రేవు పట్టణంగా మొదలై ఇప్పుడు ఏఐ, స్టీల్, గ్రీన్ ఎనర్జీ కేంద్రంగా రూపాంతరం చెందుతుండగా, పచ్చని పంట పొలాల మధ్య నిర్మితమవుతున్న అమరావతి రేపటి క్వాంటమ్ కంప్యూటింగ్ రాజధానిగా ఎదుగుతోంది. తిరుమల కొండల నీడలో ఉన్న తిరుపతి ఇప్పుడు అంతరిక్ష పరిశోధనలకు, సెమీకండక్టర్లకు వేదికగా మారుతోంది. ఇది కేవలం యాదృచ్ఛిక అభివృద్ధి కాదు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించిన స్పష్టమైన కారిడార్ వ్యూహ ఫలితం! రాష్ట్రం మొత్తాన్నీ ఒకేలా అభివృద్ధి చేయాలనుకోకుండా, ప్రతి ప్రాంతానికి దాని సహజ బలాలకు అనుగుణంగా ప్రత్యేక ఆర్థిక కారిడార్లుగా తీర్చిదిద్దాలన్న ఈ దార్శనికత, ఇప్పుడు కాగితాలనుంచి కాంక్రీటు, ఉక్కు, సిలికాన్ రూపంలోకి మారుతోంది.*

విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్ గ్రీన్ హైడ్రోజన్, పెట్రోకెమికల్స్, ఇనుము–ఉక్కు, ఐటీ, షిప్ బిల్డింగ్ రంగాలకు కేంద్రంగా రూపుదిద్దుకుంటుండగా, అమరావతి ఎకనామిక్ కారిడార్ ఫైనాన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, డీప్‌టెక్, పరిశోధన– అభివృద్ధి రంగాలకు నెలవుగా మారుతోంది. తిరుపతి ఎకనామిక్ కారిడార్ అంతరిక్ష రంగం, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, రక్షణ, పర్యాటకంవంటి రంగాలకు కేంద్రంగా ఎదుగుతోంది. ఈ మూడు కారిడార్లతోపాటు, క్వాంటమ్ వ్యాలీ, స్పేస్ సిటీ, ఏరోస్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, ఫార్మా సిటీవంటి థీమాటిక్ క్లస్టర్లు కూడా రూపుదిద్దుకుంటున్నాయి. ఈ ప్రణాళిక కేవలం కాగితాలకే పరిమితం కాలేదు. ఇప్పటికే గూగుల్ విశాఖపట్నంలో 600 ఎకరాల్లో అమెరికా వెలుపల తన అతిపెద్ద ఏఐ హబ్‌ను ఏర్పాటు చేయడానికి 15 బిలియన్ డాలర్లు (సుమారు రూ.1.25 లక్షల కోట్లు) పెట్టుబడి పెడుతోంది. 2028 మధ్యలో కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అదే నగరంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.1.08 లక్షల కోట్లతో గిగా–స్కేల్ ఏఐ డేటా సెంటర్‌ను, రూ.65,000 కోట్లతో గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాన్ని చేపడుతోంది. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలర్ మిట్టల్–నిప్పాన్ స్టీల్ కలిసి రూ.70,000 కోట్లతో 8.2 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంగల ఉక్కు యూనిట్ ఏర్పాటు చేస్తుండగా, ఇది లక్షమందికి పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించనుంది. ఈ కారిడార్ ఇప్పుడు కేవలం ఒక భావనగా కాకుండా, పెట్టుబడులను ఆకర్షించే ఒక నిర్దుష్ట ఆర్థిక చోదకశక్తిగా రూపాంతరం చెందుతోంది.

### సెమీకండక్టర్ల నుంచి ద్విచక్ర వాహనాల వరకు

కారిడార్ల వ్యూహం వెనుక ఉన్న అసలైన తెలివి ఏమిటంటే, ప్రతి ప్రాంతపు ప్రత్యేకతను గుర్తించి, దానికి తగినట్టుగా పరిశ్రమలను ఆకర్షించడం. తిరుపతి కారిడార్‌లో సెమీకండక్టర్ దృష్టికి బలం చేకూరుస్తూ, ఆగస్టు 1న ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా విశాఖపట్నంనుంచి ఏపీ తొలి సెమీకండక్టర్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. దక్షిణ కొరియా సంస్థ ఏపీఏసీటీ భాగస్వామ్యంతో ఏఎస్ఐపీ టెక్నాలజీస్ రూ.460 కోట్లతో నిర్మించిన ఈ యూనిట్, వార్షికంగా 9.6 కోట్ల చిప్‌లను ఉత్పత్తి చేయనుంది. భారత సెమీకండక్టర్ మిషన్ కింద దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లో 12 ప్రాజెక్టులు, రూ.1.64 లక్షల కోట్ల పెట్టుబడితో ఆమోదం పొందగా, అందులో ఏపీ కూడా భాగస్వామిగా నిలవడం విశేషం. ఏపీ 2024–2029 సెమీ కండక్టర్ విధానం కింద, కేంద్ర ప్రోత్సాహకంలో 60 శాతంమేర రాష్ట్ర మూలధన సబ్సిడీని, శిక్షణ సబ్సిడీలను అందిస్తుండటం, ఈ రంగంలో పెట్టుబడిదారులకు అదనపు భరోసా. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ రూ.2,500 కోట్లతో 267 ఎకరాల్లో తయారీ యూనిట్ నెలకొల్పుతుండగా, 2028 డిసెంబర్ నాటికి కార్యకలాపాలు ప్రారంభమై 3,000 ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. శ్రీసిటీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ రూ.7,000 కోట్లతో ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, టీవీలు తయారు చేసే యూనిట్‌ను నెలకొల్పుతూ, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను లక్ష్యంగా చేసుకుంటోంది, –2026 డిసెంబర్ నాటికే ఏసీల ఉత్పత్తి ప్రారంభం కానుంది. ఇలాంటి ప్రాజెక్టుల కూర్పు యాదృచ్ఛికం కాదు. ఇది కారిడార్ ఆధారిత ప్రణాళిక ఫలితమే.

### సంఖ్యల్లో సాక్ష్యం

తాజా ప్రాజెక్టు ఆమోదాల గణాంకాలను పరిశీలిస్తే, పరిశ్రమలు–వాణిజ్యం రంగంలో 86 ప్రతిపాదనలతో రూ.4.55 లక్షల కోట్ల పెట్టుబడి, 3.32 లక్షల ఉద్యోగాలు; ఇంధన రంగంలో 82 ప్రతిపాదనలతో రూ.3.88 లక్షల కోట్ల పెట్టుబడి, 4.62 లక్షల ఉద్యోగాలు; ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో 52 ప్రతిపాదనలతో రూ.2.85 లక్షల కోట్ల పెట్టుబడి కనిపిస్తోంది. ఈ సంఖ్యలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పును సూచిస్తున్నాయి. సంప్రదాయ పరిశ్రమల నుంచి భవిష్యత్ సాంకేతికతలవైపు మళ్లుతున్న దృక్పథాన్ని ఇవి ప్రతిబింబిస్తున్నాయి. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల పార్లమెంటుకు తెలిపిన వివరాల ప్రకారం.. టెలికాం, ఆటోమోటివ్, డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌లో పెరుగుతున్న సెమీకండక్టర్ల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, దేశవ్యాప్తంగా నాలుగు కొత్త ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. వీటిలో ఏపీలో ఒకటి ఉండటం రాష్ట్రం జాతీయ సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థలో ఎంత కీలక పాత్ర పోషిస్తుందో స్పష్టం చేస్తోంది.

### మౌలిక సదుపాయాలే పునాది

ఈ కారిడార్ వ్యూహానికి పునాదిగా నిలుస్తున్నది మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం చూపుతున్న చొరవ. తీరప్రాంతంలో ఐదు గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి. రామాయపట్నం (రూ.4,929 కోట్లు, 34.04 ఎంఎంటీపీఏ సామర్థ్యం), మచిలీపట్నం (రూ.5,156 కోట్లు, 35.12 ఎంఎంటీపీఏ), మూలపేట (రూ.4,362 కోట్లు), కేజీపీఎల్ (రూ.2,620 కోట్లు),




ఏఎంఎన్ఎస్ క్యాప్టివ్ పోర్టు (రూ.5,816 కోట్లు, 20.5 ఎంఎంటీపీఏ). వైమానిక రంగంలో 14 అదనపు విమానాశ్రయాలను అందుబాటులోకి తేవాలని, ప్రతి 150 కిలోమీటర్లకు ఒక విమానాశ్రయం ఉండాలని, 10 వాటర్‌డ్రోమ్‌లను ప్రారంభించాలని, 2030నాటికి ఏరోస్పేస్ తయారీలో బిలియన్ డాలర్ల పెట్టుబడిని ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అమరావతి రాజధాని నగర నిర్మాణం ఇప్పటికే వేగంగా పరుగులు తీస్తోంది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ, హడ్కో, నాబార్డ్‌నుంచి రూ.40,887 కోట్లు ఇప్పటికే సమకూరగా, మరో రూ.43,000 కోట్లు సమీకరించాల్సి ఉంది. రూ.28,000 కోట్ల పెట్టుబడులు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయి. దేశంలోనే తొలి క్వాంటమ్ వ్యాలీకి అమరావతి నెలవు కానుండటం విశేషం. అంతేకాక, రాష్ట్రం రూ.1.23 లక్షల కోట్ల విలువైన పీపీపీ ప్రాజెక్టుల పైప్‌లైన్‌ను వేగవంతం చేసేందుకు కొత్త పీపీపీ పాలసీ–2026ను ఆవిష్కరించి, రూ.1,500 కోట్లను వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌గా కేటాయించడం, ప్రైవేటు పెట్టుబడులకు ప్రభుత్వం ఎంత ప్రాధాన్యం ఇస్తోందో స్పష్టం చేస్తోంది.

### నైపుణ్యాభివృద్ధి -దాచిన లింక్

అయితే, భారీ పెట్టుబడులు రావడం ఒక్కటే సరిపోదు. వాటికి తగిన నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉండటం కూడా అంతే కీలకం. సెమీకండక్టర్లు, క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐవంటి అత్యాధునిక రంగాలకు అవసరమైన నిపుణులను తయారు చేసేందుకు రాష్ట్రం సమాంతరంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. ఐఈఎస్ఏ, సెమీ ఇండియా అధ్యక్షుడు అశోక్ చందక్ వ్యాఖ్యానించినట్టు, "ఏపీ ఎలక్ట్రానిక్స్ తయారీ, డేటా సెంటర్లు, భారత సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన స్తంభాలుగా వేగంగా మారుతున్నాయి". కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సెమీకాన్ 2.0 కార్యక్రమం కింద రూ.1,27,500 కోట్ల నిధులతో స్థానిక డిజైన్, పదార్థాల ఉత్పత్తి, అధునాతన తయారీ సామర్థ్యాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇందులో ఏపీ భాగస్వామ్యం రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలను తెరుస్తుంది.

### అంతిమ లక్ష్యం -స్వర్ణాంధ్ర -2047

ఈ మొత్తం వ్యూహం వెనుక ఉన్న అంతిమ లక్ష్యం సుస్పష్టం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 42,000 డాలర్ల తలసరి ఆదాయంతో, 450 బిలియన్ డాలర్ల ఎగుమతులతో 'స్వర్ణాంధ్ర'గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్నది చంద్రబాబు ప్రభుత్వ దార్శనికత. ఇంతటి బృహత్తర లక్ష్యాన్ని సాధించాలంటే, కేవలం భారీ పెట్టుబడులు రావడం మాత్రమే సరిపోదు. అవి సరైన భౌగోళిక ప్రణాళికతో, స్థానిక వనరులకు అనుగుణంగా, పరస్పర అనుసంధానతతో వ్యూహాత్మకంగా వ్యాపించాలి. కారిడార్ల విధానం సరిగ్గా ఈ అవసరాన్నే తీరుస్తోంది. విశాఖపట్నం భారీ పరిశ్రమలు, ఇంధనానికి, అమరావతి భవిష్యత్ సాంకేతికతలు, పాలనకు, తిరుపతి అంతరిక్షం, రక్షణ రంగాలకు కేంద్రంగా మారడం ద్వారా, ఒక్కో ప్రాంతం తన బలాన్ని పెంచుకుంటూనే, రాష్ట్రం మొత్తానికి సమతుల్య అభివృద్ధిని అందించే అవకాశం ఏర్పడుతోంది. గూగుల్, రిలయన్స్, ఆర్సెలర్ మిట్టల్, ఏఎస్ఐపీ టెక్నాలజీస్ వంటి అంతర్జాతీయ, జాతీయ దిగ్గజాలు ఇప్పటికే ఈ దార్శనికతపై విశ్వాసం ఉంచి భారీ పెట్టుబడులు పెడుతుండటం, ఏపీ కారిడార్ వ్యూహం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, వాస్తవ రూపం దాల్చుతోందనేందుకు స్పష్టమైన నిదర్శనం. ఈ నిర్మాణాత్మక అభివృద్ధి నమూనా కొనసాగితే, రానున్న దశాబ్దాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామి ఆర్థిక శక్తిగా ఎదిగే అవకాశం మెండుగా కనిపిస్తోంది. ఒక్కో కారిడార్, ఒక్కో ఇటుక వేస్తూ, రాష్ట్రం తన సొంత భవిష్యత్తును తానే నిర్మించుకుంటోంది.

**- మహాదేవ**



# వ్యవసాయంలో అభివృద్ధి..
# ఆవిష్కరణల దిశగా...

### వ్యవసాయ రంగంలో సంస్కరణలు ◆ రైతుల అవసరాలకు తగ్గట్లుగా నిర్ణయాలు

### రెండేళ్లలో వారి సంక్షేమంగా కోసం కార్యక్రమాలు


**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక. కోట్లాది మంది రైతుల జీవనాధారమైన ఈ రంగాన్ని మరింత లాభ సాటిగా, సాంకేతికంగా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్స రాలుగా అనేక సంస్కరణలు అమలు చేసింది. రైతు సంక్షేమం, పారదర్శక పరిపాలన, డిజిటల్ వ్యవసాయం, ఆధునిక యాంత్రీ కరణ, ప్రకృతి వైపరీత్యాల్లో వేగవంతమైన సహాయం, అగ్రిటెక్ వినియోగం వంటి అనేక అంశాల్లో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది.**



గత ఐదేళ్లతో పోలిస్తే 2024-25, 2025-26 సంవత్సరాల్లో వ్యవసాయ రంగంలో నమోదైన పురోగతి కేవలం సంఖ్యల పెరు గుదల మాత్రమే కాదు. రైతు జీవితాన్ని సులభతరం చేయడం, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించడం, వ్యవసాయాన్ని లాభదాయకమైన వృత్తిగా మార్చడం అనే లక్ష్యాలకు ప్రతిబింబంగా నిలిచింది.

#### భూసార పరీక్షల్లో విప్లవాత్మక పురోగతి

సుస్థిర వ్యవసాయానికి నేల ఆరోగ్యం అత్యంత కీలకం. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని భూసార పరీక్షలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. 2019-20 నుంచి 2023-24 వరకు కేవలం 4.85 లక్షల భూసార పరీక్ష ఫలితాల పత్రాలు రైతులకు అందించగా, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సంవత్సరాల్లోనే 10.50 లక్షల భూసార పరీక్ష ఫలితాల పత్రాలు పంపిణీ చేసింది. ఇందుకోసం రూ.31.50 కోట్లను వెచ్చించడం ద్వారా రైతులకు శాస్త్రీయ ఎరువుల వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకత్వం అందించింది.




#### ఈ-పంటతో డిజిటల్ వ్యవసాయానికి కొత్త దిశ

ఈ-పంట నమోదు వ్యవస్థను మరింత ఆధునికీకరించడం ద్వారా రైతులకు ప్రభుత్వ సేవలు వేగంగా చేరేలా చర్యలు తీసుకున్నాం. 2024-25లో 142.83 లక్షల ఎకరాల్లో పంటలు నమోదు కాగా, 2025-26 ఖరీఫ్‌లో 118 లక్షల ఎకరాల్లో, 53 లక్షల మంది రైతుల పంట వివరాలు నమోదు చేయబడ్డాయి. రబీ సీజన్‌లో మరో 73.55 లక్షల ఎకరాల్లో 35.52 లక్షల మంది రైతుల పంటలు నమోదు అయ్యాయి. ఫార్మర్ యాప్(APAIMS 2.0) ద్వారా రైతులు తమ పంట నమోదు స్థితిని స్వయంగా తెలుసుకునే అవకాశం కల్పించాం. స్వీయ పంట నమోదు, అధికారుల సంప్రదింపు వివరాలు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ వంటి సేవలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకొచ్చాం. ఈ చర్యల వల్ల పారదర్శకతతో పాటు రైతుల నమ్మకం మరింత పెరిగింది.

#### అన్నదాత సుఖీభవతో రైతుకు భరోసా

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమనే విషయాన్ని "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకం మరోసారి నిరూపించింది. 2025-26లో మూడు విడతలుగా 46.85 లక్షల రైతు కుటుం బాలకు మొత్తం రూ.8,985.41 కోట్లను నేరుగా వారి ఖాతాల్లో జమ చేశాం. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.6,560.18 కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ.2,425.23 కోట్లు అందించింది. భూ యజ మానులతో పాటు అటవీ భూమి సాగుదారులకూ సమానంగా లబ్ధి చేకూర్చడం ఈ పథకం ప్రత్యేకత.

#### వ్యవసాయ రుణాల్లో కొత్త రికార్డులు

రైతులకు అవసరమైన సమయంలో పెట్టుబడి అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ రుణాల పంపిణీని గణనీయంగా పెంచాం. 2024-25లో రూ.3.07 లక్షల కోట్ల వ్యవసాయ రుణాలు పంపి ణీ కాగా, 2025-26లో ఇప్పటివరకు రూ.2.96 లక్షల కోట్ల రుణాలు రైతులకు అందించబడ్డాయి. కౌలు రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి 2024-25లో 9.13 లక్షల పంట సాగుదారుల హక్కు పత్రాలు(సీసీఆర్‌సీ/టీ) జారీ చేసి రూ.4,474 కోట్ల పంట రుణాలు అందించాం. 2025-26లో ఇప్పటికే 8.25 లక్షల సీసీఆర్‌సీ/టీ వినియోగంలో ఉండగా, వేలాది మంది కౌలు రైతులు సంస్థాగత రుణాలు, సబ్సిడీలు, బీమా, ఇతర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందుతున్నారు.

#### వ్యవసాయ యాంత్రీకరణకు అపూర్వ ప్రాధాన్యం

వ్యవసాయంలో కార్మికుల కొరతను అధిగమించి ఉత్పాదకత పెంచేందుకు ప్రభుత్వం భారీ స్థాయిలో యాంత్రీకరణ కార్యక్రమా లు చేపట్టింది. 2019-24లో వ్యక్తిగత రైతులకు యంత్రాల పంపిణీ లేకపోయినా, 2024-25లోనే 25 వేల మందికి పైగా రైతులకు రూ.60 కోట్లకు పైగా సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలు అందించాం. 872 కిసాన్ డ్రోన్ బ్యాంకులను ఏర్పాటు చేశాం. 2025-26లో 38,610 మంది రైతులకు వ్యవసాయ యంత్రా లు, 164 కస్టమ్ హైరింగ్ కేంద్రాలు, 1,130 గ్రామాల్లో కిసాన్ డ్రోన్ బ్యాంకులు ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయంలో సాంకేతికత వినియోగాన్ని గ్రామీణస్థాయికి తీసుకువెళ్లాం.

#### నాణ్యమైన విత్తనాలు-అధిక దిగుబడులకు బాట

రైతులకు ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను రాయితీపై పూర్తిగా డిజిటల్ విధానంలో అందిస్తున్నాం. 2024-25లో 13.88 లక్షల మంది రైతులకు 7.88లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేయగా, 2025-26లో ఇప్పటికే 10 లక్షలకు పైగా రైతులకు 5.60 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందించాం.ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను 80 శాతం రాయితీపై అందించడం ద్వారా పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహిస్తున్నాం.

#### ప్రకృతి వైపరీత్యాల్లో వేగవంతమైన సహాయం

ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు గతంలో కంటే అధిక పరిహారం అందించేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. APAIMS 2.0, ఈ-పంట ఆధారంగా నష్టాల అంచనా వేయడం, గ్రామసభల ద్వారా సామాజిక తనిఖీ నిర్వహించడం, ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలకు నేరుగా డీబీటీ ద్వారా పరిహారం జమ చేయడం వంటి చర్యలతో పారదర్శకత పెరిగింది. జూన్ 2024 నుండి ఇప్పటివరకు 2.08 లక్షల మంది రైతులకు రూ.310.30 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయడం రైతు పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం.

#### డిజిటల్ వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ ముందంజ

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటల్ వ్యవస్థగా మార్చే దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా 48 లక్షలకు పైగా రైతులకు ఫార్మర్ ఐడీలు జారీ చేశాం. ఏఐ ఆధారిత ఆంధ్రప్రదేశ్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్ ద్వారా దాదాపు 5 కోట్ల వ్యవసాయ సలహాలను రైతులకు పంపించి పంటలను చీడపీడల నుంచి రక్షించాం. APAIMS 2.0 ద్వారా ఏఐ రిమోట్ సెన్సింగ్, IoT ఆధారిత పంట పర్యవేక్షణ, నిర్ణయ మద్దతు వ్యవస్థలను అమలు చేస్తున్నాం. ఏఐ ఆగ్రోనమిస్ట్ ఫార్మర్ యాప్ ద్వారా వాతావరణం, మార్కెట్ ధరలు, పంట సలహాలు, ప్రభుత్వ పథకాలు రైతుల మొబైల్‌లోనే అందుబాటులోకి వచ్చాయి.

#### "పొలం పిలుస్తోంది"తో రైతు వద్దకే ప్రభుత్వం

రైతు సమస్యలను పొలంలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాం. 2024-25లో 71వేల గ్రామ సంద ర్శనల ద్వారా 20లక్షలమంది రైతులను కలుసుకున్న అధికారులు, 2025-26లో ఇప్పటికే 85 వేల గ్రామాలను సందర్శించి 21 లక్షల మంది రైతులతో ప్రత్యక్షంగా చర్చించారు. క్షేత్రస్థాయి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం, శాస్త్రీయ సలహాలు అందించడం, పంట ప్రణాళిక రూపొందించడం ద్వారా రైతులకు మరింత చేరువయ్యాం.

#### అగ్రిటెక్‌తో స్వర్ణాంధ్ర లక్ష్యం

స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో వ్యవసాయాన్ని ప్రధాన వృద్ధి ఇంజిన్‌గా ప్రభుత్వం గుర్తించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఉపగ్రహ సాంకేతికత, డేటా ఆధారిత వ్యవసాయ నిర్వహణ వంటి ఆధునిక పద్ధతులతో వ్యవసాయాన్ని అధిక ఆదాయం ఇచ్చే రంగంగా మార్చే దిశగా ముందుకు సాగుతున్నాం. 2024-25లో వ్యవసాయ రంగం రూ.5 లక్షల కోట్లకు పైగా జీవీఏ సాధించడం ఈ మార్పుకు నిదర్శనం. రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్, ప్రభుత్వ మద్దతు అనే ఐదు సూత్రాలపై భవిష్యత్ కార్యా చరణ రూపొందించాం.

#### భవిష్యత్ దిశ

వ్యవసాయం ఇక సంప్రదాయ రంగం మాత్రమే కాదు..సాంకేతికత,విజ్ఞానం,మార్కెట్ అనుసంధానం, విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా ప్రపంచ స్థాయి అవకాశాలు కలిగిన రంగంగా రూపాం తరం చెందుతోంది.రైతు ఆదాయం పెరగాలి, వ్యవసాయం లాభదాయకంగా మారాలి, యువత వ్యవసాయం వైపు ఆకర్షితులు కావాలి, ప్రపంచ మార్కెట్లలో ఆంధ్రప్రదేశ్ రైతు మరింత పోటీ సామర్థ్యాన్ని సాధిం చాలి-ఇదే ప్రభుత్వ లక్ష్యం.గత రెండు సంవత్సరాల్లో చేపట్టిన సంస్కరణలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, డిజిటల్ వ్యవసాయ విప్లవం, యాంత్రీకరణ, పార దర్శక పాలన ఇవన్నీ కలిసి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని కొత్త శకంలోకి తీసుకెళ్తున్నాయి. రైతు సంతోషమే రాష్ట్ర సుసంపన్నతకు పునాది అనే నమ్మకంతో ప్రభుత్వం మరింత నిబద్ధతతో ముందుకు సాగుతుంది.



**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు

## ఇంటింటి ప్రచారాన్ని విజయవంతం చేయండి

**● కార్యకర్తలకు పిలుపునిచ్చిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్**



గాజువాక (చైతన్యరథం): గాజువాకలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌ల సమావేశం, 50 బూత్‌లను తక్షణమే యాక్టివేట్ చేయాలని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. నియోజకవర్గం నియోజకవర్గం గాజువాక పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్, గాజువాక నియోజకవర్గ పరిశీలకులు కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టనున్న డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు, మై టీడీపీ యాప్‌లో కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను సక్రమంగా అప్‌లోడ్ చేయడంపై క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లకు సూచనలు చేశారు. నియోజకవర్గంలో ఇంకా సుమారు 50 బూత్‌లు ఇన్‌యాక్టివ్‌గా ఉన్నాయని, వాటిని తక్షణమే యాక్టివేట్ చేసి పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశించారు. ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం కావడానికి క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్‌స్థాయి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.

## తిరుపతి నుంచి తొలిసారిగా భోగాపురం విమానాశ్రయానికి చేరుకోవడం ఎంతో సంతోషంగా ఉంది



విజయనగరం (చైతన్యరథం): భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ చరిత్రాత్మక రోజున తిరుమల శ్రీవారిని దర్శించుకుని, తిరుపతి నుంచి తొలిసారిగా భోగాపురం విమానాశ్రయానికి చేరుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. సోమవారం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడి నుంచి భోగాపురం విమానాశ్రయంలో ల్యాండ్ అవ్వడం.. దేవుడిని దర్శించుకుని నేరుగా ఇంటికి చేరుకున్న అనుభూతి కలిగిందని ఆయన అన్నారు. ఈ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్ర ప్రజలకు దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాలు మరింత సులభతరం కానున్నాయి. మెరుగైన విమాన కనెక్టివిటీతో పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతోపాటు వాణిజ్యం విస్తరించి, కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు మరింత ఊతం లభిస్తుందని వివరించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రెక్కలు తొడిగే మహత్తర మైలు రాయి అని చెప్పారు. ఈ సందర్భంగా తనకు ఆత్మీయ స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబసభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్లు హియరింగ్‌కి తప్పనిసరిగా హాజరు కావాలి

**●ఎన్నికల సంఘం సూచించిన ధ్రువపత్రాలు తీసుకురావాలి**

**●ఓటు నిలుపుకునేందుకు అవకాశం : గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న వారికి హియరింగ్ జరుగుతుందని, నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై తమ ఓటు హక్కు నిలుపుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమంలో భాగంగా గత నెల రోజులుగా ఓటర్లు ఎన్యురేషన్ ఫారాలు అందించారని, ఓటర్లను ఎన్నికల అధికారులు ప్రత్యేక క్యాంపన్ ద్వారా మ్యాపింగ్ చేశారని తెలిపారు. ఓటర్లకు చిన్నచిన్న అక్షర దోషాలుగానీ, తల్లిదండ్రుల పేర్లు మ్యాచింగ్ అవ్వకపోవడంగానీ వంటి సమస్యలు ఉన్నవారికి నోటీసులు జారీ చేశారన్నారు. ఆయా నోటీసులు అందుకున్న ప్రతి ఓటరూ హియరింగ్ కు హాజరు కావాలని సూచించారు. కేంద్రం ఎన్నికల సంఘం సూచించిన ధ్రువీకరణ పత్రాలలో ఏదైనా తీసుకెళ్లవచ్చని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నోటీసులు అందుకున్న ఓటర్లకు ఎలాంటి సమస్యలు ఉన్నా, ఏదైనా సందేహాలు ఉన్నా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఓటర్లకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహకారం అందిస్తామని, అదే సమయంలో గుంటూరు మున్సిపల్ కార్యాలయంలోనూ సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రధాని నరేంద్ర మోదీతో గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు భేటీ



న్యూఢిల్లీ / విజయనగరం (చైతన్యరథం): గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. గోవా గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ ప్రత్యేక భేటీ జరిగింది. ఈ సందర్భంగా అశోక్ గజపతి రాజు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి ప్రతిమను ప్రధాని నరేంద్ర మోదీకి జ్ఞాపికగా అందజేశారు. సింహాచలం అప్పన్న స్వామి విశిష్టతను ప్రధానికి వివరించారు. అశోక్ గజపతి రాజు ఆరోగ్య పరిస్థితులను ప్రధాని నరేంద్ర మోదీ అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్యంపై ప్రత్యేకంగా ఆరా తీసి, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతి రాజు సింహాచలం శ్రీ అప్పన్న స్వామి వారిని దర్శించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించారు. సింహాచలం వచ్చి స్వామివారిని దర్శించుకునేందుకు ప్రధాని సుముఖత వ్యక్తం చేశారు. కాగా గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ , కేంద్ర హోంమంత్రి అమిత్ షాలతో భేటీ కానున్నారు.

## చేపల వేటకు తిరిగి రాని మత్స్యకారులు... కోనసీమ జిల్లా యంత్రాంగం అలర్ట్



కోనసీమ (చైతన్యరథం): చేపల వేటకు వెళ్లి తిరిగి రాని మత్స్యకారుల బోటు కోసం కోనసీమ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. అల్లవరం మండలం ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు చెందిన IND-AP-E8-MO-135 బోటు ఈ నెల 3న చేపల వేటకు వెళ్లినట్లు జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. అయితే ఈ నెల 13న తిరిగి ఓడలరేవుకు చేరుకోవాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు బోటు తిరిగి రాలేదని వెల్లడించారు. బోటులో మొత్తం 8 మంది మత్స్యకారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బోటులో 15 రోజులకు సరిపడా రేషన్, 1,000 లీటర్ల డీజిల్ ఉన్నట్లు ప్రాథమిక సమాచారం మేరకు తెలుస్తోంది. బోటు విశాఖపట్నం, పారాదీప్ తీర ప్రాంతాల వైపు వెళ్లినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మత్స్యకారులను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు అధికారులు ప్రయత్నించినప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. వెంటనే ఈ విషయాన్ని ఇండియన్ కోస్ట్‌గార్డ్ దృష్టికి తీసుకెళ్లి, గాలింపు, రక్షణ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే, జిల్లా ఎస్పీ రాహుల్ మీనాతో సమన్వయం చేసుకుని మత్స్యకారుల ఆచూకీ కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బోటు యజమాని, మత్స్యకారుల కుటుంబ సభ్యుల నుంచి అవసరమైన పూర్తి సమాచారాన్ని సేకరించి కోస్ట్‌గార్డ్‌కు అందించాలని కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశించారు.

## గిరిజనులను భయపెట్టి అబద్ధపు ప్రచారం... వైసీపీపై మండిపడ్డ మంత్రి సంధ్యారాణి

విజయవాడ (చైతన్యరథం): 'పాఠాలు చెప్తాం.. గుణపాఠాలు కూడా నేర్పుతాం' అంటూ టీచర్లు చేస్తున్న ర్యాలీలను గొడ్డలి పార్టీ గుర్తు పెట్టుకోవాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. గిరిజనులను గొడ్డలి పార్టీ నాయకులు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. చిన్నపిల్లలకు చాక్లెట్ ఇవ్వకపోతే మారాం చేస్తున్నట్టు ప్రతిపక్ష హోదా ఇస్తే వస్తామని అనడం హాస్యాస్పదమన్నారు. 1/70 యాక్ట్.. అంటే గిరిజనుల భూ సంరక్షణ చట్టం రద్దు అవుతుందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని.. గిరిజనుల భూములు, హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో గిరిజనులు ఏమాత్రం భయపడవద్దన్నారు. గిరిజనులను మభ్యపెట్టి, భయపెట్టి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఐటీడీఏ ఆపేసి, 18 పథకాలను నిలుపుదల చేశారని తెలిపారు. గురివిందకు తన తప్పు ఎరుగదు అన్నట్టు వైసీపీ నేతల తీరు ఉందని విమర్శించారు. జీవో నం 3 రద్దు చేస్తే అప్పుడు సీఎంగా జగన్ ఏం చేశారని ప్రశ్నించారు.

## ట్రాఫిక్ సమస్యలు లేని నగరంగా విజయవాడను తయారు చేయడమే లక్ష్యం

**●జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మిషా, ఎంపీ చిన్ని సమక్షంలో రైల్వే మరియు విఎంసి అధికారులతో సమావేశమైన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్**




విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మి షా, ఎంపీ చిన్ని సమక్షంలో రైల్వే మరియు వీఎంసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీఎంసీ, రైల్వే శాఖలతో ఉన్న అనుబంధ ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు. సమావేశంలో అధికారులకు ఎంపీ చిన్ని పలు సూచనలు చేశారు. సమావేశ అనంతరం ఎంపీ చిన్ని మీడియాతో మాట్లాడుతూ... కలెక్టర్ సమక్షంలో రైల్వే మరియు మున్సిపల్ కార్పొరేషన్ రెండు ఇద్దరితో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆర్ యు బి కొన్ని రైల్వేలో శాంక్షన్ అయినా కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ లో కొన్ని అడ్డంకులు అంతేకాకుండా మున్సిపల్ కార్పొరేషన్‌లో కొన్ని సమస్యల టెండర్ ప్రక్రియ లేట్ అయిందన్నారు. సమస్యలన్నిటిని పరిష్కరించుకుని ముఖ్యంగా కొత్తరాజేశ్రీపేట టు పాతరాజేశ్రీపేట ఆర్యుబి ఎల్సి నెంబర్ 8 గుణదల వీటికి తోడు ఎర్రకట్ట వంతెన ఈ మూడిటికీ ముఖ్యంగా టెండర్లు లేట్ అవ్వడం జరిగిందని తెలిపారు. మధురానగర్ నుంచి వాంబే కాలనీ దగ్గరికి వెళ్ళే ఆర్యూబికి వాటర్ పైప్ లైన్ మార్చాలని దానికి సుమారు 6కోట్లు ఖర్చుఅవుతుందని కార్పొరేషన్ వారు ఒక ఎస్టిమేట్ వేయించినట్లు ఎంపీ చిన్ని స్పష్టం చేశారు. అది కూడా రైల్వే వారు చేయాలని ఈ సమావేశంలో కోరటం జరిగింది అని అన్నారు తప్పకుండా వారు దాన్ని పరిశీలిస్తొన్నారు. గతంలో జీఎం వచ్చినప్పుడు ఆ రైల్వే మంచి నీళ్ల పైప్లైన్ కూడా రైల్వే డిపార్ట్మెంట్ వారే చేయాలని కోరినట్లు తెలిపారు. కాబట్టి ఈ సమస్యలన్నిటిని కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించి వచ్చే వారంలో ఒక యాక్షన్ ప్లాన్ రెడీ చేసి రైల్వే వాళ్ళు టెండర్ కి వెళ్లి ఈ ఆర్ యు బి లు ఆర్వోబీలు అన్నీ వచ్చే విధంగా కృషి చేయడానికి ఈ సమావేశం జరిగింది అని తెలియచేసారు. ఈ సమస్యలన్నీ పరిష్కారమై విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్యలు లేని నగరంగా తయారు చేయటమే జిల్లా యంత్రంగం అందరం కూడా కలిసికట్టుగా పనిచేస్తున్నామని అన్నారు. త్వరలో అన్నీ కూడా పరిష్కారమై పనులు ప్రారంభం అవుతాయని అందరినీ ఆశిస్తున్నట్లు ఎంపీ చిన్ని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చిన్ని,జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, విఎంసి కమిషనర్ ధ్యాన్ చంద్, విఎంసి అధికారులు రైల్వే అధికారులు, జోనల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# లంక భూముల సమస్యలపై రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసిన రైతులు



పామర్రు (చైతన్యరథం): కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏపీ గౌడ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో తోట్లవల్లూరు లంక భూముల రైతులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలసి తోట్లవల్లూరు లంక భూముల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. లంక గ్రామాల రైతాంగం తరపున తోట సాయిబాబు నెక్కలపూడి మురళి మంత్రి అనగాని సత్య ప్రసాద్‌తో మాట్లాడుతూ... కృష్ణాజిల్లాలోని తోట్లవల్లూరు మండలం, నార్త్ వల్లూరు గ్రామంలో రైతుల తరపున తరచూ పాసుపుస్తకాలు మంజూరు చేయమని కోరుతున్నామని, గ్రామంలో నార్త్ వల్లూరు సర్వే నెంబరు 350 నుండి 446 వరకు గల భూమి సుమారు 1100 ఎకరాల వ్యవసాయ భూములకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాల కొరకు అనేక విజ్ఞాపనలు, రైతంగం తరపున చేస్తున్నామని తెలిపారు. అంతేకాక రాష్ట్రంలోని జమిందారి గ్రామాలలో నార్త్ వల్లూరు గ్రామం కూడా ఒకటి దాదాపు 1100 ఎకరాల విస్తీర్ణంలో రాజ బొమ్మదేవర వెంకట నరసింహానాయుడు బహదూర్, సాయిబాబా వరప్రసాద్ వెంకట్రాయలు నాయుడు, మైనియర్ గార్డెన్ హేమలత దేవికి చెందిన భూములుగా వీటిని పేర్కొంటున్నారని అన్నారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ 1973 క్రింద భూ సంస్కరణలు ట్రిబ్యునల్ క్రింద పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయడం సాధ్యం కాదని రెవెన్యూ అధికారులు చెప్పున్నారని మంత్రికి తెలిపారు. మరికొందరు రైతులకు ఆర్వోఆర్ చట్టం ద్వారా పాసు పుస్తకాలు మంజూరు కావడం లేదని పైకారణాల రీత్యా రైతులు జమీందారీ భూములపై రుణాలు, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, అన్నదాత సుఖీభవ, వంటి ఏ ప్రభుత్వ పథకాలు నుండి ప్రయోజనాలు పొందలేకపోతున్నారని, గ్రామంలోని సదరు రైతులు సుమారు 50 సంవత్సరాలకు పైగా అదే భూమిపై ఉండి వ్యవసాయం చేసుకుంటున్నామని, సదరు రైతులకు 99 సంవత్సరాల లీజు ఒప్పందం, మాజీ జమీందారుల నుండి అన్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు వారి వద్ద ఉన్నాయని మంత్రికి తెలియజేశారు. వీరందరూ సన్న, చిన్న కారు రైతులు కావడంతో కుటుంబ జీవనోపాధికి ఏకైక ఆధారం వ్యవసాయం మాత్రమేనని, కనుక నార్త్ వల్లూరు గ్రామంలోని సర్వే నెంబరు 350 నుండి 446 వరకు గల సుమారు 1100 ఎకరాల వ్యవసాయ భూములకు ఆర్వోఆర్ చట్ట ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేయడానికి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను అభ్యర్థించారు.

## ప్రహరీ గోడ కూలి పదో తరగతి విద్యార్థి మృతి... మంత్రి నారాలోకేష్ దిగ్భ్రాంతి

సాలూరు: పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రహరీ గోడ కూలడంతో పదో తరగతి విద్యార్థి అరుణ తేజ(15) మృతి చెందాడు. మరో విద్యార్థి యాకోబు గాయపడ్డాడు. ఉదయం పాఠశాల తరగతులు ముగిసిన తర్వాత మధ్యాహ్నం భోజనానికి విద్యార్థులను విడిచిపెట్టారు. భోజనానంతరం విద్యార్థులు ఆరుబయటకు వెళ్లారు. తిరిగి వచ్చి ప్రహరీపై కూర్చున్నారు. అదే సమయంలో శిథిలావస్థలో ఉన్న గోడ కూలిపోయింది. గోడపై కూర్చున్న విద్యార్థులు గాయపడ్డారు. ఇది గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు వారిని పక్కనే ఉన్న ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అరుణ తేజ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. యాకోబుకు ప్రథమ చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు మృతదేహంతో పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. పట్టణ సీఐ అప్పలనాయుడు సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబంతో మాట్లాడారు.

**మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా**

పాఠశాలలో ప్రహరీ గోడ కూలి విద్యార్థి మృతి చెందిన విషయాన్ని మంత్రి సంధ్యారాణి.. మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించి, బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు మంత్రి సంధ్యారాణి మీడియాకు వెల్లడించారు. అదేవిధంగా గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

# ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

**● శుద్ధ జల ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**



బాపట్ల (చైతన్యరథం): ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీటిని అందించడమే లక్ష్యమని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల రూరల్ మండలం, నందిరాజు తోటలో లుక్క శ్రీనివాసరావు, నాగలక్ష్మి గార్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'నాగలక్ష్మి' శుద్ధ జల ప్లాంట్‌ను సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీటిని అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదని నిర్వాహకులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలను నిరంతరం పాటిస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. శుద్ధమైన తాగునీరు ప్రజల ఆరోగ్యానికి ఎంతో కీలకమని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 'నాగలక్ష్మి' శుద్ధ జల ప్లాంట్ నిర్వాహకులు మంచి సేవలందిస్తూ మరింత అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాత జయప్రకాష్ నారాయణ, కందుల బాల కోటేశ్వరరావు, పరిశా గోపి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు

**● పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్ధా వెంకన్న**



విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం 53 వ డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ... గత రెండేళ్ల కూటమి పాలనలో ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా ఉన్నారని, పర్యటనలో ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. చేపల మార్కెట్‌లో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను మెరుగుపరిచి, వ్యాపారులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు, వ్యాపారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని బుద్ధా వెంకన్న పేర్కొన్నారు.

## జగన్ హయాంలో గ్రూప్-1 ఉద్యోగాల అవకతవకలపై ప్రజల దృష్టిని మళ్లించడానికే ఈ డ్రామాలు

**●ఆంధ్రప్రదేశ్ విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ : పోకూరి రాంబాబు**



అమరావతి (చైతన్యరథం): జగన్ హయాంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్ -1 పరీక్షల్లో ఎంపికైన 165 మంది అభ్యర్థుల్లో 160 మంది జవాబు పత్రాలు మార్పులు చేర్పులు జరిగాయని, 61 మంది ఓఎంఆర్ షీట్లలో వైటనర్‌తో దిద్దుబాట్లు జరిగాయని, జరిగిన అక్రమాలపై సిట్ తన రిపోర్టును హైకోర్టుకు సమర్పించింది. అడుగడుగునా ప్రతిభను పాతరేసి, వారి అవకాశాలను దెబ్బతీసిన జగన్... ఇప్పుడు గ్రూప్-1 బాగోతం బయటపడుతుందని ఎంతో పారదర్శకంగా 336 కేసులను ఎదుర్కొని జరిగిన మెగా డీఎస్సీ నియామకాలపై దుష్ప్రచారం మొదలుపెట్టారని ఏపీ విద్యా, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు వ్యాఖ్యానించారు. మెగా డిఎస్సిలో అవినీతి జరగలేదని, వారి ప్రతిభను కష్టాన్ని అవమానించేలా మాట్లాడితే ఊరుకోమని మాకు పాఠాలు చెప్పడమే కాదు గుణపాఠాలు చెప్పడం కూడా తెలుసని, రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఉద్యమించడం చూసి వైసీపీ నేతలకు వణుకు మొదలైందన్నారు.

**పదేపదే చెబితే అబద్ధం, నిజం అవుతుందనే భ్రమలో నుంచి బయటకు రావాలి**

నీ ఆరోపణల్లో నిజముంటే, యువత మరియు నిరుద్యోగులపై నిజంగా నీకు ప్రేమ ఉంటే నువ్వు, నీ ఎమ్మెల్యేలు రెండు సంవత్సరాలుగా ప్రజల సొమ్ముతో తీసుకునే జీతాలు,పొందుతున్న సౌకర్యాలను అనుభవిస్తూ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా దొంగల్లా తప్పించుకు తిరుగుతున్నారు. మీ ఆరోపణల్లో నిజం ఉంటే మీకు దమ్ముంటే సభలో చర్చకు రండి, సమాధానం చెప్పే దమ్ము ,నిజాయితీ మా కూటమి ప్రభుత్వానికి ఉంది.మా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డీఎస్సీపై చర్చకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికైనా ఈ డైవర్షన్ పాలిటిక్స్ వదిలి నువ్వు, నీ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి మీ ఆరోపణల్లో నిజముంటే ప్రజల తరపున ప్రశ్నించండి, సమాధానం చెప్పేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని అసెంబ్లీ సాక్షిగా తిప్పికొట్టిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**●మెగా డీఎస్సీపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు**



గుంటూరు (చైతన్యరథం): మెగా డీఎస్సీ వంటి పారదర్శక నియామక ప్రక్రియను తప్పుపడుతూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని గళ్ళా మాధవి విమర్శించారు. సోమవారం వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో జరుగుతున్న వర్షాకాల సమావేశాల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని, ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ నేతలు చేస్తున్న "దగా డీఎస్సీ" ప్రచారాన్ని అసెంబ్లీ సాక్షిగా తీవ్రంగా ఖండించారు. మెగా డీఎస్సీ కేవలం ఉద్యోగాల భర్తీ కార్యక్రమం కాదని, రాష్ట్ర భవిష్యత్తుపై పెట్టుబడి అని స్పష్టం చేశారు. అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి.... ఒక ఉపాధ్యాయ నియామకం అంటే కేవలం ఖాళీ పోస్టును భర్తీ చేయడం కాదని, రాబోయే తరాల డాక్టర్లు, ఇంజనీర్లు, అధికారులు, నాయకులను తీర్చిదిద్దే మహత్తర బాధ్యత అని పేర్కొన్నారు. అందుకే మెగా డీఎస్సీ నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించారని తెలిపారు. ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ, రాత్రింబవళ్లు కష్టపడి చదువుకున్న నిరుద్యోగ యువత జీవితాల్లో మెగా డీఎస్సీ కొత్త ఆశలు నింపిందన్నారు. యువగళం పాదయాత్రలో యువత సమస్యలను ప్రత్యక్షంగా చూసిన నారా లోకేష్ వారికి ఇచ్చిన హామీకి నిదర్శనమే ఈ మెగా డీఎస్సీ అని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మక నియామక సంస్థలు అనుసరించే కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానాన్ని (సీబీటీ) మెగా డీఎస్సీలో అమలు చేయడం ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేశారని, దివ్యాంగ అభ్యర్థుల అర్హతల పరిశీలన కోసం వైద్య బోర్డులను, క్రీడాకారుల ధ్రువీకరణ కోసం క్రీడా సంఘాలు, విశ్వవిద్యాలయాలు మరియు సంబంధిత సంస్థల ద్వారా నేరుగా పరిశీలన జరిపినట్లు వెల్లడించారు. నారా లోకేష్ విద్యాశాఖలో అమలు చేస్తున్న సంస్కరణలు రాష్ట్ర విద్యా వ్యవస్థను కొత్త దిశగా తీసుకెళ్తున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆయన కృషి చేస్తున్నారని, విద్యారంగానికి ఆదర్శవంతమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ నియామకాల విషయంలో తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక ముద్ర ఉందని, గతంలో లక్షలాది మంది ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబుదేనని గుర్తు చేశారు. మెగా డీఎస్సీపై వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు యువతను, ఉద్యోగులను, న్యాయవ్యవస్థను కూడా అవమానించేలా ఉన్నాయని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టులు వైసీపీ నేతల పిటిషన్లను కొట్టివేసినా కూడా నిరాధార ఆరోపణలు, నిరసనలు కొనసాగించడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు.

చైతన్యరథం

# కూటమి ప్రభుత్వ ముందుచూపే.. ఎల్‌నినో తీవ్రతకు సరైన పరిష్కారం

- వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రైతుల్ని ప్రభుత్వం అప్రమత్తం చేసింది
- తక్కువ నీటితో సాగయ్యే పంటల సాగు దిశగా రైతాంగాన్ని మళ్లించింది
- ఎల్ నినో తీవ్రతపై అసెంబ్లీలో చేపట్టిన లఘుచర్చలో మాట్లాడిన

శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): ఎల్‌నినో ప్రభావంపై ప్రజలు చాలా ఆందోళనకరంగా ఉన్నారని, ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణప్రాంత ప్రజలు కుటుంబపోషణ.. పిల్లల చదువు వంటి అంశాలపై తీవ్ర ఆందోళన చెందుతున్నారని, వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా ప్రజల్ని, ముఖ్యంగా రైతుల్ని అప్రమత్తం చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించడంతో, దేశంలో ఎల్‌నినో తీవ్రతను ఎదుర్కొంటూ, సరైన పరిష్కారాలతో ఏపీ ముందుకెళ్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో ఎల్‌నినోపై ప్రభుత్వం చేపట్టిన లఘుచర్చలో ఆయన మాట్లాడారు.

**208 మండలాల్లో కరువు ప్రభావం.. హై రిస్క్‌లో 122 మండలాలు..**

జులైలో 60శాతం లోటు వర్షపాతం నమోదైందని, ఆగస్ట్‌లో కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ రాష్ట్రంలో 208 మండలాల్లో ఓ మోస్తరు కరువు ప్రభావం ఉందని, వాటిలో 122 మండలాలు హై రిస్క్‌లో ఉన్నాయని ప్రభుత్వం గుర్తించిందన్నారు. రాబోయే 3 నెలల్లో మరో 40శాతం వరకు వర్షాభావ తీవ్రత ఉండొచ్చని వాతావరణ శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు సూచిస్తున్న నేపథ్యంలో పలు అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉందని ప్రత్తిపాటి తెలిపారు. వాతావరణం అనుకూలిస్తే, ఈ సమయానికి రాష్ట్రంలో 2.78 లక్షల హెక్టార్లలో పత్తిసాగు చేపట్టేవారని, కానీ ఇప్పటికి 1.07 లక్షల హెక్టార్లలో, 40 శాతం మాత్రమే సాగైందన్నారు. పత్తిసాగు లేకపోవడంతో స్పిన్నింగ్, జిన్నింగ్ మిల్లులు మూతపడే పరిస్థితులు ఏర్పడ్డాయని, దాంతో వాటిపై ఆధారపడిన లక్షల కుటుంబాలకు ఉపాధి కరువైందన్నారు. 15.14 లక్షల హెక్టార్లలో సాగు అవ్వాల్సిన వరి 4.70 లక్షల హెక్టార్లకు మాత్రమే పరిమితమైందన్నారు. అంటే కేవలం 31శాతం మాత్రమే సాగులోకి వచ్చిందన్నారు.

**రూ.3,400 కోట్లతో చేపట్టిన జలధార-జలహారతి కార్యక్రమంతో సత్ఫలితాలు..**

కొన్ని ప్రాంతాల్లో వేసవి కంటే దారుణమైన పరిస్థితులు ఉన్నాయన్న ప్రత్తిపాటి.. విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్కువ నీటితో సాగయ్యే పంటలు, పశుపోషణ, తాగునీటి సమస్య, ఆహార కొరతపై యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జలధార-జలహారతి కార్యక్రమంలో భాగంగా చెరువులు, ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, 0.79 మీటర్ల వరకు భూగర్భ జలాలు పెరిగినట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయన్నారు.

**వోల్టా చట్టం నిబంధనలు సవరించి... ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలి**

ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులు తాము సాగుచేసే ప్రతి పంటకు బీమా చేయించాలని, రైతులు విధిగా పంటలకు బీమా చేయించేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని, దీనివల్ల వారికి సాగు నష్టాల నుంచి కొంత ఊరట లభిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పంటల బీమా ప్రయోజనాలపై ప్రతి రైతు అవగాహన పెంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. తీవ్రమైన కరువు పరిస్థితులున్న పల్నాడు జిల్లాలో ముందుగా పశుగ్రాసం, తాగునీటి కొరత అధికంగా ఉండే అవకాశాలున్నాయన్నారు. పశుపోషకులకు అండగా నిలుస్తూ, పాల ఉత్పత్తి పెంచేందుకుగాను, గతంలో నిర్ణయించినట్టు పశువుల హాస్టళ్ల ఏర్పాటుపై ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టాలన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన రావిపాటి సాయికృష్ణ



గుంటూరు (చైతన్యరథం): అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆనవాయితీ ప్రకారం అమరావతి రాజధానిలోని వెంకటపాలెంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించే కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాలోకేష్‌ని మర్యాదపూర్వకంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సాయికృష్ణ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, పార్టీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సమస్యపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): కృష్ణా డెల్టాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల ప్రభావం గన్నవరం నియోజకవర్గంపైనా ఉందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన సమయంలో వైసీపీ నాయకులు ఈ అంశాన్ని తన నీచ రాజకీయాలకు వాడుకోవడం సరికాదని అసెంబ్లీలో స్పష్టం చేశారు. పట్టిసీమ నీరు గన్నవరం నియోజకవర్గం మీదుగా విజయవాడకు వెళ్లి, అక్కడి నుంచి ఏలూరు కాలువ ద్వారా తిరిగి గన్నవరం ప్రాంతానికి రావాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఎన్నికలు ముగిసిన అనంతరం ఓటమి చెందిన వైసీపీ నాయకుడు గతంలో ఏర్పాటు చేసిన మోటార్లను తొలగించారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా మోటార్ల ఏర్పాటుకు తన సొంత నిధులతో సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేసినట్లు గుర్తు చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాగునీటి సమస్యను రాజకీయంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. పోలవరం నుంచి 137.6 కిలోమీటర్ల వద్ద ఏలూరు కాలువకు అనుసంధానం చేయాలని తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే కోరినట్లు యార్లగడ్డ తెలిపారు. ఇందుకోసం రూ.38 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. ఏలూరు కాలువ పరిధిలోని సుమారు 80 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు ఈ పనులు ఉపయోగపడతాయని, ఏలూరు, దెందులూరు ప్రాంతాల రైతులకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఎనికేపాడు వద్ద యూటీ నిర్మాణానికి మరో రూ.36 కోట్లు కేటాయించి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ రెండు పనులకు గాను మొత్తం రూ.74 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం 5 వేల క్యూసెక్కుల నీటిని తరలించే సామర్థ్యం ఉందని, భవిష్యత్తులో దానిని 25 వేల క్యూసెక్కులకు పెంచే అవకాశం ఉందని యార్లగడ్డ చెప్పారు.

# కొనకంచిలో ఘనంగా 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం

- ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న నెట్టెం రఘురామ్
- కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత ప్రచారం



కొనకంచి (చైతన్యరథం): కొనకంచి గ్రామంలో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా ఎస్సీ కాలనీలో పర్యటించిన నెట్టెం రఘురామ్ అక్కడి ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై వివరాలు సేకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడమే "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికతో రైతులకు భరోసా

- పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు... కృష్ణా జలాలను రాయలసీమకు వినియోగించే దూరదృష్టి చంద్రబాబుదే

అమరావతి (చైతన్యరథం): ఎల్‌నినో ప్రభావం మరియు వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో సమగ్ర చర్యలు చేపట్టిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాల్లో వర్షాభావ పరిస్థితులు, రైతుల సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. వర్షపాతం లోటు ప్రభావం రైతులపై పడకుండా సాగునీరు, విద్యుత్, విత్తనాలు, పంటల బీమా, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం వంటి అంశాల్లో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. "కరువు పరిస్థితులు ఏర్పడిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే పరిస్థితిని అంచనా వేసి రైతులను రక్షించడమే చంద్రబాబు ప్రభుత్వ విధానం" అని స్పష్టం చేశారు.

**పట్టిసీమతో రెండు ప్రాంతాలకు ప్రయోజనం**

పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించడం వల్ల కృష్ణా జలాలను రాయలసీమ అవసరాలకు వినియోగించే అవకాశం ఏర్పడిందని జీవీ ఆంజనేయులు తెలిపారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు న్యాయం చేయాలన్న దూరదృష్టితోనే చంద్రబాబు ప్రభుత్వం పట్టిసీమను అమలు చేసిందని పేర్కొన్నారు.

**పోలవరం ప్రాజెక్టు పూర్తి - ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యం**

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని జీవీ ఆంజనేయులు తెలిపారు. పోలవరంతో పాటు రాష్ట్రంలోని కీలక సాగునీటి ప్రాజెక్టులను నిర్దిష్ట కాలపట్టిక ప్రకారం పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

**9 గంటల విద్యుత్ సరఫరా - ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం**

విద్యుత్ డిమాండ్‌లో సవాళ్లు ఉన్నప్పటికీ వ్యవసాయ రంగానికి 9 గంటల విద్యుత్ సరఫరా కొనసాగిస్తూ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని జీవీ ఆంజనేయులు తెలిపారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో రైతులు నష్టపోకుండా వరికి ప్రత్యామ్నాయంగా జొన్న, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ ద్వారా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.



**పంటల బీమా వ్యవస్థ పునరుద్ధరణ - రైతులకు తిరిగి భరోసా**

గత వైసీపీ పాలనలో పంటల బీమా వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని జీవీ ఆంజనేయులు విమర్శించారు. బీమా బకాయిలు, నిర్వహణ లోపాల కారణంగా రైతులకు అందాల్సిన రక్షణ దెబ్బతిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యలను పరిష్కరించి రైతులను తిరిగి పంటల బీమా పరిధిలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.

**రైతు సంక్షేమంపై కూటమి ప్రభుత్వ దృష్టి**

గత వైసీపీ పాలనలో కరువు పరిస్థితుల సమయంలో రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని జీవీ ఆంజనేయులు విమర్శించారు. పంట నష్టాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు సకాలంలో సహాయం అందలేదని పేర్కొన్నారు.

# సోలార్ కంచెతోనే ఏనుగుల దూకుడుకు కళ్ళెం



చిత్తూరు (చైతన్యరథం): జిల్లాలోని పలమనేరు మండలం టీఎస్ అగ్రహారంలో ఏనుగుల గుంపు బీభత్సం సృష్టించాయి. గ్రామంలోని పంట పొలాల్లోకి ప్రవేశించిన ఏనుగులు వరి, టమాటా పంటలను తొక్కి నాశనం చేశాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట పొలాల్లోకి వచ్చిన ఏనుగులు బోరు పైపులను సైతం ధ్వంసం చేయడంతో సాగునీటి సౌకర్యానికి కూడా నష్టం వాటిల్లిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయిన ఏనుగుల గుంపు పంట పొలాల నుంచి వెళ్లడం లేదని అన్నదాతలు చెబుతున్నారు. ఏనుగులను పొలాల్లోకి రానివ్వకుండా కట్టడి చేయడంలో అటవీ శాఖ అధికారులు విఫలమవుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. బాణసంచా, టపాకాయలు పేల్చి ఏనుగులను తరిమేందుకు ప్రయత్నించినా అవి బెదరడం లేదని వాపోతున్నారు. ఏనుగుల దాడులతో పంటలు, బోరు పైపులు ధ్వంసమై తీవ్రంగా నష్టపోయామని.. తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏనుగుల సంచారాన్ని అరికట్టేందుకు శాశ్వత పరిష్కారంగా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.



# వైభవంగా కుటాలమ్మ తల్లి కుంభాభిషేకం

## పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి (చైతన్యరథం): పట్టణంలోని మదనపల్లి రోడ్డులో కుటాలమ్మ తల్లి అమ్మవారి కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి పసుపులేటి సుధాకర్ ఆహ్వానం మేరకు సోమవారం రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. శ్రీ శ్రీ శ్రీ కుటాలమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు సుగవాసి ప్రసాద్ బాబుకు సాదర స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని సుగవాసి ప్రసాద్ బాబు ఆకాంక్షించారు.

# ఆర్టీసీలో పెరిగిన ప్రయాణాలు

ఒంగోలు (చైతన్యరథం): ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం (స్త్రీశక్తి) ప్రారంభమై డాది అవుతోంది. జిల్లాలో మొత్తం 485 ఆర్టీసీ బస్సులు నడుపుతుండగా, అందులో 421 'స్త్రీ శక్తి'కి కేటాయించారు. దీంతో పల్లె వెలుగు, అల్ష?ట్ర పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్‌బస్సులకు మరింత డిమాండ్ ఏర్పడింది. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని ప్రభుత్వం ప్రకటించడంతో ఆదరణ పెరిగింది. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాదిలో మహిళా ప్రయాణికుల సంఖ్య రెట్టింపు అయింది. గతంలో 35 శాతం మంది మాత్రమే స్త్రీలు, 65 శాతం పురుషులు ఆర్టీసీలో ప్రయాణించేవారు. స్త్రీశక్తి పథకం అమలు తరువాత గణాంకాలను పరిశీలిస్తే మహిళాప్రయాణికుల శాతం 56.96శాతానికి చేరింది.

## 4.43 కోట్ల మంది మహిళలకు లబ్ధి

ప్రకాశం రీజియన్ పరిధిలో ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్ద లూరు, పొదిలి, అద్దంకి ఆర్టీసీ డిపోలు ఉన్నాయి. 866 గ్రామాలకు అనుసంధానంగా 20 బస్ స్టేషన్లు ఉన్నాయి. వాటిపరిధిలో 484 ఆర్టీసీ బస్సులు ఉండగా వాటిలో 95 అద్దె ప్రాతిపదికన (హయ్యర్) నడుస్తున్నాయి. ఇవన్నీ రోజుకు 2లక్షల కిలోమీటర్లు ప్రయాణికుల కోసం రాకపోకలు సాగిస్తున్నాయి. అందులో 1.5 లక్షల మంది ప్రయాణి స్తున్నారు. ఇంతకుముందు ప్రకాశం రీజియన్‌కు రోజుకు రూ.77.51 లక్షల ఆదాయం చొప్పున నెలకు రూ.23.25 కోట్లు వచ్చేది. స్త్రీశక్తి పథకం అమల్లోకి వచ్చిన తరువాత నెలకు రూ.37.33 కోట్ల మేర ఆర్టీసీకి సమకూరుతోంది. ఆక్యుపెన్సీ రేషియో పెరగడంతో ఆదాయం నెలకు రూ.14 లక్షలకుపైన పెరిగింది.



# కనిగిరి ప్రాంతంలో విద్యాభివృద్ధికి మరో ముందడుగు



## ఎమ్మెల్యే ఉగ్ర కృషితో ఐఐఐటీ రాక

ఒంగోలు (చైతన్యరథం): కనిగిరి ప్రాంతంలో విద్యాభివృద్ధికి మరో ముందడుగు పడింది. విద్యార్థులకు కేవలం తరగతి గదులు, ప్రయోగశాలలకే పరిమితం కాకుండా చదువు, వసతి, వైద్యం, క్రీడలు, వినోదం, పచ్చదనం అన్నీ ఒకే ప్రాంగణంలో ఉండాలన్న లక్ష్యంతో ట్రిపుల్ ఐటీ భారీ క్యాంపస్ రూపకల్పనకు కసరత్తు జరుగుతోంది. మొత్తం 276.13 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిపాదిస్తున్న కాలేజీ సముదాయ ప్రణాళికలో 38 రకాల భవనాలు, మౌలిక వసతులకు స్థలాలను ప్రభుత్వం కేటాయించింది. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కృషి మేరకు కనిగిరి పట్టణ సమీపంలోని బల్లిపల్లి వద్ద ట్రిపుల్ ఐటీ కళాశాల ఏర్పాటుకు కార్యరూపం దాల్చింది. ప్రతిపాదిత ప్లాన్ ప్రకారం క్యాంపస్‌లో విద్యార్థులకు అవసరమైన అన్ని విభాగాలను ఒకేచోట ఏర్పాటుచేసేలా రూపొందించారు. పరిపాలనా భవనం, అకడమిక్ బ్లాక్‌తో పాటు ప్రయోగశాలలు, వర్క్‌ష?పలు, డ్రాయింగ్‌హాల్, లైబ్రరీ, స్టూ డెంట్ యాక్టివిటీ సెంటర్ వంటి వాటికి ప్రత్యేక వసతులు కల్పించనున్నారు. దశలవారీగా వీటిని సమకూరుస్తారు. ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో విద్యార్థుల వసతి అంశంపై ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక నిపుణులతో చర్చించారు. బాల, బాలికలకు వేర్వేరుగా హాస్టళ్లతో పాటు ప్రధాన క్యాంటిన్, వంటశాల వంటివి ఏర్పాటు చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని క్యాంపస్‌లో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. క్యాంపస్‌లోబోధన, బోధనేతర సిబ్బందికి కూడా వసతి సదుపాయాలు కల్పించనున్నారు. ఫ్యాకల్టీ, స్టాఫ్ క్వార్టర్‌లు, డైరెక్టర్ బంగ్లా, చాన్సలర్, వైస్ చాన్సలర్ గేట్ కార్యాలయం, అతిథి గృహాలకు స్థలాలను కేటాయించనున్నారు. విద్యార్థులు, సిబ్బందికి అవసరమైన సేవల కోసం బ్యాంకు, పోస్టాఫీసు కూడా క్యాంపస్‌లో ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించారు. అంతర్గత సీసీ రోడ్లు, డ్రైయిన్లు, పార్కింగ్, ప్రధానగేటు, పైలాన్, కాంపౌండ్ వాల్ వంటి సదుపాయాలతో పాటు విద్యుత్ కోసం పవర్‌హౌస్, జనరేటర్ రూమ్ ఏర్పాటు చేయనున్నారు. తాగునీటి కోసం పంప్‌హౌస్, వాటర్‌ట్యాంక్, ఆర్వో ప్లాంట్, వాటర్ ట్రీట్‌మెంట్ సదుపాయాలు, మురుగునీటి నిర్వహణకు సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనతో సిద్ధంగా ఉన్నట్లు సమచారం. విద్యతో పాటు శారీరక, మానసిక వికాసానికి ప్రాధాన్యం ఇచ్చేలా వసతులకు పెద్దపీట వేయనున్నారు. క్రికెట్, ఫుట్‌బాల్ మైదానాలతో పాటు బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, వాలీబాల్ కోర్టులు కూడా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. అదేవిధంగా జాగింగ్ ట్రాక్, పాత్‌వేలు, స్విమ్మింగ్ పూల్‌తో పాటు తదితర కార్యకలాపాలకు కూడా అవకాశం కల్పించేందుకు కసరత్తు చేస్తున్నారు. అదేవిధంగా యోగా హాల్, ఫుడ్‌కోర్టు, షాపింగ్ కాంప్లెక్స్, క్లబ్‌హౌస్, గెస్ట్‌రూంలతో పాటు ఓపెన్ ఎయిర్ థియేటర్, బోటింగ్ పాయింట్‌ఏర్పాటు కానుంది. దాంతోపాటు ఔషధ మొక్కల వనం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టనున్నారు.



# అధికార, విపక్ష హోదాలను ప్రజలు నిర్ణయిస్తారు

## వైసీపీ ముఠాకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి క్లాసు

కోవూరు (చైతన్యరథం): ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు ఇస్తే వస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ వైసీపీ, జగన్ వైఖరిని తూర్పారబట్టారు. వైసీపీ పార్టీ కనీసం ప్రతిపక్ష హోదాకు కూడా పనికిరాదని ప్రజలు భావించారన్నారు. అందుకే ప్రతిపక్ష హోదాకు అవసరమైన సీట్లు కూడా ఇవ్వలేదన్నారు. శాసనసభ్యుల ప్రధాన బాధ్యత అసంబ్లీలో చట్టాలు చేయడమన్నారు. అసలు అసెంబ్లీకే వెళ్ళనప్పుడు, వారికి శాసనసభ్యుడిగా కొనసాగే హక్కే లేదన్నారు. 1984లో ఇందిరాగాంధీ హత్య అనంతరం, జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి కేవలం రెండు సీట్లే వచ్చాయన్నారు. 1991లో రాజీవ్ గాంధీ హత్యానంతరం, తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో డీఎంకేకు కేవలం రెండు సీట్లే వచ్చాయని, అయినా ఆ రెండు పార్టీలు సభకు వెళ్లి పోరాడాయి తప్ప జగన్ లాగా ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వెళతామని చెప్పలేదన్నారు. చట్టసభలో ప్రజాసమస్యలు ప్రస్తావనకు సంఖ్యా బలంతో పనిలేదన్నారు. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే చాలన్నారు. గతంలో అనేక మంది నాయకులు నిరూపించారని గుర్తు చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు, చంద్ర రాజేశ్వరరావు ఓంకార్, నర్రా రాఘవ రెడ్డి లాంటి నాయకులు ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా లేకుండానే నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలను గడగడ లాడించారని గుర్తు చేశారు.

# రెండేళ్లలో రూ. 3 వేల కోట్లతో రాప్తాడు అభివృద్ధి

## ఎమ్మెల్యే పరిటాల సునీత నియోజకవర్గ ప్రగతి నివేదిక, అంకితభావంతో పని చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ కితాబు



రాప్తాడు (చైతన్యరథం): రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో రాప్తాడు నియోజకవర్గంలో 3వేల కోట్ల రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వివరించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె మంత్రి లోకేష్‌ను ఆయన ఛాంబర్‌లో ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఆమె వేయించిన ప్రచార పత్రాన్ని అందజేశారు. అందులో ఉన్న అంశాలను చూసి.. పలు ప్రాజెక్టుల గురించి ప్రత్యేకంగా ఆరా తీశారు. ఇందులో ప్రధానంగా సంక్షేమానికి రూ.1208.65 కోట్లు, అభివృద్ధి కోసం రూ.1700.74 కోట్లు.. మొత్తం రూ.2919.39 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మాత్రమే రూ.433కోట్లు, మహిళల రుణాలుకు రూ.516కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.136కోట్లు తల్లికి వందనంకు రూ.110 కోట్లు అందజేసినట్లు చెప్పారు. జీడిపల్లి రిజర్వాయర్ నుండి పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ నిర్మాణంతో పాటు సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం, నియోజకవర్గంలో ఇతర చెరువుల మరమ్మత్తులకు 810 కోట్లకు అనుమతులు మంజూరయ్యాయన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్లకు 70కోట్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.11కోట్లు, 220 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్టు వివరించారు. ఒక నియోజకవర్గానికి రెండేళ్లలో 3వేల కోట్లు కేటాయించడం అనేది చిన్న విషయం కాదని.. ఈసందర్భంగా మంత్రి నారా లోకేష్ అన్నారు. నియోజకవర్గం కోసం అంకితభావంతో పని చేస్తున్నారన్నారని కితాబిచ్చారు. ఇదే స్ఫూర్తితో మరింత అభివృద్ధి దిశగా వెళ్లాలని మంత్రి లోకేష్ సూచించారు.



# భక్తులతో పోటెత్తిన సిరిగిరులు

శ్రీశైలం (చైతన్యరథం): శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. శని, ఆదివారం ప్రభుత్వ సెలవు రోజులు కావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల భక్తులతో క్షేత్రం కిక్కిరిసిపోయింది. ఆదివారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు స్వామి, అమ్మవార్లను సుమారు 50 వేల మంది అలంకార దర్శనాలు చేసుకున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. శ్రావణమాసంలో క్షేత్ర సందర్శనానికి వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాట్లు, అన్నప్రసాద వితరణ, క్యూలైన్లు కంపార్టుమెంట్లలో అల్పాహారం, మంచినీరు, పాలు, మజ్జిగ ఇవ్వడానికి ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# కాకాణి కబ్జాలపై కూటమి కన్నెర్ర



నెల్లూరు (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లో భూ అక్రమాలు జరిగినట్లు విజిలెన్స్ విచారణలో బయటపడింది. వైసీపీ నేతలతో అంటకాగిన పలువురు అధికారులు... ఇష్టారాజ్యంగా భూములను, స్థలాలను పందారం చేసినట్లు తేలింది. వెంకటచాలం మండలం కనుపూరు బిట్ – 1లో దేవాదాయశాఖ భూముల్లో జగనన్న లే అవుట్ నిర్మించారని, 185 మందికి పట్టాలు పంపిణీ చేశారని, 310 స్థలాలకి పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు అయినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. అలాగే, సర్వేపల్లి బిట్ – 2లో కోర్టుల్లో ఉన్న 57.16 ఎకరాల భూములని మాజీ మంత్రి కాకాణి అల్లుడికి చెందిన జేకేఎస్ ఇండస్ట్రియల్ అండ్ సప్లై చైన్ మేనేజ్మెంట్ సంస్థకి అధికారులు కారుచౌకగా కట్టబెట్టిన వైనం వెలుగులోకి వచ్చింది. విజిలెన్స్ నివేదికల ఆధారంగా చర్యలకు కూటమి ప్రభుత్వం ఉపక్రమించింది. ఆరుగురు తహశీల్దార్లు, ఆర్ఐ, సర్వేయర్, వీఆర్వోలపై అభియోగాలు నమోదు చేసిన అధికారులు.. పదిరోజుల్లో వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో అక్రమాలకు పాల్పడిన అధికారులు, సిబ్బందిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో రెవెన్యూశాఖ అధికార వర్గాల్లో హై టెన్షన్ నెలకొంది.

# ఆశలు రేపుతున్న ఉల్లి సాగు



కర్నూలు (చైతన్యరథం): ప్రస్తుతం ఉల్లి పంటపై రైతన్నకు ఆశ పెరుగుతుంది. ఇటీవల ఆశాజనకంగా ధర పలుకుతుండటంతో ఉల్లి సాగుపై రైతులు మక్కువ చూపుతున్నారు. ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాలలో బావులు, బోర్ల కింద రైతులు ఉల్లిసాగు చేస్తున్నారు. గత రెండు నెలల క్రితం వరకు ఉల్లి పంటకు గిట్టుబాట ధర లేకపోవడతో అటువైపు మక్కువ చూపలేదు. అయితే ఇటీవల ధర పెరగడంతో మళ్లీ సాగుకు ఇష్టపడుతున్నారు. ఒక ఎకరం ఉల్లి పంట సాగుకు రూ. 80వేల నుంచి రూ. 90వేల వరకు పెట్టుబడి అవుతుంది. పంట చేతికి అందే సమయానికి ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గోనెగండ్ల, ఎమ్మిగనూరు, నందవరం, మండలాల పరిధిలో ఇప్పటికే బావులు, బోర్ల కింద దాదాపు 4500 ఎకరాలలో పంటను సాగు అయింది. ప్రతి ఏడాది డివిజన్‌లో 10 వేల ఎకరాల పైగానే ఉల్లి పంటసాగు కావాల్సి ఉంది. అయితే ఈ ఏడాది పండిన పంటకు గిట్టు బాటు ధర లేక పోవడంతో సాగు తగ్గింది. ప్రస్తుతం 50 శాతం సాగు అవుతుంది. గత రెండు నెలల వరకు ఉల్లి పంటను సాగు చేసేందుకు రైతులు ముందుకు రాక పోవడంతో ఉల్లి నారకు గిట్టుబాటు ధర లభించలేదు. అయితే 20 రోజులుగా ఉల్లి పంటను సాగు చేసేందుకు రైతులు ముందుకు రావడంతో ఉల్లినారాకు మంచి ధరపలుకుతుంది. గోనెగండ్ల మండలంలో వందల ఎకరాల మేర ఉల్లినారు వేసి రైతులు అమ్మకాలు జరుపుతున్నారు. ఇప్పుడు ఉల్లి పంట సాగుచేసినా పంట చేతికి అందే సమయానికి ఉల్లి నిల్వలు చప్పుకోదగ్గ స్థాయిలో లేకపోతాయని, ఆ సమయంలో ఇతర రాష్ట్రల నుంచి కూడా ఉల్లి వచ్చేందుకు ఆలస్యం అవుతుంది, కావున ముందుగా పండిన ఉల్లి పంట అమ్మకానికి రావడంతో మంచి డిమాండ్ పలుకుతుందని రైతులు ఆశిస్తున్నారు.

# డ్రోన్ సిటీలో సిద్ధమవుతున్న రహదారులు

## స్థల సందర్శనకు రానున్న కేంద్ర మంత్రి కింజెరపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు బీసీ, టీజీ తదితరులు



కర్నూలు (చైతన్యరథం): దేశంలోనే అతిపెద్ద డ్రోన్ హబ్ ఏర్పాటు చేయనున్న ఓర్వకల్లు ప్రాంతంలో భూములను పరిశీలించేందుకు మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజెరపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఏపీఐఐసీ ఎండీ దినేష్ కుమార్, ఏపీ ప్రిన్సిపల్ సెక్రటరీ యువరాజ్ రానున్నట్లు తహసీల్దార్ విద్యాసాగర్ తెలిపారు. ఓర్వకల్లు మండలంలోని పాలకొలను, చింతలపల్లె, కొమరోలు గ్రామాల పొలిమేరల్లో 300 ఎకరాల స్థలంలో డ్రోన్ హబ్ ఏర్పాట్లుకు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే భూములను ఏపీఐఐసీ స్వాధీనం చేసుకుని రైతులకు నష్టపరిహారం కూడా అందించింది. అయితే.. చింతలపల్లె గ్రామంలో సాగులో ఉన్న కొద్ది మంది రైతులకు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంది. ఈ విషయంపై కలెక్టర్ ఏ.సిరిని రైతులు కోర గా.. విచారణ చేసి నష్టపరిహారం ఇవ్వాలని ఆర్డీవో సందీప్ కుమార్‌ను ఆదేశించారు. రూ.1000 కోట్ల పెట్టుబడులతో డ్రోన్ పాలసీ 2024–29 ఏపీ డ్రోన్ కార్పొరేషన్ రూపొందించింది. రూ.3వేల కోట్ల రాబడి లక్ష్యంగా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అలాగే ఇప్పటికే డ్రోన్ హబ్ పనుల నిమిత్తం రూ.25 కోట్ల నిధులు మంజూరయ్యాయి.

520 ఎకరాల్లో భవ్య ప్రాజెక్టుకు రూ.500 కోట్లు నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల కోసం కేటాయించారు. కేంద్ర మంత్రి రానున్న సందర్భంగా పను లు ముమ్మరంగా సాగుతున్నాయి. బహిరంగ సభకు 4 ఎకరాల్లో టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు.

## మెల్‌బోర్న్ భారత కాన్సులేట్ జనరల్‌తో

# ఏపీఎన్‌ఆర్‌టీ ప్రతినిధుల సమావేశం



◆ తెలుగు ప్రవాసీయుల సమస్యలపై చర్చ

◆ సమన్వయంతో పనిచేస్తామని వెల్లడి

**మెల్‌బోర్న్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా నియమించిన ఏపీఎన్ఆర్‌టీ (ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ) సమన్వయ కర్తలు, మెల్‌బోర్న్ ప్రతినిధులు స్థానిక భారత కాన్సులేట్ కార్యాలయంలో కాన్సులేట్ జనరల్ అనీష్ రాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. దాదాపు గంటన్నరపాటు సాగిన ఈ సమావేశంలో ఆస్ట్రేలియాలోని తెలుగు ప్రవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చించారు. విక్టోరియా, ఆస్ట్రేలియా వ్యాప్తంగా నివసిస్తున్న తెలుగు ప్రవాసుల సంక్షేమం, అత్యవసర సమయాల్లో సహాయ సమన్వయం, కమ్యూనిటీ గ్రీవెన్స్‌లను అధికారులకు చేరవేసే విధానంపై చర్చించారు. ప్రమాదాలు, ఆసుపత్రి అత్యవసర పరిస్థితులు, మరణాలు, పాస్‌పోర్ట్ సమస్యలు, కుటుంబ అత్యవసర వేళల్లో అవసరమైన సాయాన్ని వేగంగా అందించేందుకు ఏపీఎన్ఆర్‌టీ-కాన్సులేట్ మధ్య బలమైన సమన్వయం ఉండాలని ప్రతినిధులు కోరారు. ఈ మేరకు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భారత కాన్సులేట్, ప్రవాస తెలుగువారి మధ్య ఏపీఎన్ఆర్‌టీ బాధ్యతాయుతమైన వారధిగా పనిచేస్తుందని ప్రతినిధులు స్పష్టం చేశారు. ప్రవాసులకు సేవలు, సమస్యల పరిష్కారంలో సరైన మార్గదర్శనం, ప్రభుత్వ వ్యవస్థలతో సమర్థవంతమైన అనుసంధానం తమ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రవాస తెలుగు కమ్యూనిటీ అభ్యున్నతి కోసం భవిష్యత్తులోనూ కాన్సులేట్‌తో కలిసి మరింత సమన్వయంతో పనిచేస్తామని వారు తెలిపారు.



## భోగాపురం నుంచి సింగపూర్‌కు విమానం

- సర్వీసును ప్రారంభించడం చిరస్మరణీయమైన క్షణం
- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు భావోద్వేగం

**భోగాపురం:** విజయనగరం ఎంపీగా భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సింగపూర్‌కు తొలి అంతర్జాతీయ విమాన సర్వీసుకు జీఎంఆర్ సంస్థ ప్రతినిధులతో కలిసి ప్రయాణికులకు టికెట్లు అందించి ప్రారంభించడం చిరస్మరణీయమైన క్షణమని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. ఉత్తరాంధ్ర చరిత్రలో ఇదొక అపురూపమైన ఘట్టమని అభివర్ణించారు. విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాలు మరింత సులభతరం కావడంతో పాటు పర్యాటకం, వాణిజ్యం, పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు కొత్త ఊతం లభించనుందని.. సింగపూర్‌కు తొలి అంతర్జాతీయ ప్రయాణం చేస్తున్న ప్రతి ప్రయాణికుడికి శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి ఈ ఆనంద క్షణాలను పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధిపై ప్రయాణికుల ప్రశంసలు మరింత ఆనందాన్ని కలిగించాయని, భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రెక్కలు తొడిగే మహత్తర మైలురాయిగా అభివర్ణించారు.

## నిమ్స్ వైద్యుడికి అమెరికాలో అరుదైన గౌరవం

**అమెరికా:** యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ ఫ్లోరిడా (యూసీఎఫ్) 'ఇండియా సెంటర్' ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే అకడమిక్ కార్యక్రమం 'సైంటిస్ట్ ఇన్ రెసిడెన్స్'కు నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో న్యూరో సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ తిరుమల్ ఎర్రగుంట ఎంపికయ్యారు. న్యూరో సర్జరీ విభాగంలో ఈ అరుదైన గుర్తింపు పొందిన తొలి భారతీయుడిగా ఆయన ఘనత సాధించారు. ఆగస్టు 9 నుంచి 16 వరకు అమెరికాలో కొనసాగుతున్న ఈ విద్యా సంబంధిత కార్యక్రమంలో తిరుమల్ పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా యూసీఎఫ్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్‌లో కార్యక్రమం ముగింపు రోజు ఆయన ప్రత్యేక ఉపన్యాసం ఇవ్వనున్నారు. వర్సిటీ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, ప్రవాస భారతీయులతో సమావేశమై ఆధునిక వైద్య విద్య, న్యూరో సర్జరీలో అత్యాధునిక విధానాలు, వైద్యరంగంలో కృత్రిమ మేధ (ఏఐ) వాడకం, భారత్ - అమెరికా సంస్థల మధ్య పరస్పర సహకారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఆగస్టు 15న ఓర్లాండోలోని ఇండియా సెంటర్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య దినోత్సవంలో అతిథిగా హాజరవుతారు.



# సిలికానాంధ్ర రజతోత్సవం అద్భుతం

◆ గిన్నిస్ రికార్డులకు వేదికగా కార్యక్రమం

**అమెరికా:** సిలికానాంధ్ర తన 25 సంవత్సరాలు వేడుకను విభిన్నంగా చేయడంతో పాటు గిన్నిస్ రికార్డులను సృష్టించడం విశేషం. సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆనంద కూచిభొట్ల, ప్రస్తుత అధ్యక్షురాలు సత్యప్రియ తనుగులతో పాటు సిలికానాంధ్ర టీమ్, వలంటీర్లు ఎంతో శ్రమించి ఈ వేడుకను అద్భుతంగా దిగ్విజయం చేశారు. కాలిఫోర్నియా రాష్ట్రం ఓక్లాండ్ ఎరీనా వేదికగా 'సిలికానాంధ్ర' రజతోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మూడు గిన్నిస్ రికార్డులను ఈ రజతోత్సవ వేడుకల్లో సాధించడం విశేషం. ఆంధ్రప్రదేశ్ నుంచి అతి పురాతన కాడ ఒగ్గు కథ చెప్పడానికి మిద్దె రాములుగారి మనవడు మిద్దె పరశురామ్ అమెరికాకు వచ్చి బృందంతో ఒగ్గు కథ చెప్పారు. అమెరికాలో వివిధ నగరాల్లో నివసిస్తూ శాస్త్రీయ నాట్యం, సంగీతం నేర్పిస్తూ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గురువులను ఈ సందర్భంగా సత్కరించడం విశేషం. ఈ రజతోత్సవ వేడుకల్లో వివిధ కళా ప్రదర్శనలకు గురువులుగా నిలిచిన ప్రముఖ గురువులను సిలికానాంధ్ర అధ్యక్షురాలు ప్రియ తనుగుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ వేడుకలకు అతిథులుగా బీజేపీ సీనియర్ నేత కె.మురళీధరరావు, అధికార ప్రతినిధి వామరాజు సత్యమూర్తి, పూర్వ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, రాజ్యసభ పూర్వ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ప్రముఖ కవి, రచయిత జొన్నవిత్తుల తదితరులు హాజరయ్యారు.

**పాల్గొన్న సంగీత దిగ్గజాలు**

భారతదేశం నుంచి ప్రఖ్యాత సంగీత దిగ్గజాలు ఈ రజతోత్సవ వేడుకల్లో పాల్గొనడం విశేషం. అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన విద్వాంసులు, సంగీత కళానిధి డాక్టర్ త్రిచి శంకరన్, ప్రఖ్యాత కర్ణాటక గాయకుడు, కంపోజర్, ఆర్ట్స్ ఎంటర్‌ప్రెన్యూర్ విద్వాన్ కేఎన్ శశికిరణ్, మృదంగ నాదమణి, సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత విద్వాన్ పత్రి సతీష్ కుమార్, కర్ణాటక సంగీత దిగ్గజం, సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత 'కళైమామణి' తిరువారూర్ వైద్యనాథన్, ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసురాలు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత విదుషి సుధా రఘునాథన్‌తో పాటు యువ గాయనీ గాయకులు ఎందరో పాల్గొన్నారు.

**సంగీతామృత వర్షిణ,**
**శతక శంఖారావాలకు గిన్నిస్ రికార్డులు**

14వ శతాబ్దం నాటి తెలుగు వాగ్గేయకారులు అన్నమయ్య, రామదాసు, త్యాగయ్య, ముత్తుస్వామి దీక్షితులతో పాటు బాలమురళీకృష్ణలు రచించి పాడిన స్వరాలను అమెరికాలోని శాస్త్రీయ సంగీతం నేర్చుకుంటున్న పిల్లలు, పెద్దవారితో కలిపి ఒకచోట చేర్చి వారి చేత ఈ పాటలను పాడించాలన్న ఆలోచన నుంచి పుట్టింది సంగీతామృత వర్షిణి. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి వచ్చిన అధికారి మిస్టర్ మైకేల్, ఆయన బృందం ఓక్లాండ్ ఎరీనాలో లైన్ లైన్ తిరుగుతూ మనిషి మనిషిని కౌంట్ చేసుకుంటూ ఉండటం ప్రత్యక్షంగా కనిపించింది. ఫైనల్‌గా 996 మంది శాస్త్రీయ సంగీత గాయకులు కలిసి సంగీతామృతాన్ని కురిపించారు. ఆ తర్వాత గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారి మైఖేల్ స్టేజ్ మీదకు వచ్చి కాలిఫోర్నియా రాష్ట్రంలో ఓక్లాండ్ స్టేడియంలో 996 మంది కలిసి ఈ విధంగా ఒకేసారి పాడటం ఒక రికార్డుగా డిక్లేర్ చేశారు. ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆనంద్ కూచిభొట్లకు, ప్రస్తుత అధ్యక్షురాలు సత్యప్రియ తనుగులకు అందజేశారు. శతక శంఖారావం కార్యక్రమం కూడా గిన్నిస్ రికార్డును సాధించింది. సుమతి శతకం, వేమన శతకంలోని పద్యాలు అమెరికాలో తెలుగు పిల్లలకి తెలుగు నేర్పించాలన్న ఉద్దేశంతో 2007లో ప్రారంభమైన సిలికానాంధ్ర మనబడి 2026కి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతక శంఖారావం నిర్వహించారు. సుమతి, వేమన శతకాలలోని పద్యాలను చెప్పడమే ఈ కార్యక్రమం. 1712 మంది కూర్చుని 18 పద్యాలను లయబద్ధంగా చూడకుండా చెప్పటంతో గిన్నిస్ అధికారి మైఖేల్ స్టేజ్ మీదకు వచ్చి రికార్డు అని ప్రకటించారు.



**అహో అనిపించిన దక్ష యజ్ఞం**

సిలికానాంధ్ర సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఓక్లాండ్ ఎరీనా స్టేడియంలో ఈ మహా అద్భుతం జరిగింది. పౌరాణిక నాటకాలను ప్రోత్సహించే సిలికానాంధ్ర సంస్థ ఈసారి ఈ దక్ష యజ్ఞం నాటకం ప్రదర్శించి సంచలన రికార్డు సృష్టించింది. ఏడు వేలకు మందికి పైగా ప్రేక్షకులు ఈ నాటకాన్ని తిలకించడం విశేషం. పరోక్షంగా లక్షల మంది తిలకించారు. ఇది కూడా ఒక రికార్డుగా చెప్పుకోవచ్చు. మొత్తం 120 మంది కళాకారులు దక్ష యజ్ఞంలో వివిధ పాత్రలు పోషించారు. తెర వెనుక మరో 32 మంది శ్రమించి రక్తి కట్టించారు. ఈ సాహసానికి చిరునామా మరెవరో కాదు...దిలీప్ కొండిపర్తి.. సిలికానాంధ్ర పూర్వ అధ్యక్షులు.

**సిలికానాంధ్ర 25 ఏళ్ల ప్రయాణం**

సిలికానాంధ్ర వ్యవస్థాపకుడు ఆనంద్ కూచిభొట్ల 25 ఏళ్ల ప్రస్థానంపై మాట్లాడుతూ సరిహద్దులను చెరిపివేయడానికి, మన మాతృభాషను గౌరవించుకోవడానికి ఈ రజతోత్సవ వేడుకల్లో సాధించిన 3 చారిత్రాత్మక మైలురాళ్లు బలాన్నిచ్చాయని పేర్కొన్నారు. డజనుకు పైగా గిన్నిస్ ప్రపంచ రికార్డులను గర్వంగా సొంతం చేసుకోవడానికి ఈ నిరంతర కార్యక్రమాలు దోహదపడ్డాయని వివరించారు. ఈ చారిత్రాత్మక ఘట్టానికి ప్రాణం పోసిన ప్రతిఒక్కరికీ సిలికానాంధ్ర తరపున ధన్యవాదాలు తెలిపారు. మన సంస్కృతి అనే సరస్సులో తెలుగు భాషా కమలాలు వికసిస్తూనే ఉంటాయి.. సిలికానాంధ్రను ఒక నిజమైన గ్లోబల్ కుటుంబంగా మార్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉగ్రవాద నెట్‌వర్క్‌ను నాశనం చేశాం..

పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ మద్దతు కలిగిన షహజాద్ భట్టీ నెట్‌వర్క్ అనే ఉగ్రవాద గ్రూప్‌ను పూర్తిగా నాశనం చేసినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే.. ఆ గ్రూప్‌నకు చెందిన 200 మందికిపైగా సభ్యుల్ని అరెస్టు చేసినట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తద్వారా దాని విధ్వంసకర దాడుల ప్రణాళికలను భగ్నం చేసినట్లు తెలిపారు. ఉగ్రవాదం విషయంలో భారత్ కఠిన వైఖరికి ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు. షహజాద్ భట్టీ నెట్‌వర్క్‌కు అనేక ఉగ్ర కార్యకలాపాల్లో ప్రమేయం ఉంది. ఈ క్రమంలోనే భారత భద్రతా దళాలు ఇటీవల 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో సమన్వయంతో కూడిన ఆపరేషన్లు నిర్వహించాయి. ఈ కార్యకలాపాల్లో పాలు పంచుకుంటున్న 200 మందికి పైగా అరెస్టు చేసి.. భట్టీ నెట్ వర్క్‌ను నాశనం చేశాయి. ఐఎస్ఐ నిధులతో నడిచే ఈ గ్రూప్ నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆయుధ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టళ్లు, తూటాలు, గూఢచర్యం కోసం ఉపయోగించిన సీసీటీవీ కెమెరాలు సహా పెద్దఎత్తున సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయని అమిత్ షా తెలిపారు.

ఇదిలా ఉండగా.. గత నెలలో మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) రాష్ట్రవ్యాప్తంగా ఓ భారీ ఆపరేషన్ చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్‌కు చెందిన గ్యాంగ్ స్టర్ షహజాద్ భట్టీతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై 112 మందిని అధికారులు ప్రశ్నించారు. గ్యాంగ్ స్టర్ భట్టీ సోషల్ మీడియా వేదికల ద్వారా దేశ వ్యతిరేక కార్యకలాపాల వైపు యువతను ఆకర్షించడానికి, వారిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఏటీఎస్ అధికారి ఒకరు తెలిపారు. ప్రభుత్వ వివరాల ప్రకారం.. షహజాద్ భట్టీ నెట్‌వర్క్ అనేది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక ఉగ్రవాద గ్రూప్. భారత్‌లో పలు బాంబు దాడులు, హత్యల వెనుక దీని హస్తం ఉంది. పోలీస్, రక్షణ, మతపరమైన ప్రదేశాలను రెక్కీ చేసేందుకు, గూఢచర్యం కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు స్థానిక మధ్యవర్తులకు డబ్బు చెల్లిస్తోంది. భట్టీపై పలు కేసులను ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ లో అతడిని పరారీలో ఉన్న నిందితుడిగా పేర్కొంటూ ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసింది.

# ఎన్టీఏ ప్రక్షాళనకు శ్రీకారం

**- 50 మందికి పైగా సిబ్బంది తొలగింపు**
**- నూతనంగా 10 కీలక పోస్టుల ఏర్పాటు**



జాతీయ పరీక్షల విభాగం (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ– ఎన్‌టీఏ) ప్రక్షాళనకు కేంద్రం చర్యలు ప్రారంభించింది. నీట్ యూజీ –2026 పేపర్ లీక్, యూజీసీ నెట్ పరీక్షల్లో లోపాలు.. పరీక్షల రద్దు.. ఇలా వరుస పరిణామాలతో కేంద్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్‌టీఏ ప్రక్షాళన దిశగా అడుగులు వేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే దాదాపు 50 మందికి పైగా సిబ్బందిని తొలగించినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వీరి స్థానంలో 10 కొత్త వృత్తిపరమైన పోస్టులు ఏర్పాటు చేసి, నియామకాలు చేపట్టాలని ఎన్‌టీఏ భావిస్తోందని సమాచారం.

ఈ క్రమంలోనే కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి.. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దీప్తి గౌర్ ముఖర్జీ, ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఇతర సీనియర్ అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎన్‌టీఏ తమ సమగ్ర పరీక్షా విధానాన్ని సంస్కరించడానికి తీసుకున్న చర్యల గురించి కేంద్రమంత్రికి వివరించారు.

50 మందికి పైగా ఎన్టీఏ సిబ్బందిని తొలగించి.. 10 కొత్త వృత్తిపరమైన కీలక పోస్టులకు ప్రకటనలు జారీ చేసి, నియామకాలు చేపడుతున్నట్లు కేంద్రమంత్రికి అధికారులు తెలిపారు. వీటిలో చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్, టెస్ట్ సెక్యూరిటీ జనరల్ మేనేజర్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అండ్ సైకోమెట్రిక్స్ జనరల్ మేనేజర్ వంటి పోస్టులు ఉండనున్నాయి. సైబర్–సెక్యూరిటీ, సైకోమెట్రిక్స్, ప్రశ్నపత్ర రూపకల్పన, ఇతర ప్రత్యేక రంగాల కోసం బీమా ప్రైవేట్ రంగం నుండి డొమైన్ నిపుణులను కూడా తీసుకోనున్నట్లు సమాచారం.

**పరీక్ష భద్రతలో సమగ్ర ప్రక్షాళన..**

నిర్ధారిత పరీక్షా నిబంధనలను కచ్చితంగా పాటించేలా చూడాలని, కాన్ఫిడెన్షియల్ ఆపరేషన్స్ నిర్మాణాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని ఎన్‌టీఏను కేంద్ర విద్యాశాఖ మంత్రి ఆదేశించారు. అన్ని పరీక్షా ప్రక్రియలపై సమగ్ర ఆడిట్ నిర్వహించి, తీసుకున్న దిద్దుబాటు చర్యలపై నివేదిక సమర్పించాలని ఎన్టీఏను కోరారు. పరీక్షల నిర్వహణలోని వివిధ దశలలో వ్యవస్థలను బలోపేతం చేయడం, లోపాలను మూలంలోనే నివారించడం లక్ష్యంగా పని చేయాలని అధికారులకు కేంద్రమంత్రి దిశానిర్దేశం చేశారు.

# బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా పురందేశ్వరి

**- పార్టీ నూతన జాతీయ కార్యవర్గం ఏర్పాటు**

బీజేపీ అధిష్ఠానం పార్టీ నూతన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించింది. పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నేతృత్వంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులుగా దగ్గుబాటి పురందేశ్వరి, వసుంధరా రాజె, రామ్ మాధవ్ సహా 13మంది పేర్లను ప్రకటించారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా స్మృతి ఇరానీ పేరు ప్రకటించారు. పార్టీ జాయింట్ కోఆర్డినేటర్‌గా విష్ణువర్ధన్‌రెడ్డిని నియమించారు. కేంద్ర కార్యాలయ ఇన్‌ఛార్జ్‌గా తరుణ్ చుగ్, ఓబీసీ మోర్చా నూతన అధ్యక్షుడిగా అమర్‌పాల్ మౌర్య పేర్లను ప్రకటించారు. అలాగే, సంస్థాగత జనరల్ సెక్రటరీగా బీఎల్ సంతోష్, సంస్థాగత జాయింట్ జనరల్ సెక్రటరీగా శివప్రకాష్ పేర్లను ఖరారు చేశారు. కాగా, బీజేపీ జాతీయ కార్యవర్గంలో తెలంగాణకు చోటు దక్కలేదు. పైగా ఉపాధ్యక్షురాలిగా ఉన్న డీకే అరుణను తప్పించారు.అనుభవజ్ఞులైన నాయకులు, యువ నాయకుల సమ్మేళనంతో జాతీయ కార్యవర్గంలో ప్రాంతీయ ప్రాతినిధ్యానికి అధిక ప్రాధాన్యత నిచ్చారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శులలో ఒకరిగా మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ కీలక సంస్థాగత పాత్రలోకి తిరిగి రావడం ఒక పెద్ద పరిణామం.తెరపైకి వచ్చిన మరో కీలక పేరు రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే. 13 మంది జాతీయ ఉపాధ్యక్షులలో ఆరుగురు మహిళలు ఉండటం, పార్టీ కీలక పదవులలో మహిళలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే



ప్రయత్నాన్ని సూచిస్తుంది. ఈ నియామకాలు దక్షిణ, తూర్పు రాష్ట్రాల వైపు మొగ్గు చూపుతున్న ధోరణిని సూచిస్తున్నాయి. కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఈశాన్య రాష్ట్రాల నాయకులకు కీలక పదవులు లభించాయి.

13 మంది బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు వీరే..

వసుంధర రాజే సింధియా – రాజస్థాన్, తీరథ్ సింగ్ రావత్ –ఉత్తరాఖండ్,రామ్ మాధవ్ – ఢిల్లీ, బైజయంత్ జయ్ పాండా – ఒడిశా, దగ్గుబాటి పురందేశ్వరి – ఆంధ్రప్రదేశ్, రేఖా వర్మ – ఉత్తర ప్రదేశ్, వర్గాబెన్ నరేంద్రభాయ్ – గుజరాత్, డా. భారతి ప్రవీణ్ పవార్–మహారాష్ట్ర, సర్దార్ మన్‌ప్రీత్ సింగ్ బాదల్–పంజాబ్, లాల్ సింగ్ ఆర్య – మధ్య ప్రదేశ్, ప్రొఫెసర్ ఎం. నాగరాజా – కర్ణాటక, ప్రొఫెసర్ తారిఖ్ మన్సూర్ – ఉత్తరప్రదేశ్, డా. మధుచంద్ర కర్ – పశ్చిమ బెంగాల్,

జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగతం): బీఎల్ సంతోష్ – ఢిల్లీ.

జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శులు (సంస్థాగతం): శివప్రకాశ్ – ముంబై, సౌదాన్ సింగ్ – చండీగఢ్

జాతీయ ప్రధాన కార్యదర్శులు: వినోద్ తావ్డే – మహారాష్ట్ర, సునీల్ బన్సల్ – ఢిల్లీ, బిప్లబ్ కుమార్ దేబ్ – త్రిపుర, స్మృతి ఇరానీ – ఉత్తరప్రదేశ్, డా. సతీష్ పునియా – రాజస్థాన్, గజేంద్ర పటేల్ – మధ్యప్రదేశ్, హరీష్ ద్వివేది – ఉత్తరప్రదేశ్, సంజయ్ భాటియా – హర్యానా.

జాతీయ కార్యదర్శులు: కవితా పాటిదార్ – మధ్యప్రదేశ్, కే. సురేంద్రన్ – కేరళ, డా. భోలా సింగ్ – ఉత్తరప్రదేశ్, డా. ప్రదీప్ వర్మ – జార్ఖండ్, జగదీశ్ ఈశ్వరభాయ్ పటేల్ – గుజరాత్, డా. సందీప్ పాఠక్ – ఢిల్లీ, ఫాంగ్నోన్ కొన్యాక్ – నాగాలాండ్, సంగీతా యాదవ్ – ఉత్తరప్రదేశ్, అనిల్ ఆంటోనీ – కేరళ, డా. ఎం. వెంకటేశన్ – తమిళనాడు, మనోజ్ టిగ్గా – పశ్చిమ బెంగాల్, సిద్ధార్థ్ శంభు – బీహార్, డా. స్వదేశ్ సింగ్ – ఢిల్లీ, మృగాంక్ దేవ్ బర్మన్ – అసోం, రోహన్ గుప్తా – గుజరాత్, జై ప్రకాశ్ – ఢిల్లీ.

జాతీయ కోశాధికారి: పీయూష్ గోయల్ – మహారాష్ట్ర

జాతీయ సంయుక్త కోశాధికారి: రాజేష్ మంగళ్ – రాజస్థాన్

## బహు భార్యత్వం నిషేధం దిశగా...

# అసోం ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

బహుభార్యత్వం నిషేధందిశగా కీలకచర్యలు చేపడుతోన్న అసోం ప్రభుత్వం.. తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండా రెండో పెళ్లి చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగుల జీతంలో కోతపెట్టనుంది.ఈమేరకు రాష్ట్రముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సోమవారం ఈ కీలక ప్రకటన చేశారు. మొదటి భార్యకు చట్టపరంగా విడాకులు ఇవ్వకుండా రెండో పెళ్లి చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగి జీతం నుంచి 20శాతం డబ్బులు కట్ చేసి మొదటి భార్య బ్యాంక్ అకౌంట్‌లో జమచేస్తామన్నారు.ఉద్యోగి మొదటి భార్య ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ప్రభుత్వ ఉద్యోగిఎవరైనా చట్టబద్ధంగా తన భార్య నుంచి విడాకులు తీసుకోకుండా ఆమెను వదిలేసి మరో మహిళతో వివాహబంధం ఏర్పరుచుకుంటే.. ఆ వ్యక్తిపై చర్యలు తీసుకుంటాం. సదరు ఉద్యోగి జీతం నుంచి 20శాతం కోత విధించి.. ఆ మొత్తాన్ని మొదటి భార్య బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేస్తాం. అయితే, ఆ ఉద్యోగి మొదటి భార్య దీని గురించి ప్రభుత్వం వద్ద దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని సీఎం హిమంత వెల్లడించారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వ ఉద్యోగులు మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండాఅనధికారికంగా రెండో పెళ్లి చేసుకుంటున్న లేదా వేరే మహిళతో సహజీవనం చేస్తున్న సంఘటనలు బాగా పెరిగిపోయాయన్నారు. విడాకుల కేసు కోర్టులో నడుస్తున్నప్పటికీ తప్పు చేసిన ఉద్యోగి జీతం నుంచి 20 శాతం డబ్బులు కట్ అయి మొదటి భార్య అకౌంట్‌లో పడతాయని తెలిపారు. లీగల్ ప్రొసీడింగ్స్ ముగిసే వరకు మొదటి భార్యకు ఆర్థికంగా మద్దతు ఇచ్చేందుకే ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. చట్టాలను ఉల్లంఘించినా.. సర్వీస్ రూల్స్‌ను అతిక్రమించినా ఉద్యోగిపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఇక, తల్లిదండ్రులను నిర్లక్ష్యంచేసే ప్రభుత్వ ఉద్యోగుల వేత నంలో 10శాతం కోత విధించనున్నట్లు హిమంత తెలిపారు.





## అణు దాడికి ట్రంప్ రహస్య సన్నాహాలు?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అణు యుద్ధానికి సిద్ధమవుతున్నారంటూ అమెరికా కాంగ్రెస్ మాజీ సభ్యురాలు, రిపబ్లికన్ పార్టీ నాయకురాలు మస్టోరీ టేలర్ గ్రీన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అణ్వాయుధాలను నియంత్రించడమే తమ లక్ష్యమని ట్రంప్ బయటకు చెప్తున్నప్పటికీ.. ఇరాన్‌పై అణు దాడులు ప్రారంభించడానికి రహస్యంగా సన్నద్ధమవుతున్నారని పేర్కొన్నారు. త్వరలో ఈ అణుదాడులు చేయడానికి ట్రంప్ యంత్రాంగం ప్రణాళికలు రచిస్తోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు వ్యూహాత్మక సమావేశాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ అణు దాడుల వల్ల ప్రపంచం మొత్తం పెద్ద సంఘర్షణలోకి.. ఆర్థిక మాంద్యంలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజలు ముందుకు వచ్చి.. ఆయన చర్యలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

1945లో జపాన్లోని హిరోషిమా, నాగసాకి నగరాలపై అణ్వాయుధాలను ప్రయోగించిన విషయాన్ని టేలర్ గ్రీన్ గుర్తు చేసుకున్నారు. ఇన్నేళ్లు గడిచినా జపాన్ ప్రజలు ఇప్పటికీ రేడియేషన్ వ్యాధులు, క్యాన్సర్, పుట్టుకతో సంక్రమించే లోపాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదే పరిస్థితి ఇరాన్‌కు కూడా ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**యుద్ధ నీడలో జీవించలేం..**

మరో పక్క ఇరాన్‌లోనూ ఈ యుద్ధం పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది. యుద్ధం జరుగుతున్నంతకాలం ప్రజలు భయపడుతూనే జీవించాల్సి ఉంటుందని ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖతామీ పేర్కొన్నారు. ఈ పరిస్థితులు తొలగిపోయి శాంతియుత వాతావరణం నెలకొనేలా దౌత్య విధానాలను అవలంభించాలని ప్రభుత్వానికి సూచించారు. ఇన్నాళ్లు బాహ్య ఒత్తిడిని తట్టుకొని ప్రభుత్వం నిలబడినప్పటికీ.. యుద్ధ పరిస్థితులు ఇలాగే కొనసాగితే ప్రజల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందన్నారు.

## బలూచ్‌లో ఆగని హింస

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్లో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. గత ఎనిమిది రోజుల్లో బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 22 దాడులకు పాల్పడినట్లు ప్రకటించింది. ఈ దాడుల్లో పాకిస్థాన్ సైనిక సిబ్బంది, పోలీసులు, కాన్వాయిలు, ప్రభుత్వ అనుకూల సాయుధ బృందాలను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ వరుస దాడుల్లో పాకిస్థాన్ సైన్యానికి చెందిన సుమారు 26 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారని, పలువురు గాయపడ్డారని బిఎల్ ఏ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే ఒక సభ్యుడిని సజీవంగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి.

భద్రతా శిబిరాలు, వంతెనలు, వాణిజ్య వాహనాలను టార్గెట్ చేస్తూ ఈ దాడులు జరిగాయని, ఆర్థిక దిగ్బంధంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టామని బీఎల్‌ఏ తెలిపింది. ఆగస్టు 9న చాగాయ్ ప్రాంతంలో నోక్ చాహ్ సమీపంలో వాణిజ్య వాహనాలను ఆపి తనిఖీ చేయడం ద్వారా దాడులు ప్రారంభమయ్యాయి. ఆగస్టు 10న ఖారన్ హైవేపై జోమి వద్ద పోలీసులను తాత్కాలికంగా నిర్బంధించి, పేలుడు పదార్థాలతో పోలీస్ పోస్టును ధ్వంసం చేశారు. ఆగస్టు 11న బులేదాలోని సురాప్‌లో ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా సాయుధ బృందపు స్థావరంపై దాడి జరగగా, దాని నాయకుడు హతమయ్యాడు.

అదేవిధంగా కలత్‌లోని రోడెనో జోలో సైనిక కాన్వాయిపై ఐఈడీ (ఐఈడీ) దాడిలో 17మంది జవాన్లు మరణించినట్లు బీఎల్‌ఏ వెల్లడించింది. ఆగస్టు 13న పంజ్‌గుర్‌లో పోలీలపై గ్రెనేడ్ దాడి జరగగా, ఆగస్టు 14న టుర్బత్‌లో రిమోట్ కంట్రోల్ ఐఈడీ ద్వారా సైనిక కాన్వాయిని లక్ష్యంగా చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురు సైనికులు మరణించగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆగస్టు 15న సారాబ్ ప్రాంతంలో రెండు సైనిక పోస్టులను,ఒక వంతెనను పేల్చివేసినట్లు బీఎల్‌ఏ ప్రకటించింది.



## లక్ష్మీ మిత్తల్ స్టీల్ ప్లాంట్‌పై రష్యా క్షిపణి దాడి

భారత సంతతికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త లక్ష్మీ మిత్తల్‌కు చెందిన ఆర్సెలర్ మిత్తల్ స్టీల్ ప్లాంట్‌పై రష్యా క్షిపణి దాడి చేసింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ స్వస్థలమైన క్రైవీ రిహ్‌లో ఉన్న ఈ భారీ పారిశ్రామిక సముదాయంపై ఆదివారం రాత్రి క్షిపణులు, డ్రోన్లతో రష్యా విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా.. 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిలో ప్లాంట్‌లోని విద్యుత్ సరఫరా, బ్లాస్ట్ ఫర్నేస్ విభాగాలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు. దీంతో ఉత్పత్తి కార్యకలాపాలను కొంతమేర నిలిపివేశారు.



నష్టాన్ని అంచనా వేసేందుకు కంపెనీ నిపుణులు, సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. పరిస్థితిని పరిశీలించిన తర్వాత ఉత్పత్తిని ఎప్పుడు పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలన్న దానిపై నిర్ణయం తీసుకోనున్నారు. దాడి జరిగిన వెంటనే ఒకరు మృతి చెందినట్లు తొలుత సమాచారం వచ్చింది. అనంతరం సహాయక చర్యల్లో మరో మృతదేహాన్ని గుర్తించడంతో మృతుల సంఖ్య రెండుకు చేరింది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు తరలించారు. కాగా, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్వస్థలం క్రైవీ రిహ్ కావడంతో తాజా దాడి ప్రాధాన్యం సంతరించుకుంది.

ఆదివారం రష్యా వ్యాప్తంగా వందల డ్రోన్లతో ఉక్రెయిన్ విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఆరుగురు మృతి చెందారు. యుద్ధం ప్రారంభం నుంచి ఉక్రెయిన్ నిర్వహించిన అతి పెద్ద గగనతల దాడుల్లో ఇదీ ఒకటి. రాత్రికి రాత్రే.. దాదాపు 822 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చేశామని మాస్కో అధికారులు వెల్లడించారు.

దీనికి ప్రతిగా ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. ఈ క్రమంలో జరిగిన క్షిపణి దాడిలో లక్ష్మీ మిత్తల్ ఫ్యాక్టరీ మంటల్లో చిక్కుకుంది. ఈ దాడిని కంపెనీ ధ్రువీకరించింది. లక్ష్మీ మిత్తల్ సంస్థ.. ఉక్రెయిన్‌లోనే అతిపెద్ద స్టీల్ ఉత్పత్తిదారుగా ఉంది. మరోవైపు, రష్యా దాడుల ప్రభావం ఉక్రెయిన్ రాజధాని కీవ్ కూడా కనిపించింది. నగరంలోని అతి పెద్ద బుక్ మార్కెట్లో మంటలు చెలరేగాయి. పుతిన్ సేనల దాడులపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆగ్రహం వ్యక్తంచేశారు. పౌర సదుపాయాలపై రష్యా దాడులు చేస్తోందని ఆరోపించారు.

## అమెరికా సైనికుడిని చంపితే భారీ నగదు బహుమతి

**- ఇరాన్ సైన్యం ప్రకటన**

అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ సైన్యం పేరిట వెలువడిన ఒక ప్రకటన సంచలనం రేపింది. ఆమెరికా సైనికుడిని పట్టుకున్నా లేదా చంపినా 30 వేల డాలర్లు (దాదాపు రూ.29 లక్షలు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ సైన్యం ప్రకటించింది. మహిళలు ఈ చర్యకు పాల్పడితే బహుమతి మొత్తాన్ని 60 వేల డాలర్లకు పెంచుతామని ఇరాన్ ఆర్మీ చీఫ్ అమిర్ హతామీ ప్రకటించినట్లు ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ తెలిపింది. అమెరికా సైనికుడిని పట్టుకుని ఇరాన్‌కు అప్పగించినా లేదా చంపినా 30 వేల డాలర్లు బహుమతిగా అందజేస్తామని హతామీ ప్రకటించారు. అయితే అమెరికా సైనికులను ఎక్కడ, ఎప్పుడు పట్టుకోవాలి లేదా దాడి చేయాలి అనే విషయంలో హతామీ ఎలాంటి నిర్దిష్ట వివరాలు వెల్లడించలేదు. ఈ ప్రకటనలో మరో సంచలన అంశం మహిళలకు ఇచ్చిన ప్రత్యేక ప్రోత్సాహకం. ఇరాన్ మహిళ ఎవరైనా అమెరికా సైనికుడిని పట్టుకోవడం



లేదా చంపడం వంటి చర్యకు పాల్పడితే సాధారణ బహుమతికి రెట్టింపు మొత్తాన్ని అందిస్తామని హతామీ చెప్పారు. అంటే 30 వేల డాలర్లకు బదులుగా 60 వేల డాలర్లు లభిస్తాయి.

అమెరికా సైనికుడిని చంపేందుకు ఉపయోగించిన ఆయుధానికి కూడా ప్రత్యేక బహుమతి ఉంటుందని హతామీ తెలిపారు. ఆ ఆయుధాన్ని దాని విలువకు రెట్టింపు ధరకు కొనుగోలు చేసి, దాని స్థానంలో కొత్త ఆయుధాన్ని అందిస్తామని హతామీ చెప్పినట్లు సమాచారం. అంతేకాకుండా ఆ ఆయుధాన్ని భవిష్యత్తులో ఏర్పాటు చేయనున్న ఒక మ్యూజియంలో ప్రదర్శిస్తారట. కాగా, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 17 వేల మంది అమెరికా సైనికులు మరణించినట్టు ఇరాన్ ఓ ప్రకటన విడుదల చేసింది.

## కిమ్‌తో బంధం.. దక్షిణ కొరియాకు ట్రంప్ షాక్

ఇరాన్ విషయంలో అమెరికాకు మద్దతుగా నిలవడానికి విముఖత వ్యక్తం చేసిన మిత్ర దేశం దక్షిణ కొరియాకు అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాకిచ్చారు. ఆ దేశంతో నిర్వహించే సంయుక్త సైనిక విన్యాసాలను గణనీయంగా తగ్గించాలని తమ రక్షణ శాఖను ఆదేశించారు. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో ఉన్న బంధం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ చెప్పడం గమనార్హం. ఈ మేరకు ఆయన తన ట్రూత్ ఖాతాలో పేర్కొన్నారు.



కిమ్ తో నాకున్న మంచి స్నేహ బంధం దృష్ట్యా దక్షిణ కొరియాతో అమెరికా చేపట్టాల్సిన సంయుక్త సైనిక చర్యలను తగ్గించాలని అనుకుంటున్నా. ఈ విన్యాసాలు ఖర్చుతో కూడుకున్నవి. అందుకు వెచ్చించాల్సిన మొత్తంలో ఎక్కువ వ్యయాన్ని అమెరికానే భరిస్తోంది. ఇప్పటికే ఈ నిర్ణయం తీసుకోవడం ఆలస్యమైంది. ఇక, ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకునే చర్యల్లో అమెరికాతో కలిసి రావాలని దక్షిణ కొరియా అధ్యక్షుడిని కోరగా.. ఆయన రాలేమని చెప్పారు అని ట్రంప్ రాసుకొచ్చారు. కాగా.. ఈ పోస్టుకు కొద్ది గంటల ముందు కివమ్‌తో 2019లో దిగిన ఓ ఫొటోను ట్రంప్ పంచుకున్నారు. ఇక, జపాన్, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి మిత్రదేశాలు కూడా ఇరాన్ విషయంలో అమెరికాకు పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడంపై వెనుకంజ వేస్తున్నాయని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

కాగా.. 'ఉల్చి ఫ్రీడం షీల్డ్' పేరుతో అమెరికా-దక్షిణ కొరియా ఇటీవల సంయుక్త సైనిక విన్యాసాలు ప్రకటించాయి. సోమవారం నుంచి 11 రోజులపాటు ఇవి జరగనున్నాయి. ఇందులో సుమారు 18 వేల మంది దక్షిణ కొరియా సైనికులు పాల్గొంటారు. అయితే ఈ విన్యాసాలు షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతాయని దక్షిణ కొరియా స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. 2018లో కిమ్‌తో ఐ చర్చలు జరిపిన సమయంలోనూ అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలను ట్రంప్ నిలిపివేశారు. తాజాగా కిమ్‌తో మళ్లీ స్నేహపూర్వక సంబంధాలపై మాట్లాడటం, సైనిక విన్యాసాలను తగ్గించాలని ఆదేశించడంతో ఉత్తర కొరియాతో చర్చలకు ట్రంప్ ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది.

స్పోర్ట్స్

చైతన్యరథం



## శ్రీలంకతో తొలి టెస్ట్...

# భారత్‌కు భారీ ఆధిక్యం

### - రవీంద్ర జడేజా మరో ఘనత




గాలే వేదికగా భారత్‌తో జరుగుతున్న మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 284 పరుగులకు ఆలౌటైంది. లంక బ్యాటర్ నోనాల్ దినుశా(100) సెంచరీ బాదాడు. వికెట్ కీపర్, బ్యాటర్ నిరోషాన్ డిక్వెల్లా(80) రాణించాడు. వీరిద్దరూ మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ ప్రభావం చూపలేకపోయారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్ 4 వికెట్లతో అదరగొట్టాడు. రవీంద్ర జడేజా 3, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్‌దీప్ యాదవ్ తలొక వికెట్ పడగొట్టారు. శ్రీలంకపై భారత్ ఇంకా 178 పరుగుల ఆధిక్యంలో ఉంది.

అంతకు ముందు 460/9 ఓవర్ నైట్ స్కోర్‌తో మూడో రోజు సోమవారం ఆటను ప్రారంభించిన టీమిండియా.. 462 పరుగులకు ఆలౌటయింది. తరువాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన లంకకు ఆదిలోనే పెద్ద షాక్ తగిలింది. నిషాన్ ఫెర్నాండో(0), లాహిరు ఉదారా(27), దినేశ్ చండిమాల్(4), కమిందు మెండిస్(14), ధనంజయ డిసెల్వా(21) స్వల్ప వ్యవధిలోనే పెవిలియన్ చేరారు. పీకల్లోతు కష్టాల్లో పడిన లంకను సోనాల్ దినుశా, డిక్వెల్లా గాడిలో పెట్టే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ కలిసి ఆరో వికెట్‌కు 146 పరుగులు జోడించారు. ఆ తర్వాత కేశారా నువాంత(2), ప్రభాత్ జయసూర్య(10), లాహిరు కుమార(10) వరుసగా ఔటయ్యారు.

శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసిన తర్వాత తిరిగి ఆట మొదలుకాలేదు. ఆకాశం మేఘావృతమై భారీ వర్షం కురిసే సూచనలు కనిపించడంతో మూడో రోజు ఆట ముగిసినట్లు ప్రకటించారు.

ఈ మ్యాచ్‌లో టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్టుల్లో మరో రికార్డు అందుకున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్లో అతడు 350 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కేశర నువాంతను ఔట్ చేసి ఈ ఘనత అందుకున్నాడు. 2012లో టెస్టు క్రికెట్ అరంగేట్రం చేసిన జడేజా.. తన 90వ మ్యాచ్లో 350 వికెట్ల క్లబ్‌లో చేరాడు. దీంతో భారత్ తరపున 350 కంటే ఎక్కువ వికెట్లు తీసిన ఐదో బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. అనిల్ కుంబ్లే (619 వికెట్లు), అశ్విన్ (537), కపిల్ దేవ్ (434), హర్భజన్ సింగ్ (417) ఈ జాబితాలో ఉన్నారు.

అంతేకాకుండా టెస్టు క్రికెట్ చరిత్రలో 4 వేలకుపైగా పరుగులు, 350 వికెట్లు పడగొట్టిన నాలుగో ప్లేయర్‌గా జడేజా ఘనత సాధించాడు. ఈ జాబితాలో కపిల్ దేవ్ (5248 పరుగులు, 434 వికెట్లు) అగ్రస్థానంలో ఉండగా.. న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ డానియల్ వెటోరి (4531 రన్స్, 362), ఇంగ్లాండ్ మాజీ పేస్ ఆల్రౌండర్ ఇయాన్ బోథమ్ (5200 పరుగులు, 383 వికెట్లు) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు.



## ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో

# పీవీ సింధు శుభారంభం

### - ఆయుష్ షెట్టి సంచలనం: ప్రపంచ నంబర్ వన్ ఆటగాడిపై విజయం

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లు శుభారంభం. చేశారు. భారత స్టార్ ప్లేయర్ పీవీ సింధు తొలి రౌండ్ మ్యాచ్‌లో అలవోకగా విజయం సాధించింది. ఢిల్లీ వేదికగా సోమవారం మొదలైన బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మహిళల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 64లో ఐర్లాండ్‌కు చెందిన సోఫియా నోబెల్‌పై సింధు 21-7, 21-11 తేడాతో సునాయస విజయం సాధించింది. కేవలం 28 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించి తదుపరి రౌండ్‌కు దూసుకెళ్లింది.

ప్రపంచ 9వ ర్యాంకర్‌గా బరిలోకి దిగిన సింధు.. 21 ఏళ్ల సోఫియా నోబెల్‌తో తొలిసారి తలపడింది. మ్యాచ్ ఆరంభం నుంచే సింధు దూకుడుగా ఆడింది. వరుస పాయింట్లు సాధిస్తూ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచింది.

దీంతో తొలి గేమ్‌లో నోబెల్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వని సింధు.. 21-7తో గేమ్‌ను సొంతం చేసుకుంది. రెండో గేమ్‌ను కూడా సింధు నాలుగు పాయింట్ల ఆధిక్యంతో ప్రారంభించింది. అయితే నోబెల్ పుంజుకునే ప్రయత్నం చేసింది. వేగాన్ని మార్చి వరుసగా పాయింట్లు సాధించడంతో కొంతసేపు పోటీ హోరాహోరీగా సాగింది. అయినప్పటికీ కీలక దశలో సింధు తన అనుభవాన్ని చూపించింది. వరుసగా ఏడు పాయింట్లు సాధించి మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. చివరకు 21-11తో రెండో గేమ్‌ను కూడా గెలుచుకుని మ్యాచ్‌ను 2-0తో ముగించింది.

#### డబుల్స్ విభాగంలో..

మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపీచంద్-ట్రీసా జాలీ జంట తొలి రౌండ్‌లో విజయం సాధించి రౌండ్ ఆఫ్ 32కు దూసుకెళ్లింది. ఈ జోడీ వరుస గేమ్‌ల్లో 21-9, 21-13 తేడాతో స్పెయిన్‌కు చెందిన పౌలా-లూసియా జంటను చిత్తు చేసింది. పురుషుల డబుల్స్‌లో ఎంఆర్ అర్జున్- హరిహరన్ జంట కూడా తదుపరి రౌండ్‌కు అర్హత సాధించింది.

#### ఆయుష్ పెట్టి సంచలనం

తొలిసారి బీడబ్ల్యూఎఫ్ ఛాంపియన్లో ఆడుతున్న భారత యువ షట్లర్ ఆయుష్ పెట్టి సంచలనం సృష్టించాడు. 21 ఏళ్ల ఈ కర్ణాటక ఆటగాడు పురుషుల సింగిల్స్ తొలి కొండో ప్రపంచ నంబర్ వన్ షీ యుకి (చైనా)ని కంగు తినిపించాడు. హోరాహోరీగా పోరులో ఆయుష్ 21-14, 15-21. 21-0 తేడాతో విజయం సాధించాడు.



## హాకీ వరల్డ్ కప్‌లో భారత జట్టుకు షాక్

### - ఇంగ్లాండ్ చేతిలో 2-4తో ఓటమి

హాకీ వరల్డ్ కప్ -2026లో భారత జట్టుకు షాక్ తగిలింది. సోమవారం పూల్-డి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో 2-4తో ఓటమి పాలైంది. తొలి గోల్ ఇంగ్లండ్ సాధించినప్పటికీ.. భారత్ అద్భుతంగా పుంజుకుని ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే రెండో అర్ధభాగంలో ఇంగ్లండ్ ఆటగాళ్లు విజృంభించడంతో మ్యాచ్ పూర్తిగా ఆ జట్టు చేతుల్లోకి వెళ్లిపోయింది. మ్యాచ్ రెండో క్వార్టర్‌లో భారత జట్టు దూకుడు పెంచింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, దిల్ప్రీత్ సింగ్ గోల్స్ సాధించడంతో భారత్ 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది. దీంతో భారత అభిమానుల్లో గెలుపుపై ఆశలు పెరిగాయి.

అయితే విరామం తర్వాత ఇంగ్లండ్ ఆటగాళ్లు అద్భుతమైన పునరాగమనం చేశారు. స్టువర్ట్ రష్మీర్ గోల్‌తో స్కోరు సమం చేశారు. అనంతరం హెన్రీ క్రాఫ్ట్, నికోలస్ బాండురక్ చెరో గోల్ సాధించడంతో ఇంగ్లండ్ 4-2 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. చివరి వరకు భారత్ గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో ఇంగ్లండ్ 4-2తో విజయాన్ని అందుకుంది.

ఈ గెలుపుతో ఇంగ్లాండ్ రెండో రౌండ్‌కు అర్హత సాధించింది. టోర్నీలో భారత్ ముందంజ వేయాలంటే బుధవారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో తప్పక గెలవాలి.

పాక్‌తో కీలక పోరు

ఇంగ్లండ్ చేతిలో ఓటమితో భారత్ తదుపరి మ్యాచ్‌పై దృష్టి పెట్టింది. పూల్-డి తదుపరి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ ఆగస్టు 19న తలపడనుంది. ఇంగ్లండ్‌పై ఎదురైన పరాజయాన్ని మరిచి ఈ మ్యాచ్‌లో గెలిచి తిరిగి విజయాల బాట పట్టాలని భారత జట్టు భావిస్తోంది. అభిమానుల్లోనూ భారత్-పాక్ మ్యాచ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఆసీస్‌కు దెబ్బ మీద దెబ్బ!



బంగ్లాదేశ్‌తో తొలి టెస్టు మ్యాచ్‌లో ఓటమితో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న ఆస్ట్రేలియాకు ఇప్పుడు ఓవర్ రేట్ ఉచ్చు వెంటాడుతోంది. రెండు టెస్టుల సిరీస్‌లో 0-1 తేడాతో వెనుకబడిన ఆసీస్‌పై ఐసీసీ చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. నిర్ణీత సమయంలో ఓవర్లు పూర్తి చేయకపోవడంతో ఆ జట్టుపై భారీ జరిమానాతో పాటు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్లలో కోత పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. డార్విన్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా నాలుగో రోజు టీ విరామానికి ముందే ఓటమి పాలైంది. మూడో రోజు ఆ జట్టు 90 ఓవర్లు వేయాల్సి ఉండగా.. కేవలం 86 ఓవర్లే పూర్తి చేసింది. దీంతో ఐసీసీ నిబంధనల ప్రకారం ఆస్ట్రేలియా ఓవర్ రేట్ ఉల్లంఘనకు పాల్పడినట్లయింది. అయితే మ్యాచ్ రిఫరీ దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

#### ఒక్కో ఓవర్‌కు 5 శాతం జరిమానా

ఐసీసీ నిబంధనల ప్రకారం సాధారణంగా ఒక రోజులో 90 ఓవర్లు వేయాల్సి ఉంటుంది. అయినప్పటికీ ఆస్ట్రేలియా నాలుగు ఓవర్లు తక్కువగా వేసింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే.. ఒక్కో ఓవర్ తక్కువగా వేసినందుకు ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 5 శాతం చొప్పున జరిమానా విధించే అవకాశం ఉంటుంది. ఆస్ట్రేలియా ఆటగాళ్లకు ఒక్కో టెస్టుకు సుమారు 20 వేల డాలర్లు మ్యాచ్ ఫీజుగా లభిస్తుందని సమాచారం. నాలుగు ఓవర్ల లోటుకు ఒక్కో ఆటగాడిపై 4 వేల డాలర్ల జరిమానా పడొచ్చు. తుది జట్టులో ఉన్న 11 మంది ఆటగాళ్లపై కలిపి 44 వేల డాలర్ల జరిమానా పడే అవకాశం ఉంది.

#### డబ్ల్యూటీసీ పాయింట్ల కోత?

ఓవర్ రేట్ నిబంధన ఉల్లంఘనకు కేవలం జరిమానాతోనే సరిపెట్టకుండా.. పరిస్థితులను బట్టి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లను కూడా ఐసీసీ తగ్గించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 84 పాయింట్లతో డబ్ల్యూటీసీ పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఒక్కో స్లో ఓవర్‌కు ఒక పాయింట్ కోత పడుతుంది. ఈ లెక్కన నాలుగు ఓవర్లకు నాలుగు పాయింట్ల వరకు కోత పడుతుందని ఐసీసీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఇదంతా మ్యాచ్ రిఫరీ నిర్ణయంపైనే ఆధారపడనుంది.

చైతన్య రథం
# సినిమా
మంగళవారం 18 ఆగస్టు 2026 X

## రావణ పాత్రను సవాల్‌గా తీసుకున్నా..



రావణుడి పాత్రధారి ఎంత గొప్పగా నటిస్తే.. రాముడి ధీరత్వం అంతగా హైలైట్ అవుతుందని పాన్ ఇండియా రాకింగ్ స్టార్ యశ్ అన్నారు. ఈ ఉద్దేశంతోనే నన్ను నేను నిరూపించుకునేందుకు 'రామాయణ' సినిమాలో రావణుడి పాత్రకు అంగీకరించానన్నారు. పస్తుతం 'టాక్సిక్', 'రామాయణ' చిత్రాలతో యశ్ వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'రామాయణ' గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రావణుడి పాత్రకి ఎందుక ఓకే చెప్పారో వెల్లడించారు. రాముడి మంచితనాన్ని, సుగుణాలను గొప్పగా చూపించాలంటే రావణుడి పాత్ర కూడా బాగా పండాలి. నేను విలన్ పాత్రలకు న్యాయం చేయగలను. అందుకే ఒక సవాల్‌గా రావణ పాత్రను స్వీకరించా. 'రామాయణ' కోసం మేమంతా ఇగోలు పక్కన పెట్టాం. బెస్ట్ టీమ్‌తో కలిసి పనిచేస్తున్నాం. రామాయణం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసే ఉంటుంది. నేను చిన్నప్పుడు మా తాత చెబితే ఒకలాగా ఊహించుకునేవాడిని. టీవీలో, సినిమాల్లో చూసిన తర్వాత ఆ ఊహ మారింది. అందరికీ తెలిసిన కథే అయినప్పటికీ దాన్ని కొత్తగా చూపించగలగాలి. అలా అని మతపరమైన భావాలను దెబ్బతీయకూడదు. ఇది చాలా కష్టమైన పని. నా స్నేహితుడు నమిత్ మల్హోత్రా ఈ సినిమా కోసం బాగా రిస్క్ తీసుకుంటున్నారు. ప్రేక్షకులు దీన్ని ఆదరిస్తారని నమ్ముతున్నా అని యశ్ పేర్కొన్నారు.

నితీశ్ తివారి దర్శకత్వంలో ముస్తాబైన ఈ బహుభాషా చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించగా.. సీత పాత్రను సాయిపల్లవి పోషించారు. యశ్ ఇందులో రావణుడి పాత్ర పోషిస్తూనే నమిత్ మల్హోత్రాతో కలిసి నిర్మాణంలో కూడా భాగస్వామిగా ఉన్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 'రామాయణ: పార్ట్ 1' ఈ దీపావళికి విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక, యశ్ మరో సినిమా 'టాక్సిక్.. ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన ఈ భారీ సినిమాలో కియారా అద్వానా, నయనతార, రుక్మిణీ వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా, తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## కోర్టులో సుధా కొంగరకు న్యాయం



కొంగరకు ఇవ్వాల్సిన రూ. 8.39 కోట్ల పారితోషికాన్ని చిత్ర నిర్మాణ సంస్థ డాన్ పిక్చర్స్ ఎగ్గొట్టింది. ఆమె న్యాయం కోసం కోర్టును ఆశ్రయించారు.

వీలైనంత వరకూ ఈ వ్యవహారాన్ని మధ్యవర్తుల ద్వారా తేల్చుకోవాలని గతంలో కోర్టు సూచించింది. అందుకోసం ఇద్దరు వ్యక్తులను నియమించింది. కానీ వీరిద్దరూ రకరకాల కారణాలతో ఈ కేసు నుంచి తప్పుకున్నారు.

కోర్టులో ప్రముఖ దర్శకురాలు సుధా కొంగరకు న్యాయం జరిగింది. శివ కార్తికేయన్ హీరోగా ఆమె రూపొందించిన 'పరాశక్తి' చిత్రం నిర్మాతలకు కోర్టులో చుక్కెదురైంది. శివకార్తికేయన్, శ్రీలీల జంటగా సుధా కొంగర 'పరాశక్తి' చిత్రాన్ని రూపొందించారు. ఇది ఈ ఏడాది పొంగల్ కానుకగా విడుదలై పరాజయం పాలైంది. దాంతో సుధా దాంతో తాజాగా కోర్టు సుధా కొంగరకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. డాన్ పిక్చర్స్ సంస్థ నాలుగు వారాల్లో సుధా కొంగరకు ఇవ్వాల్సిన రూ. 8.39 కోట్లను ఇవ్వాలని స్పష్టం చేసింది. ఒకవేళ అలా జరగకపోతే, ఈ నిర్మాణ సంస్థ రాబోయే రోజుల్లో నిర్మించే సినిమాల ద్వారా వచ్చే లాభాల నుంచి ముందు సుధా కొంగర బాకీ తీర్చాల్సిందిగా ఆదేశించింది.

## 'డీసీ' అద్భుతమైన చిత్రం: మహేష్ బాబు



'డీసీ' సినిమాపై సూపర్‌స్టార్ మహేష్ బాబు ప్రశంసలు కురిపించారు. లోకేశ్ కనగరాజ్, వామికా గబ్బి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'డీసీ' ఇటీవల విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా స్టార్ హీరో మహేశ్ బాబు 'డీసీ' చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. చాలా వినూత్నమైన, అద్భుతమైన చిత్రం. చాలా బాగుంది. ప్రతి అంశం నచ్చింది. ఈ సినిమా కోసం వర్క్ చేసిన వారందరికీ అభినందనలు.. అని పేర్కొన్నారు.

'డీసీ' దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ ఈ పోస్టును రీ షేర్ చేస్తూ మహేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 'మీ పోస్ట్ నిజంగా చాలా సంతోషాన్నిచ్చింది. మీరు 'డీసీ'ని చూడటం, దీన్ని అభినందించడం చాలా ప్రత్యేకంగా అనిపిస్తోంది. మీ ప్రేమకు, ప్రశంసలకు ధన్యవాదాలు' అని బదులిచ్చారు. దర్శకుడిగా తనదైన ముద్రవేసిన లోకేశ్ కనగరాజ్‌లో మంచి నటుడు కూడా ఉన్నారు. గతంలో పలు చిత్రాల్లో ఆయన చిన్నపాత్రల్లో మెరిశారు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రమే 'డీసీ' ఇటీవల విడుదలై మంచి కలెక్షన్లతో దూసుకెళుతోంది.

### అల్లు అర్జున్ అభినందనలు

ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ కూడా 'డీసీ'ని మెచ్చుకుంటూ పోస్ట్ పెట్టారు. డీసీ' చూశాను. సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని తప్పకుండా చూడాలి. చిత్రబృందానికి అభినందనలు. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ చాలా గొప్పగా తీశారు. సంగీతంతో అనిరుధ్ నిజంగా అద్భుతం చేశారు. లోకేశ్ కనగరాజ్ హీరో పాత్రలో ఒదిగిపోయారని అల్లు అర్జున్ ప్రశంసించారు.

## నటి అనన్య రాజ్ మృతి




నటి అనన్య రాజ్ అనారోగ్యంతో కన్నుమూసింది. హిందీ చిత్రాలతో పాటు తెలుగులో 'తగ్గేదే లే' చిత్రంలో నవీన్ చంద్ర సరసన నటించిన అనన్య రాజ్ వయసు 35 సంవత్సరాలు. 1991లో గోరఖ్ పూర్ లో జన్మించిన అనన్య రాజ్, తొలుత మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత బాలీవుడ్ లోకి వచ్చింది. హిందీలో 2016లో 'సెవన్ అవర్స్ టు గో' చిత్రంతో అరంగేట్రమ్ చేసింది. ఆతర్వాత సంవత్సరం 'ద ఫైనల్ ఎగ్జిట్'లోనూ, 2019లో 'ఘోస్ట్' చిత్రం లోనూ అనన్య రాజ్ నటించింది. కొన్ని మ్యూజిక్ వీడియోస్‌లోనూ అనన్య రాజ్ నటించి, మంచి గుర్తింపు తెచ్చుకుంది. చివరగా ఆమె త్రిభాషా చిత్రం 'మద్రాసీ గ్యాంగ్'లో నటించింది.

తెలుగులో 2022లో వచ్చిన నవీన్ చంద్ర 'తగ్గేదే లే' చిత్రంలో ఆమె నటించింది. అయితే సినిమా కమర్షియల్‌గా సక్సెస్ కాకపోవడంతో అనన్య రాజ్‌కు పెద్దగా అవకాశాలు రాలేదు. 'తన తల్లికి నటి కావాలనే కోరిక ఉండేదని, కానీ వివాహం కారణంగా ఆమె ఆ కోరికను నెరవేర్చుకోలేకపోయిందని, అందుకే తనను నటిని చేయాలని ఆమె కోరుకుంద'ని అనన్య రాజ్ ఒక ఇంటర్వ్యూలో తెలిపింది. తల్లి కోరిక మేరకు చిత్రసీమలోకి అడుగు పెట్టి నటిగా గుర్తింపు తెచ్చుకుంటున్న అనన్య రాజ్ ఊహించని విధంగా ఈలోకం నుంచి నిష్క్రమించింది.

సంవత్సరకాలంగా మానసికంగా,శారీరకంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతోందని, ఓ యోధురాలి తరహాలో పోరాటం చేసిందని ఆమె కుటుంబ సభ్యులు ఇన్‌స్టాగ్రామ్ లో ఓ మెసేజ్ ను పోస్ట్ చేశారు. అనారోగ్యంతో అనన్య రాజ్ జూలై 15వ తేదీ నిద్రలోనే కన్నుమూసిందని ఆ ప్రకటనలో తెలిపారు. ఆమె మరణానికి కారణమైన అనారోగ్యం గురించి ఎక్కడా ప్రస్తావించలేదు.

## నటి పవిత్ర గౌడ బ్యారక్ మార్పు

కర్ణాటకలో రేణుకాస్వామి హత్య కేసులో నిందితురాలిగా ఉన్న కన్నడ నటి పవిత్ర గౌడకు జైలులో మరోసారి ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆమెను పరప్పన అగ్రహార సెంట్రల్ జైలులోని ఒక బ్యారక్ నుంచి మరో బ్యారక్‌కు తరలించినట్లు సమాచారం. ఇప్పటి వరకు ఇద్దరు ఖైదీలు మాత్రమే ఉన్న బ్యారక్‌లో ఉన్న పవిత్ర గౌడను.. ఏకంగా 16 మంది ఖైదీలు ఉన్న బ్యారక్‌కు మార్చినట్లు తెలుస్తోంది. జైలులో భద్రతా చర్యలను కఠినతరం చేసిన నేపథ్యంలోనే ఈ మార్పు చోటుచేసుకున్నట్లు సమాచారం.



ఇటీవల మాజీఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ ఉన్న బ్యారక్‌లో మొబైల్ ఫోన్ లభ్యమైన విషయం తెలిసిందే. ఈవార్త వైరల్‌కావడంతో, జైలు నిబంధనలకు విరుద్ధంగా మొబైల్ ఫోన్ ఎలా లోపలికి వెళ్లిందనే అంశంపై అధికారులు దృష్టి సారించారు. ఈ ఘటన తర్వాత జైలులోని ఖైదీల కదలికలపై నిఘాను మరింత పెంచినట్లు తెలుస్తోంది. జైలు పరిసరాలు, ఖైదీల బ్యారక్‌లు, భద్రతా వ్యవస్థను పరిశీలించిన అధికారులు.. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలకు సిద్ధమైన ట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రముఖ నటి పవిత్ర గౌడను కూడా మరో బ్యారక్‌కు మార్చినట్లు సమాచారం. అయితే పవిత్ర గౌడను ఈ విధంగా బదిలీ చేయడానికి సంబంధించిన అధికారిక కారణాలు తెలియాల్సి ఉంది.

ఇదిలా ఉంటే.. రేణుకాస్వామి హత్య కేసులో నటుడు దర్శన్‌తోపాటు పవిత్ర గౌడపై కూడా కేసునమోదైన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తు సమయంలో వెలుగులోకి వచ్చిన అంశాలు అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించాయి.

## హను రాఘవపూడిపై పూర్తి నమ్మకంతో ప్రభాస్!

'ఫౌజీ' దర్శకుడు హను రాఘవపూడి పనితీరు పట్ల చిత్ర కథానాయకుడు ప్రభాస్ ఎంతగానో ఇంప్రెస్ అవుతున్నట్లుగా సినీ వర్గాల సమాచారం. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, హను రాఘవ పూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఫౌజీ'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ప్రభాస్ అభిమానులు మాత్రమే కాదు.. దేశ వ్యాప్తంగా సినీ వర్గాలు కూడా ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. 'ఫౌజీ' షూటింగ్ సమయంలో ప్రభాస్, హనురాఘవ పూడి మధ్య చాలా బలమైన అనుబంధం ఏర్పడినట్లు చిత్ర బృందం చెబుతోంది. హను చెప్పే సూచనలను ప్రభాస్ ఎంతో నమ్మకంతో ఫాలో అవుతున్నారని, స్టార్ హీరో అనే ఇమేజ్‌ను పక్కనపెట్టి.. దర్శకుడి విజన్‌కు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వినిపిస్తోంది. హను చెప్పిన విధంగా సన్నివేశాలను చేయడంతోపాటు, ఆయన తెరకెక్కిస్తున్న విధానాన్ని ప్రభాస్ ప్రత్యేకంగా అభినందిస్తున్నారని సమాచారం. ముఖ్యంగా హను తీస్తున్న కొన్నిసన్నివేశాలను చూసి ప్రభాస్ ఎంతో ఇంప్రెస్ అవుతున్నారట. తన చుట్టూ ఉన్నవారితో కూడా "హను ఈ సీన్‌ను చాలా అద్భుతంగా తెరకెక్కిస్తున్నాడు" అంటూ సినిమా గురించి గర్వంగా చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది.

ఇదిలా ఉంటే.. 'ఫౌజీ' పూర్తయిన తర్వాత కూడా హను రాఘవ పూడితో కలిసి మరో సినిమా చేయాలని ప్రభాస్ ఆసక్తిగా ఉన్నారనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈసారి హోంబలే ఫిలిమ్స్ నిర్మాణంలో ప్రభాస్–హను కాంబినేషన్‌లో మరో ప్రాజెక్ట్ తెరకెక్కే అవకాశం ఉందని ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. అంతే కాదు 'ఫౌజీ' కథకు ప్రీక్వెల్ చేసే ఆలోచన కూడా ఉందనే మాట కూడా వినిపిస్తోంది.

